# అనంత చిత్ర కవితా స్రోతస్విని

✤ అక్షరాంకము ✤ ఛందోభాగము ✤ చిత్రకవిత్వము



✤ కోవిద్-19 పేరడీలు - కవితలు

డాక్టర్ లంకా శివరామప్రసాద్

# అనంత చిత్ర కవితా స్రోతస్విని

✤ అక్షరాంకము ✤ ఛందోభాగము ✤ చిత్ర కవిత్వము



✤ కోవిద్-19 పేరడీలు - కవితలు

డాక్టర్ లంకా శివరామప్రసాద్
**Dr. Lanka Siva Rama Prasad**

# అనంత చిత్ర కవితా స్రోతస్విని

by

**Dr. Lanka Siva Rama Prasad**

October 2023

Copyright @ 2023

**Dr. Lanka Siva Rama Prasad**

Published by:


**Dr. Lanka Siva Rama Prasad**
**Srijana Lokam / Writer's Corner**
Prasanthi Hospital
Sivanagar, WARANGAL-506 002,
Telangana, INDIA
Mobile : 6305677926
Email: lankasrprasad@gmail.com
**www.anuvaadham.com**
**www.prosetry.in**

Price : ₹ **300 $ 5**

Cover Design & Post Script :
**Prakash Pula**

Printed at :
**Vasavi Printers**
J.P.N. Road, Warangal. Ph : 0870-2426364


# శ్రీ కోవెల సుప్రసన్నాచార్య



కోవెలలో చివురులు విచ్చుకునే వేళ, మొగ్గలు కనబడే వేళ
భావుక సీమాంతరంగాన దీపవృక్ష చందన శాఖలు భావ సంధ్యలై
మణిసేతువు వెంబడి పూచిన పారిజాత వృక్ష పరిమళాలలో
శేఫాలిక పలికిన పలుకులు వేదసూక్త సౌరభ హృద్గీతలు కాగా

ఆకాశాన్ని కప్పివేసింది సర్గపు తొలిమొలక విశ్వచైతన్య సంవేదనతో
పరిక్రమ చేస్తున్నది అశ్రుభోగ, ప్రీతి పుష్కరిణి, కన్నీటి కొలనుల చుట్టూ
స్కంధంలో ఎన్నెన్ని ప్రాణ రహస్య సాంపరాయాలు, నిత్యభావం కనిన స్వప్నమాలికగా
అది ఓ దర్పణం, జీవన సమర్చన, పంచప్రాణ సమర్పణ, మణికర్ణికా ఘట్టం

తథాగతము తథాదృష్టము తథాభావితము ఆ అవ్యక్త బీజము తేజశ్చక్రమై
అరవిందమై కానవస్తుంది శ్రీ నృసింహ ప్రపత్తితో, శ్రీనిరుక్తితో
శతాంకురమై, శ్రీకృష్ణోపనిషత్తు ప్రవచిస్తూ, శివాభిసారికగా, శక్తిగా
ఆ శివానంద లహరుల నిత్యభావ మయూఖ మూర్తి మహర్షి శ్రీసుప్రసన్న!



# ప్రస్తావన

–"ఇక్కడే ఉండి ఆలోచనలలో ఎక్కడికైనా ఎగిరిపోగలడు మనిషి. మరింత వర్ణనాత్మకంగా ఎగర గలిగినవాడు కవి. అతడొక ఒంటరి ద్వీపం లాంటివాడు. ప్రకృతి లేదా దైవం వెలిగించిన అనేక దీపాల మధ్య తన జ్వాలలో తాను కరిగిపోతుంటాడు ఎవరూ చూడనివి తానే చూస్తున్నానన్న భ్రాంతి స్పృహతో"–

రేమాండ్ క్యునియు (Raymond Queneau) 1960లో ఓయులిపొ (Oulipo - Ouvrier de Litterature Potentielle - Workshop for Potential Literature) స్థాపించాడు. Georges Perec, Marcel Duchamp and Italo Calvino - ఇతర సభ్యులు. భాషా నిర్మాణం, వ్యాకరణాల బంధనాల నుంచి కవిత్వాన్ని విముక్తం చేయాలనేది వీరి ఆశయం. అందుకని వీళ్లు మనకు తెలిసిన నిషిద్ధాక్షరిని Lipo-gram పేరు మీద ప్రారంభించారు. (Lipo-grammatta - Letter droping).

గ్రీకు కవి Tryphiodorus 24 పుస్తకాల ఇతిహాసం– Epic వ్రాసాడు. గ్రీకు భాష అక్షరమాలలో 24 అక్షరాలు– ఒక్కో పుస్తకంలో ఒక్కో అక్షరాన్ని వదిలిపెట్టి కావ్యం పూర్తిచేసాడు. Lope de Vega అయిదు నవలలు వ్రాసాడు. ఒక్కో నవలలో ఒక్కో అచ్చు లేకుండా (అచ్చులు–Vowels- a, e, i, o, u) నవల పూర్తిచేసాడు. George perec 'e' అక్షరం లేకుండా 300 పేజీల La disparition (a void) వ్రాసి; Les Reventes అనే పుస్తకంలో 'e' అచ్చు మాత్రమే వాడి (a, i, o, u లేకుండా) జాగ్రత్త పడినాడు. మహానుభావుడు! అంతేకాక అతడే 500 పదాలున్న Palindromes భ్రామకము–ప్రత్యాగతము (వికటకవి, Madam, Nursesrun) తయారు చేసాడు.

Raymond Quneau - 14 వాక్యాలున్న పది సానెట్లు (Sonnets) వ్రాసి కేవలం వాటి వాక్యాలను అటు ఇటూ మారుస్తూ 100,000,000,000 - One hundred thousand billion poems వ్రాయవచ్చునన్నాడు. (కోటి కోట్లు సానెట్లు).

Italo Calvino - ఒకే వాక్యమున్న కథలు ఎడిట్ చేయాలనుకుని Six Memos for the Next Millenium ప్రారంభించాడు. అతడికి నచ్చిన కథ– Augusto Monterroso వ్రాసిన "Cuando desperto el dinosauro todavia estaba alli - When he woke up, the dinosaur was still there". అలాగే Arthur C. Clarke వ్రాసిన "Shut up" కథ కూడా.

ఇలాంటి Lipo gram - నిషిద్ధాక్షరి లాంటి ప్రక్రియలు మనకు అవధానాల్లో కనిపిస్తాయి. ఇటువంటి చిత్ర కవిత్వం గురించి ప్రకాశవర్షుడు తన రసార్ణవాలంకారమ్‌లో

**"చిత్రంతు నియమాన్యాసో వర్ణనామీప్సితక్రమమ్**
**స్వర వర్ణగతి స్థాన బంధహారాది బంధనాన్"**

ఒక ప్రత్యేక నియత క్రమములో వర్ణ (స్వరవ్యంజన) గతి, స్థాన, హారాదులను ప్రయోగించు ప్రక్రియను చిత్రకవిత్వంగా పేర్కొన్నాడు. హేమచంద్రుడు– "స్వరవ్యంజన స్థాన గత్యాకార నియమచ్యుత గూఢాది చిత్రమ్" అని వివరించాడు. చిత్ర రూపమున, గూడార్థ విశేషములను కలిగి ఉండి చదువరులకు ఆశ్చర్యాన్ని కలిగించేది చిత్ర కవిత్వం.

చిత్ర కవిత్వంలో లానే చిత్రకళ, గానకళ, శిల్పకళ, నాట్యకళ ఇత్యాదులలో కూడా చిత్ర విచిత్ర శైలులను ఆయా రంగములందు ప్రసిద్ధులైన వారు సృజించినారు. ఒకే చిత్రంలో ఒకవేపు నుంచి చూసినపుడు రామకృష్ణ పరమహంస, మరోకోణం నుంచి చూసినపుడు శారదాదేవి, మరో కోణంలో వివేకానందుడు కనిపించినట్లు, శిల్పం, నాట్యం, గాన కళలలో వైవిధ్యాలను చూపించడం చిత్రమే కదా!

ప్రశ్నోత్తర చిత్రము (Anagrams), ప్రహేళికలు (Riddles) - పొడుపు కథలు; శ్లేష రచన-Paronomasia), ఇచ్ఛావాక్య సంఘట్టన-Rimes (దత్తపది) లాంటివి చిత్ర కవితలలో ఉన్నాయి.

"తెలుగులో చిత్ర కవిత్వము" అనే అపురూప పరిశోధక గ్రంథాన్ని డాక్టర్ గాదె ధర్మేశ్వరరావు గారు వ్రాసి ప్రచురించినారు. దీనిలో శబ్ద (స్వర, వ్యంజన, స్థాన, గతి, అక్షర, పాద, శబ్ద చిత్ర) చిత్రకవితలను; ఆకార నియమ బంధములు–మాంగళిక, ఆయుధ, ప్రకీర్ణ, మిశ్రమములు); చ్యుత పద (పద, పాద, భాషా, పద్య) గూఢ చిత్రములు; ప్రశ్నోత్తర ప్రహేళికలను ఇంక అనేక విశేష చిత్రకవితలను పొందుపరచినారు.

**"చిత్రకవిత లొనరుక్షితిమున్ను జెప్పిన**
**వృత్త గర్భితములు నెసగి కొన్ని**
**పద్మచక్ర నాగ బంధాదులను గొన్ని**
**యమక భేద గోపనములు గొన్ని"** అని చిత్రకవి పెద్దన్న వర్ణించినాడు.

క్రీస్తుశకం 1130 నాటికి నన్నెచోడుడు; 1402 నాటి విన్నకోట పెద్దన (కావ్యాలంకార చూడామణి) చిత్ర కవిత్వాన్ని వ్రాసారు. తెలుగులోని నిర్దోష్ఠ కావ్యాలు అచ్చుతెనుగు కావ్యాలు, ద్వర్థి, త్రయర్థి కావ్యాలు (అనేకార్థ) కావ్యాలు (రాఘవ పాండవీయం) లాంటివి చిత్ర కావ్యాలే.

ఈ అనంత చిత్రకవితా స్రోతస్విని అలా ఉత్తేజితమై వ్రాయబడింది.

చివరగా కొన్ని ఆకార నియమ బంధ కవితలను దీనిలో పొందుపరు స్తున్నాను. ఈమధ్య కాలంలో ఫిలిప్పీన్స్‌కు చెందిన డాక్టర్ ఎపిటాసియొ టొంగొహాన్ (Dr. Epitacio Tongohan) (డాక్టర్ పెన్‌పెన్) గణిత సిద్ధాంతాలను ఆంగ్ల చిత్రకవిత్వంగా రూపొందించి పేరు పొందినాడు.

ఈ అనంత చిత్రకవితా స్రోతస్వినిలో పదునాలుగు వాక్యాల కవితలు యాభై అక్షరాంకం భాగంలో ఉన్నాయి. వీటితో కూడా అనంతంగా కవితలను వ్రాయవచ్చు.

ఇవికాక చంధోబద్ధమైన కవితలు, ఛందస్సును పాటించనివి, ప్యారడీలు, బంధ కవితలు (సంకలనం చేసినవి) ఈ పుస్తకంలో ఉన్నాయి.

తెలుగు సాహితీలోకానికి సృజనలోకం సమర్పిస్తున్న మరో అద్భుత పుస్తకం– అనంత చిత్రకవితా స్రోతస్విని.

**– డాక్టర్ లంకా శివరామప్రసాద్**

# విషయ సూచిక


**1. అక్షరాంకము ........ 9**

**2. ఛందో భాగము ........ 61**

**3. చిత్ర కవిత్వము ........ 99**

**కోవిద్–19 పేరడీలు – కవితలు ........ 133**



# వినాయక ప్రార్థన

**లం**బోదర సుముఖెలుకరౌతు పిళ్లారి
సింధుర వదనుడ శూర్పకర్ణ
**కా**వగ రావయ్య కంటకంటుడ నీవు
పార్వతీనందన పుష్టికాంత
**శి**వకుమార గజాస్య శైలజ కొమరుడ
ఓ భవాత్మజ ఒంటి కొమ్ము వేల్పు
**వ**రవిఘ్ననాయక వక్రతుండుడ హస్తి
మల్లుడ వెనకయ్య మందగమన

**రా**జశేఖర పుత్ర హేరంబదేవ
**మ**లయవాసిని ప్రేమకుమార ధీర
**ప్ర**మథనాధుడ పార్వతి ప్రేమతనయ
**సాదు** గణపతిహేరక సామి నీవు

*****

(An acrostic is a poem or other word composition in which the first letter of each new line spells out a word message or the alphabet)

# 1. అక్షరాంకము

# 1.

**అ**సలు నువ్వెవరు? నా కంటిలో ప్రేమ శకలానివా?
**ఆ**రోజు నుంచి గుండె లబలబ లాడుతూనే ఉన్నది.
**ఇ**ల్లు విడిచి మనసుల్లేని ఎడారికి పారిపోయాను
**ఈ**గలు ముసిరిన తేనె తుట్టెలా పడి ఉంది ఒంటరై నా దేహం

**ఉ**ష్ట్రపక్షుల తలలన్నీ ఉగ్ర ఇసుకలో కప్పబడి ఉన్నాయి.
**ఊ**రూవాడా లేని చోట ఖయస్ సమాధిపై శిలాక్షరాలు
**ఋ**తువులేవీ ఇక్కడకు రావు ఇసుక తుఫాను మింగేస్తుందని.
**ఎ**వరో వదిలేసిన ముద్దూ ముచ్చటలు ఎండిన ఖర్జూరాలైనాయి.

**ఏ**మని చెప్పాలి నిట్టూర్పుల వడగాలికి నా దాహం గురించి?
**ఐ** మూలగా కానవస్తున్నది మృత్యుశకటపు మృగతృష్ణ.
**ఒ**క్కొక్క ఒంటె అడుగును వగరుస్తూ లెక్కిస్తున్నాను
**ఓ**షధి కావాలి చంద్రశిలల వెన్నెల నుంచి స్రవించినది.

**ఔ**నను, చాలు నాకది, నిశ్చితంగా ఔదవరాగమాలపిస్తాను
**అం**తిమ ఘడియలలో అంకా పొంకములన్నీ హంసగీతాలే!

*****

## 2

**క**దుల్తున్న కాలరథం నుంచి కన్నీటిలోకి దుముకుటేల?
**ఖ**చ్చితమైన మైలురాయికింద పాతిపెట్టబడినవారెవరు?
**గ**మ్యం తెలిసుంటే గతితార్కిక భావం మొలకెత్తేది
**ఘ**ంటానాదం మోగుతున్నది అనేక ఎజెండాల కింద

**చ**టుక్కున గెంతి తుపాకి గొట్టంలోకి చూడు.
**ఛ**ప్పన్నారు దేశాల్లో రాజ్యాధికారం కనబడిందా?
**జ**ల్లెడకున్న చిల్లులు దారినిండా గుచ్చుకుంటాయి.
**ఝ**షం నీటిబయట కొట్టుకుంటున్నది లాకప్పులో

**ట**క్కుటమార విద్యలన్నీ నేర్చుకున్నారు కాపిటలిస్టులు
**ఠ**ంచనుగా జీతమిచ్చి పెట్టుబడిలో చదువు చెబుతారు
**డ**బ్బుకు లోకం దాసోమహయ్యాక నీవొక కట్టుబానిసవు
**ఢ**ంకాపై తోలులా నీ చర్మం సాగి లాభాలను శబ్దిస్తుంది

**త**ల తాకట్టు పెట్టి తస్మదీయులు తలో తుపాకీ కొన్నారు
**ద**యలేని అడవుల్లో బుల్లెట్లతో గుండెలను మింగేస్తున్నారు.

*****

# 3

**న**రమాంసం రుచి మరిగిన నల్లకుక్కలు సత్యాన్ని వెదుకుతున్నాయి
**ప**చ్చని చెట్ల పక్కన పలాశ పూలు స్రవిస్తున్నాయి నెత్తురు
**బ**హురూపుల న్యాయహస్తాలు పొడుగ్గా పెంచాయి గోళ్లు
**మ**ధ్యరాత్రి మృత్యు ఘంటికల మధ్య భయం భయపడుతున్నది.

**య**త్ర నార్యస్తు పూజ్యంతే, అక్షరాలపై కన్నతల్లుల గుండె చెరువవుతున్నది.
**ర**వి అస్తమించాక మిణుగురు పురుగుల వెలుగుల్లో కీచురాళ్ల కచేరి
**ల**క్ష్యానికి చేరువలో ఉన్నామన్న భ్రమ కృష్ణుడి కాలి బొటనవేలు
**వ**ర్తమానపు వేటగాడు గత జన్మ కర్మకు వాడిబాణంతో బదులిస్తాడు.

**శ**మీ వృక్షంపై కానవచ్చే శవం ఆయుధాల మూటని తెలీదు
**ష**ట్కర్మల షడ్జమ స్వరం షండుడు చెప్పగా తెలిసింది ఉత్తరుడికి
**స**హగమనం చేస్తూ పోతున్నారు సంగడీడులు సంకెళ్లలో
**హ**క్కుల చెట్టు కూలి హేతి రాజ్యపు హత్యలు పెట్రేగినాయి

**క్ష**ణప్రభ కాంతికాలంలోనే ఆశాక్ష్మాజములు నేలకొరిగాయి
**ఱా**తిగుండె ఱొమ్ములవాడు కనురెప్పలను కోసివేస్తున్నాడు.

*****

## 4

**క**త్తి తీసి కంపలో వేసి యేకు తీసి పొడుచుకునే నటన
**కా**లానికి కడగండ్లూ దేశానికి తిప్పల్లో కాలీకాలని మొండికట్టె
**కి**మ్ అంటే కమ్ అనలేని రాజకీయ భ్రష్టత్వ కీలుగుర్రాలు
**కీ**డెంచి మేలెంచేందుకు అలీన కులీన క్రీడల ఆశ్రయాలు

**కు**ట్టిన తేలు గుణవంతురాలు; కూసిన విప్లవకోడి మెడ నరికారు
**కూ**ర్చుని మేసే కుహనా స్వాములకు కుర్చీలు దక్కి, రైతులు కూలీలైతే
**కృ**తఘ్నులై నాయకులు ఝుళిపిస్తున్నారు కౄరత్వపు కొరడా
**కె**మెరా కెదురుగా కెరటాలుగా వదుల్తారు కేకి వాగ్దానాలు

**కే**డీల సామ్రాజ్యంలో ఆకలి కేకలకు వేస్తారు బేడీలు
**కై**కానుక ముట్టకుండా కైకోలు ముద్రపడదు ఫైళ్లపై
**కొ**ట్టులాటల కుల మత వైరుధ్యాల మధ్య కొక్కొరొకొ వినబడదు
**కో**పతాపాలు 'లా'కప్పులో, సుఖసంతోషాలు న్యాయపు తక్కెడలో!

**కౌ**ముదిని చూసి చానాళ్లయింది కౌలుకిచ్చిన దేహపు నేత్రాలు
**కం**చె కోటను దాటి, కంచుకిని దాటి రేపటి కాంతివేపు చూపులు.

*****

## 5

**గ**చ్చపొదల్లో గంధకం వేసి గంజాయి పిలుస్తున్నది శీలాన్ని
**గా**యాలన్నీ కళ్లు తెరచి గతాన్ని గానుగల్లో నూరుతున్నవి
**గి**లగిల లాడుతూ పేద బతుకులు గిన్నెల రోట్లో తల దూర్చాయి
**గీ**ర్వాణ పండితులు శాస్త్రాలు తిరగదోడి గీతలు గీస్తున్నారు

**గు**రువింద గింజలు వల్లిస్తున్నాయి గురుతర బాధ్యతల గుర్తులను
**గూ**నికి గుర్రపు వాతం వచ్చినట్లు గుడ్డి మార్కెట్టు మాయాజాలం
**గృ**హప్రవేశం నాడే గుమ్మం కదిలి గుడ్లగూబలు ఇంటర్నెట్లో దూరాయి
**గె**లుపు గుర్రాలన్నిటిని శత్రువుకిచ్చి గెంతుతున్న రాజకీయ మర్కటాలు

**గే**హము నవద్వారాల వద్ద విస్ఫోటనమై గెల్లు రసహీనమైనది
**గై**రేయము గృహ కచ్ఛపంలో కూరుస్తున్నది అణుగుళికలు
**గొ**రగగా మిగిలిన జుట్టు కూడా చైనా గోడకూ రోడ్డుకు చాలడం లేదు
**గో**మయమైన దేశంలో కుల గొంగళ్లలో తింటున్నారు తిండి

**గౌ**రవంగా బతికే జీవితాల కోసం కౌలుదారుల్లో నడక
**గం**డూషము విదిలిస్తే అంటరాని తనపు గండుచీమల కదలిక.

*****

## 6

**చ**లిచీమలు కుడితేగాని సర్కారు నిద్రలేవదు
**చా**క్రికులందరూ చారణులై చాటుతున్నారు ప్రభు పరాకును
**చి**న్నాభిన్నమైనా, తోక, చెవులు కత్తిరించినా కుక్క కాబోదు గుర్రం
**చీ**కిలి మాకిలి కొక్కిరి బిక్కిరి పథకాలతో ఉక్కిరిబిక్కిరి

**చు**ట్టూ వందిమాగధులు అధికారుల మధ్య చెట్టు దిమ్మరి మంత్రి
**చూ**పు పడిన చోట కబ్జా కళ్లు వెడల్పై ఉల్లూకాధికార ప్రతినిధులు
**ఛు**రిక గుచ్చుకుంటుంది చిటికెలో ఎదురు తిరిగిన ప్రజలకు
**చె**త్తా చెదారంలోకి తోసేస్తాయి బుల్‌డోజర్లు దిగువ జనాన్ని దిగువకు

**చే**నును మేసిన కంచె, చేతస్సును మింగిన చౌకీదారులు
**చై**త్యాలు కూలి చేలాలు చీలి చైతన్య రహితమై చేతస్సు
**చొ**క్కాలోని చొరుగుల చొప్పరి తెలిసిన చొరిగాళ్లు
**చో**దకుడే దారితప్పి చోరితుడైతే చోడును తొలగించేదెవరు?

**చౌ**టుప్ప నేలల వేడికి చౌపదములు కాలిన నిరుపేదలకేది దారి?
**చం**ద్రనిప్పులతో కష్టాల కొలిమి, చంపుదు గట్టుకుతోలే మృత్యుభేరి.

*****

# 7.

**జ**లగలున్న చెరువులీ ప్రభుత్వ కార్యాలయాలు జంభారినీ వదలవు
**జా**గ్రదవస్థలో ఉన్నా జాతకాల్ని మార్చి జాప్యాన్ని అధిక ధరకు అమ్ముతాయి
**జి**గీషువు జిఘత్సను పసికట్టే శ్వానాలు, జిహీర్షువుల కొలువులవి
**జీ**నుగ్రోవిని చేబట్టి జీవన పడగల నూగిస్తాయి సరసమైన ధరలకు.

**జు**ష్యమైన ధనసేకరణకు జుగుప్సలేని దారుల జుహురాణములు
**జూ**టమందు లంచపు గంగను దాచి జూర్తి అవినీతి ప్రేరణములు
**జృ**ంభిత జీమూతముల నుండి జీతము కన్నా నాతపు వర్షధారలు
**జె**ర్రిపోతులు శత, సహస్ర పాదాలతో జెట్టిలై జెండాలు పాతిన అరలు

**జే**డె నేలలందు పేదల నిరికించి జేబులు కొట్టే జేవురు గండ్లు
**జై**వాతృకుని వలె వచ్చి ధన ప్రాణములు గొను జైత్రుడి బంట్లు
**జొ**త్తుపాపల నెత్తుకెళ్లి జులుము చేసెడి జులాయి జుమ్మకాండ్లు
**జో**గిణిలను జోగురాళ్లుగ చేసి జోతులను మింగు జోనంగివాండ్లు

**జౌ**జవ్వనంబారు ధన ప్రవాహపు జోరు తెలిసిన దొంగ జోస్యులు
**జం**ఘాల జంఘాకరిక జల్పాకులై మొసలి కన్నీటి జల సదస్యులు.

*****

# 8.

**ట**లాయించు టక్కరివాళ్లు టకటొంకు టక్కుబాజీలు
**టా**టోటుకాళ్లు టాలాటోలితనాన వోటడుగు టాకనాలు
**టి**ట్టిభకములు, టిర్రిలు, టికము విరిగినా టిప్పణి వ్యాఖాతలు
**టీ**కా తాత్పర్యాలెరిగి అరివీర వైరసు టీకా టీకములూదు నేతలు

**టూ**కీగా టపాలు నడిపి రహస్యాలను టూకించు డింగరి వాండ్లు
**టె**క్కెము నెగురవేసి టెక్కువతో కన్నుగప్పు టెక్కుల బోండ్లు
**టే**వున మండియన్న మరి ధ్వజ టెక్కెము కూలిన విరోధి ఇండ్లు
**టై**ముకు దుస్తులివ్వని టైలరు వంటి ఆయుధ వ్యాపార రీటైలర్లు

**టో**కియ్యగన్ ఉలికిపడి గన్ను చేబట్టు టోలాల సోల్జర్లూ
**టం**కార టంకృతీ టంకక టకటొంకుల టంకరించు టక్కరులు
**ఠా**కూరులు, మఠ, పీఠాధిపతులు, ఠాణా అధికార ఠవర్లు
**ఠి**కానా లేని ఠింగణాలకు టీచర్లు, పిల్లదొంగలకు ఠక్కుర్లు.

**ఠిం**గుఠింగు ధ్వనుల ఠేవన్ ఠీవినొప్పి టస్సానడుపు ముష్కరులు.
**ఠీ**వితో ఠావున బైఠాయించి ఠాయినిపెంచు ఠవళి గాండ్లు

*****

# 9.

**డ**గర డగరముల డమరుపు డబడబ డగరించు డవాలీలు
**డా**గన ప్రముచ్చులాడి డాపలించు డాకినీ డాగు జావళీలు
**డి**ల్లపడి సత్వహీనమైన డిగ్గిని డిగనురుకు డింగరీలు
**డీ**లించి డీకొని గడీల కడీల డీలాపడిన సుంకరులు

**డు**బుడక్కిలు మోగిస్తూ డబ్బుచ్చి సవాళ్లు విసురు దండూకులు
**డూ**యు డులడుల చుక్కలడుల్చి విదిల్చు డూడమంత్రోపాసకులు
**డె**ప్పరముల డెప్పరించి డెప్పలపై డెక్కు చేయు కందిరీగలు
**డే**గురములు మోగించుచు డేరా గుడారాదులందు డెక్కొను డేగలు

**డై**రీ లందు లోకం కోడికూతలు డైయింగు డిక్లరేషను చేసేవాళ్లు
**డొ**ల్ల డొకారములసొచ్చి డొక్కు డొక్కల డొగరుల మోయువారు
**డో**రము ధరించి డోలాబ్జముల డోలికలందు డోగాడువారు
**డౌ**లు ఢక్కాముక్కీలు ఢాలముల ఢుండిని పూజించువాళ్లు

**ఢో**లము మ్రోగించి శాత్రవ కుంభి కుంభములు చీరువారు
**ఢం**కా బజాయించి వాగ్డంబరమున కైవారంబు చేయువారు.

*****

## 10.

**త**ల తాకట్టు పెట్టాక తగవును దీర్చే తగవరి ఎవరు?
**తా**మిస్రము నుంచే తమ్మిచూలి వచ్చాక మొదలైంది సృష్టి పవరు
**తి**క్కట ముక్కటల మధ్య తిప్ప త్రిమ్మరికాండదే దృష్టి?
**తీ**తువు పిట్ట కూతకు తిమింగలం తిరుగుమొగం పెట్టేదే సృష్టి

**తు**టారి కాదు తుడుము మోగిస్తే తుటారికత్తె నడుం బిగించింది
**తూ**నీగలు ఎగిరే వేళ తూపరం పడి మబ్బు కుండ చిట్లింది
**తృ**ణ రాజఫలము చూస్తేనే తృషితుడి తృష్ణ తీరేది
**తె**క్కలిపాటు వచ్చినపుడే తెగువ తెలిసి మనసు మారేది

**తే**టతెల్లమైన ఊరు, తేజస్వికి తేజిగల తేరు ఫలదాయకాలు
**తై**జసమున్న చోట ఉండవు తైత్తిరములు, తైలపాయికలు
**తొ**త్తటికము చేయువాళ్లు తొప్పలు దొరలు, తొట్టి బతుకులు
**తో**త్రముతో పొడిచిన త్రిప్రస్పృతము లొంగునన్న పలుకులు

**తౌ**ర్య త్రికములగు నృత్య గీత వాయిద్య సమతౌల్యమై ప్రేమ సంగీతం
**తం**తు నాభపు తంత్ర తంత్రులే నేటి ప్రపంచవ్యాప్త ఆశాగీతం.

*****

## 11.

**ద**ద్దడాలు దద్దరిల్లి దయ్యాలకూ చలించని దమ్మపాలనా దమ్మడు
**దా**రి తెలిసిన దారకుడు దారిద్ర్య దారితుడు ధర్మ దాళీకుడు
**ది**వ్వటి చేతబట్టి దిరదిర తిప్పి దివాంధముల నణచు దివాకరుడు
**దీ**క్షితుడై దీప వృక్షము వోలె నిలిచే దీర్ఘ పృష్ఠ గర్వాంతకుడు

**దు**డ్డుకఱ్ఱ చేబట్టి దుగమొగముల వేల్పువలె దునుకు దునేదారి
**దూ**షణ దూలగొండి దూలనణచి దూపదూకలి నార్పు తెరువరి
**దృ**క్కుల దృగ్ధ దృఢ దృప్తులను దృషత్తుపై నలగగొట్టు తెంపరి
**దె**బ్బాటు వానలోనైనా దెప్పరములెక్క చేయని ధర్మద్వార కాపరి

**దే**వానాంప్రియుల దేవురింపులను దేహళి వద్ద నిలుపు దేశికుడు
**దై**తేయుడై దైత్యుల దైర్ఘ్యము నడచు దైవజ్ఞ నాయకుడు
**దొ**రకు సన్నాసుల దొరగడలు తొలగించు దొడ్డ దొరవాడు
**దో**ణము తిప్పినా, దోర్ధగా కవిత్వం చెప్పినా దోషమంటని దోషజ్ఞుడు

**దౌ**వారికుడైనా తన దౌరుచే దౌర్జన్య దౌష్యములంటని దౌత్యుడు
**దం**డు దివియవోలి చీకటి దండయాత్ర నణచు దండపాలికుడు

*****

## 12.

**ధ**రణి ధరణీధరాల ధమ్మిల్లము లాగి 'ధర'కమ్ము ధరణీధరులు
**ధా**న్యామ్లము ద్రావి ధారాటమొ నెక్కిన ధారాధర ధావన దారులు
**ధి**షణ మారి ధిష్ణ్యము మారి ధిక్క్రియలచే ధిక్కృతులు
**ధీ**మంత, ధీర, ధీర లలిత, ధీరశాంత, ధీరోదాత్త, ధీరోద్ధతులు

**ధు**రంధర, ధురీణులై ధునిధుతమైన ధుంధుమార ధుర్యులు
**ధూ**మయోని జనిత ధూళిధ్వజ ధూమల ధూమకేతు ధూసర్యులు
**ధే**నువు నడుస్తున్నది ఒంటికాలిపై, ధూర్త కలి బెత్తము నెత్తినాడు
**ధై**ర్యము చిక్కి ధైనుకము ధైవత స్వరాన పిలుస్తున్నదీనాడు

**ధో**రణమునెక్కిన వాడు ధార్తరాష్ట్రుడా, ధోరణి మారినది?
**ధౌ**రేయులున్నంత కాలం ధౌర్త్యము చెల్లి ధాత్రి దుఃఖిస్తున్నది
**ధ్యా**న ప్రక్రియలు బకపికముల పాలై ధ్యాతలు కరువైన కాలమిది
**ధ్రు**వ నిశ్చయములు లేక నందనవనాలు ధుత్తూర బీడులైన నిజమిది

**ధ్వ**జినిని సమాయత్తపరచి ధ్వజమునెత్తినాడు ఎర్రకోట రాజు
**ధ్వాం**తమున కానవచ్చునా చైనా ధ్వాంక్షమున్నదే రాజకీయ తరాజు.

*****

## 13.

**న**ట్టడివి నట్టనడుమున నట్టాడిన నట్టలు రెండు నట్టువులు
**నా**యిక అష్టవిధ రసప్రోక్షిత కాగా నాయకుడి నాలుగు చిరు నగవులు
**ని**ఖిల నిగమాగమ నిగళముల నిగరించు నిరత్యయ నిరవగ్రహులు
**నీ**రు తిట్టలో నీరాట మొనరించి నీలకంఠుని మొక్కు నీరద బాహులు

**ను**డికారము సొంపెసలార నుడుగురేడు నోడించు నుడువరులు
**నూ**రంచులకైదువున్ చేతబూని నూచకోత కోయు నృపవరులు
**నృ**త్య నూపుర ధుని మాధుర్యముల నృశంస నృపుల శాంతపరచువారు
**నె**మిలి నడకల నెయ్యపుటలుకల నెరవాదుల రంజించు నెరలిద్దెవారు

**నే**ల తాలుపు నేస్తకత్తెలు, నేహర నేవళాలకై నేరుపులాడువారు
**నై**య గ్రోధములోన మర్రిచెట్టును దర్శించు నైర్మల్య నైష్ఠికుల జోరు
**నొ**డికానికి నొడల దొంతులు నొవ్వును కలిగించ నొసలు చిట్లించు తీరు
**నో**టి బీగము దాల్చి నోములెన్నో నోచినా నోరు మెంగయైన నోవరిపోరు

**నౌ**కకు నౌకు పడి నౌకాదండము నీళ్లపాలాయి నౌడు కొట్టిరి నావికులు
**నం**జుడు దిండి తిని నేలను కోరారు నంగనాచినంటుకత్తెల ప్రేమికులు.

*****

## 14.

**ప**డగ మీది పదచిహ్నాలు పరాస్కందివా, పరమహంసవా, పరమాత్మవా?
**పా**దరసము తగిలి పాదసరము కరిగినట్లు పాపములు కరగవా
**పి**డికిలిలోని పిపీలికము పిప్పలాశనమును పిప్పిరి చేస్తుందా?
**పీ**యూషము తెచ్చి పీనుగులను బతికించు పీఠమర్దుడున్నాడా?

**పు**ట్ట పుట్టువు వ్రాసిన సీతకథ పుక్కిటి పురాణమేమీ కాదు
**పూ**ర్ణిమా చంద్రికా పూరముల పూచిన పూలు మిథ్యావసంతాలు కాదు
**పృ**థ్విని తాకిన పృష్టి కాంతులు పృథ్వీక పృధుకలగుట వింతకాదు
**పె**చ్చారి తనంబున మచ్చారి పెటపెటలాడినావాడు పెరుమాళ్లు కాదు

**పే**చకము లెంత అరిచినా పేరుకున్న పేదరిమి పారిపోదు
**పై**డి చూలాలును పైకమున కమ్మువారి పైశాచబుద్ధి మారిపోదు
**పొ**క్కిలి చూలిని పొగిడిన పొత్తువు పొత్తము పొరలగలదు
**పో**రితమాడి పోతుకరడును దాటి పోరుగెల్చి పోహణించకలగలదు

**పౌ**నఃపుణ్య పౌరుషవాక్కుల పౌజులు తీరిన పౌలస్త్యు ధ్వజిని
**పం**చత్వము చెందునపుడు పంచాంగములన్ని పంచాననుని భక్తిరంజని.

*****

# 15.

**బ**డలు బడరుల నోర్చి బడబానలమునోర్చి బడలుపడునది బడుగులా?
**బా**దరాయణుడు వ్యాసుడా, వెఱ్ఱివాడా? బాబారౌతువి కుబేరుడి అడుగులా?
**బి**డియపు బిడాలము బిడారము చొచ్చితే బిమ్మిటినున్న బిత్తరి బిబ్బోకించెనా!
**బీ**డు బీభత్సమైతే బీతుకొను బీదకు బీరము బీటలు వారి విలపించెనా!

**బు**భుక్షితుడి ముందు బువ్వనుంచితే బుసబుసమని కడుపు బుస్సుమనదా!
**బూ**చిరూపాన బూటకీడు బూతులు పలక బూరడి కళ్లు బుగబుగమనవా!
**బృ**హస్పతి బృహతిక బృహన్నలకు బృందిష్టమవుతుందా!
**బె**ట్టిదుడగు కాముడి బాణాలు బిత్తర చూపుల కలికికి బెళుకులు కావా!

**బే**హారిని బేడిజముతో బేలువెట్టి బేతాళుడికి బేడిగ కట్టునా?
**బై**రాగికి బైసి కలుగ బైరవాసము నెగరేసి బైసుక బెట్టునా?
**బొ**ట్టెకోలతో కొట్ట రక్తపుబొట్లు బొడబొడ కారగ బొబ్బలెట్టకుండునా?
**బో**గము బోటికి బోడడు దొరికిన బోధలెగాని బోనము దక్కునా?

**భౌ**తిక జీవన భోగిని భౌరికుడిని వలచినా బంగారము చిక్కునా?
**బం**ధకి బంధుర విరి బంధనాలలో బంభర బంబోతుకు తేనెదక్కునా?

*****

## 16.

**మ**న్మథుడే పురుషుడయినా మాయలాడి మంకుబుద్ధి మారదోయి
**మా**టాడితే మల్లెలు, ఆ మహాతల్లి, కాటాడితే, కందిరీగల కనుదోయి
**మి**సమిసమను తుమ్మెదలు మిలమిలలాడు మింట వెలుగులు
**మీ**నకేతనుడు మీద బాణము మీట మీమాంస మానితే జిలుగులు

**ము**గ్ధ ముగ్గులేయ ముక్కు గమ్మిజార, ముచ్చటకాడు మురిసినాడు
**మూ**ర్ఛనకే మూర్ఛిల్లినవాడు మూఢ మాసంలో మూలాధారాన పడినాడు
**మృ**గ మృగణమున మృగతృష్ణ బారినపడి మృగయుడు మూగినాడు
**మె**చ్చులాడి ఇచ్చను నెరవేర్చ మెరుగుడు పురువుల తెచ్చె మెలకువకాడు

**మే**నకాత్మజ తోడ మేలమాడుచు మేలుబంతి మేలు మచ్చు నిచ్చె
**మై**మరుపుతో మైవడి నిచ్చె మైదానమందు మైధునముకు ఇచ్ఛ
**మొ**గమాటమునకు పోతె కడుపొచ్చి మొగుడ్ని కొట్టి మొగసాలెక్కింది
**మో**టు సరసమున మోకాలినెప్పులు మోవిపై మోదుగు గుర్తులు తెచ్చింది

**మౌ**నం అర్ధాంగీకారమే మౌక్తికం మౌఖరిని మోహన మొనర్చును
**మం**త్రసాని ముందర మర్మము దాచినా మంతరము మేలొనర్చును.

*****

# 17.

**య**తి కావలె పద్యమునకు నియతి కావలె మద్యమునకు యశస్కరమగు
**యా**మిని యామ్యదిక్కున అధికమైన యాతుధానుడి శక్తి అధికతరమగు
**యి**యక్షువు యాగము చేసి యీయాసువు యాదోనాధుని వేడగా
**యు**గళ గీతము పాడుచు యువతీయువకులు యుక్తులిడగా

**య**వనిక మాటున దాగి ఉన్న యమునాభావ యదృచ్ఛ ఎవరికి తెలుసు?
**యా**చకుని యాతము యాతధామమైనదని యమరాట్టుకు తెలుసు
**యి**ష్టాయిష్టములు యిసుకలో బడిన నీరై యింకుట ఎవరికి తెలుసు?
**యు**గాంతపు యుద్ధములన్నీ యుక్తి యుక్తుల వికారాలని విరాట్టుకు తెలుసు.

**యూ**షము, పీయూషము యూపస్తంభము నున్నవాడికేల
**యో**క్త ప్రయోక్తల యోగము మారితే బలిపశువుకు హేల
**యో**షా యోగినీయోగులు యోగనాగములెక్కుట యోగలీల
**యౌ**కము ముదిరిన జీవన యౌతనము వేదనాగ్ని కీల

**యౌ**వనము గతించిన యౌషితకు వివాహ యోగమెక్కడ
**యం**త నియంత యంత్రుల యంత్రముల యంత్రితమెక్కడ.

*****

## 18.

**ర**క్కసుల గొంగ రక్షణగా నుండ రచ్చరచ్చ చేసిరి అసురవరులు
**రా**త్రించరుల రాయిడి గిడిగిడికి రామందాడిగా ఎగిరె రాయంచలు
**రి**రంసువుకు రిపువుగా రిరక్షువు రాగా రింఛోళి రింఖములు
**రీ**తిన రిక్కించి రివ్వున పైకెత్త రింగను మ్రోగె రిమ్ముశంఖములు

**రు**ద్రభూమిన రుక్కులు వెలయ ఋక్కులు పఠించిరి ఋషులు
**రూ**పసియైన రూపాజీవ రూపురేఖలన్నీ రూషిత రాశులు
**రె**పరెపమనుచు రెప్పలార్చుచు రెచ్చెల రెచ్చిన రీతులు
**రే** చీకటి వానికి రేదొర వెలుగు రిత్తవోవు సంగతులు

**రై**తు రైలెక్కి మార్కెట్ కెళ్ళొచ్చాక రైలుపట్టాలపై తలపెట్టాడు
**రొ**క్కము చేతికందక రొట్టెకు డబ్బుల్లేకపోతే ఇంకేం తలపెట్టగలడు?
**రో**గహారి రోచిస్సుల నిడగా రోగి రోదనలతో రోజు తున్నాడు
**రౌ**తు రౌద్రంగా రౌను చేస్తుంటే రౌహిషము ఎదురొచ్చిందని రోషించినాడు.

**రం**గవల్లి రంగులతో రంభ రంగలించ రంతలు రంతుకై రంజిల్లినాయి
**అం**కుల రాట్నమెక్కిన అంకెత అంకెబోతు అంతులు అంపిల్లినాయి.

*****

## 19.

**ల**లన లలిత లలాటమున లహరులై లయలాడిన ముంగురులు
**లా**స లాలస లాస్య లాహిరుల లావణ్య లాసికల లాలి ఝరులు
**లి**బ్బి పడతి కరుణించగ లిప్స నెరవేరి లిబ్బిరాయడులైన కుబేరులు
**లీ**లామానుష విగ్రహుని లీలల లీనమై కులీన భక్తాగ్రేసరులు

**లు**బ్ధకుడి సొమ్మును కాజేసి లుప్తముతో లులివడు లుంటాకులు
**లూ**టి చేసి, లూహిమాలము చేసిన లూడుపులు దక్కిన లుల్లిగాళ్లు
**లె**ప్పదప్పక లెక్కపెట్టిన లెస్సవాడికి లాఘవముగల లెంకలు
**లే**డికంటి లేమ లేదుబంతి పలికినా లేచి పరిగెత్తు కుంకలు

**లొ**ట్టిపిట్ట నెక్కి లొడలొడ మాట్లాడుచు లొట్టలేసిరి లుబ్ధవరులు
**లో**భి లోలాయపడి లోనదాచిన ధనం దొంగ లోగిలికేగిన తీరులు
**లొ**ట్టినిండ కల్లు నింపి లొట్టలేసి తాగి లొల్లి పెట్టిరి బాటసారులు
**లో**న లొటారము పైన పటారమున లోచూపున్న లోపాయకారులు

**లౌ**ల్యము చేత జిక్కి లౌకిక వ్యవహారములు లౌక్యము చూపువారు
**లం**గొటి బిగగట్టి బహు లంపటబడి విధిని లంఖించు లంబువారు.

*****

## 20.

**వ**జ్రతుండుడు వస్తుంటే వడవడ వల్మీకములజొచ్చె సర్పవాహిని
**వా**చాలుడు వాకొనరాగా వాకిలి మూసిన వాలుగంటి మోహిని
**వి**క్రాంతుడి విక్రీడితమున విగళిత విచికిలముల విశాల నయని
**వీ**చోపులు, వీజనముల వీచిన ఎదురుచూపుల వాసక సజ్జికా ప్రణయిని

**వు**గ్రంపశ్యుల వీధిలో ఉచ్చండమున వుద్గమించిన ఊర్మిళ
**వూ**ష్మాగమమున వూసరమై ఊసరవెల్లి ఊసరిల్లిన తళతళ
**వృ**శ్చికము కుట్టిన వృషస్యంతి వృక్షవాటికన చేసిన గడబిడ
**వె**లయాలి వెచ్చకాడు వెక్కిరింతలాడ వెలది వెలవెలబోవు జాడ

**వే**గిరకత్తె వేటకెళ్తే వేత్రధారుడు చేసినాడట వేళాకోళము
**వై**జాతితొండ రంగులు మార్చ వైతాళికుడు ప్రదర్శించె వైదుష్యము
**వొ**ద్దిక ఉన్నచోట వద్దనరాదు వొయ్యారి ఒల్లియ ప్రదర్శనము
**వో**షధీశుడు ఓలలాడు రాతిరి ఒడలంతా వెన్నెల చందనము

**వ్యో**మమున కనుపించ వ్యావృతి వ్యోమకేశుని ధ్యానించె భక్తజనము
**వం**శికెన్ని రంధ్రములో వంశానికన్ని రంధ్రములన్న వందారు వంది జనము

*****

# 21.

**శ**మీ వృక్షము పైన శరాసనాది ఆయుధ మూట శవమై కానవచ్చింది
**శా**కిని శాతకుంభ పుష్ప వాటికలో శాకునికుని చేరవచ్చింది
**శి**ఖండి శింఘాణము చేబట్టి శింజినిగా మోగించ శిరస్కము లూగెను
**శీ**కరము శీఘ్రముగా కురవ శీధువు కారుచు కరిశీర్షము నూపెను

**శు**భ్రాంశువు సురుచిరుకాంతిలో శుద్ధాంతమున శుష్మ సుగంధము
**శూ**లశుండలు శూక కీటములై శునీరములై వెంటబడిన శూరుడికే భయము
**శృ**తమైన శృంగారము ప్రేమ శృంఖలముల బంధించు ప్రేరణము
**శే**ఫాలిక తెలుపుతుంది జీవన శేవధి శేముషీశేష కారణము

**శై**లూషి శైవలినిలో మునగ శైత్యము కమ్మి నటన శైలి మారెను
**శొ**ంఠి ఘాటుకు శోధము తగ్గి సొగసుకత్తె శోభ శోభించెను
**శో**ణితమును చూసి శోషిల్లిన సుందరిపై శోషణ బాణమేల?
**శౌ**ర్యము శుష్కించిన శౌండునితో శౌచము గురించి జగడమేల?

**శ్రీ**మంతుడి పలుకులన్ని శ్రీఖండ, శ్రీఘన రుచుల మించుగాదె
**శం**బరారి శంభళికి శంఖమునివ్వ శంసనము చేసి శంఖమూదె

*****

## 22.

**స**కల గుణాభిరాముడన్న సన్యాసి గురించి సంతపాకతొత్తు నడుగుతావా?
**సా**మజము చెరకు మేస్తే సాక్ష్యము దోమలు చెబుతాయా?
**సి**నీ వాలి నాడు సిద్ధాంతి సిద్దెకట్టిస్తే చీకట్లోనే చిరిగిపోయింది.
**సీ**రాపాణి సీసా ఎత్తితే సీకారిని గొంతెత్తి సీసపద్యం పాడింది.

**సు**హృదుడు సుషుప్తిలో ఉంటే సువాసిని సురభిళంతో కుమ్మింది
**సూ**దంటు రాయిలా సుదతి సూత్రధారి వెంటబడ సూరీడు సూరగిల్లినాడు
**సృ**ష్టికర్త సృతి సుర రక్షకునికి తెలుసు సృజనంతా అతడి సృక్వపు విరుపు
**సె**కకంటి సెగకు కాముడు అనంగుడైనా ప్రేమ సెగలోకి నెట్టె శివుడిని వలపు

**సే**ద్యకాడు సేదకొనువేళ సేద్యముపై సేచకము కురిసె వానజల్లు
**సై**ంధవుడు సైద్ధాంతికుడై సైరంధ్రికి సైకతము వద్ద తెమ్మన్నాడు కల్లు
**సొ**గసుకత్తె సొసాయిస్తే సోగ్గాడికి సొలిమితో సొలిగాడట
**సో**దెకత్తె సోదె చెబ్తుంటే సోమయాజి భార్య సోదించిందట

**సౌ**ఖశాయనికుడు సుషుప్తి చెంద సౌధములో రాజును సౌదామిని నిద్రలేపింది.
**సం**గడికాడు సంతకెల్లి సంజ్ఞ చేస్తే సంతపాకతొత్తు సంబరపడింది.

*****

# 23.

**హ**స్తి మూకల హాళహాళికి హర్యక్షము నిద్రలేచి హుంకరించె వేయి
**హా**లికుడు ఆల్కహాలికుడై హాయన హాయి హాలహాలమై వరించె రేయి
**హి**మకరుడి హింస తాళలేక హిందోళ రాగమాలపించె ఇంతి ఆ రేయి
**హీ**నుడికి హిరణ్యము హీరామణి దొరికినా హీహీయని తగలబెట్టునోయి.

**హు**తభుక్కు హుంకరిస్తే హిరణ్మయాదులన్నీ హుటాహుటి హుళిక్కి
**హూ**తము లేకుండనే చలిరాగా హూహూ యనుచు జనులు పడిరి ఉలిక్కి
**హృ**దయాళువు హృష్టుడై హృదయంగమముగా హృషీకేశుని స్తుతించె
**హె**గ్గడికత్తె లెందరో కోరి భజింప హెచ్చిల్లెయజమాని హృదయ మంచె

**హే**మాహేమీలు, హేరంబులు హేళి ప్రహేళికాంతుల హేమమై మెరిసె
**హై**యంగవీనముతో భోజనం చేసి హైమము తాగి జవ్వని మురిసె
**హొ**యలులు మెరయ విహరించుచు హొరంగుల నొప్పె విలాసినులు
**హో**రాహోరీ పోరాటాన అహోరాత్రులు గడచిన హోరువిన్న జనులు

**హౌ**సుకాడు హౌదాలో హొయలు లొలక హొహూ అని పిలిచె ప్రియురాలు
**హం**వీరుడు హంస వాహనుడై హంకరించ హంసగమనగా వచ్చె జవరాలు

*****

## 24.

**క**కపాల కేదార కటక ముద్రిత పాణులు కకావికలై కదిలిపోవ
**గ**గన పథమందు చలించు గంధర్వులు గగురుపాటుతో గగ్గోలు పెట్ట
**చ**తుష్పాదులెల్ల చకితలై చాటుమాటుకు పోయి చిర్రుమనగ
**జ**గచ్ఛక్షువు మబ్బుల చాటుకుపోవ జగములెల్ల పెనుచీకటి నిండ

**ట**పాకాయల ఠంగుఠింగు ధ్వనులకు ఠక్కురులు కూడ ఠలాయించ
**డ**బడబ డప్పులు మోగ ఢుండులు ఢుండుభములై ఢొంకల్లో దూర
**త**రిదాల్పు వీపుపై తరిగొండ నిలిపిన దేవాసురులు దిక్కులు చూడ
**ద**ర్పకుడు తన పంచ బాణాలను దబదబ పారేసి దిరదిర తిరగ

**న**నబోడులు నగ్నతను దాచి నికుంజముల నిక్కి నీలగ
**ప**ల్లవులు పలపలలాడుచు పడతులను వదిలి పారిపోవ
**బ**ర్హిస్సు కార్చిచ్చుగా బగబగ మండి వనములను బుగ్గిచేయ
**మ**టమటలాడుచు మంటలు మింటకెగయ మనికి నశించగ

**య**మరాట్టు యమధారముచే జీవన యవనికలు చీరుచుండ
**ర**క్షకుడు కానరాక రోదించిరి ప్రజలు ప్రాణములు రెపరెపలాడ.

*****

## 25.

**ఖ**ర్వాటుడు ఖళూరిక కెళ్తే ఖంజరి మోగించాడొక ఖాతకుడు
**ఘ**టదాసికి ఘటశాసి దొరికితే ఘంటాపథమంతా ఘర్షణ
**ఛ**త్రాతిఛత్రపు ఛాయలో ఛగల మేస్తున్నది ఛదనములు తీరికగా
**ఝ**రిలో ఝషముల ఝకటము లాడ ఝల్లరి ఝంకరించె

**ఠ**వరుడు ఠీవితో ఠవణించ ఠాయిని పెంచినాడు ఠోహి ఠాకూరు
**ఢ**క్కా ఢమామికలు మోగిస్తూ ఢుండిని పూజించె ఢక్కాముక్కీలు తిన్నవాడు
**ధ**నము కోసమే ధగిడీ ధమ్మిల్లము జారవిడిచి పిలిచెను ధూర్తుని
**ఫ**ణిని పూజించి ఫణితి విని ఫలసాయము ఫలించ సంతసించెను రైతు

**భ**ద్రకుంభము దొంగిలించిన భండుడిని వెంటాడి భంజించిరి భటులు
**ల**యకారి దొంగలంజల కొంపకు చేరి లడాయికి దిగ లాగికొట్టిరి లలనలు
**వ**ల వంతతో వలవల విలపించు వగకాడిని వలలో పట్టెనా వలతి
**శ**కునము చూసి శకుడు శృంగారమునకేగ లాక్కెళ్లి శ్లాఘించె శాకిని

**ష**ట్కర్ముడు షాడబము తాగి షిద్దుడై సురామండమున సురతము జేసె
**స**రసిజాక్షికి సొమ్ములివ్వనది హర్షించి హాస్యమాడి హౌసుకాడిని రంజించె.

*****

# 26.

**కా**గల కార్యములు గంధర్వులే తీర్చినా కాని కాలంలో కర్ర పామవుతుంది
**గా**నుగ రోట్లో చెయ్యిపెట్టి గోవిందుడి కృప అంటే కుదుర్తుందా?
**చా** అంటే ఛీ అనలేడు చావా చావడు మంచమూ వదలడు
**జా**రిణి బజారుకెళ్తే జోరీగల్లా వెంటపడ్డారు జతగాళ్లు

**టా**లాటోలితనము టలాయిస్తూ టాటోటుకాళ్ల టస్సాలు
**డా**గిలి ముచ్చులు గచ్చకాయలు డాబుమాటలు వెన్నెల జల్సాలు
**తా**గుబోతుల తాకుడు తాడనాలు తాకట్టులో బొట్టు తాళ్లు
**దా**పరీడు దాపున దాగి దాడిచేయ దావరి చితకగొట్టె దాక్షిణ్యరహితుడై

**నా**లిముచ్చులు నారీమణుల జూసి నాణెముల నిందించ నవ్వీరి వారు
**పా**పమని జాలిపడి ప్రియునికి వాసకసజ్జిక పరచిన వెన్నెల పానుపు
**బా**డిగ బాగులాడి బాడుదల చేసె బావను బావి దగ్గర సంభావనకై
**మా**మ మామ మాసటీడని ఎరుగక మడిసెను మామూలు మాయావి

**యా**చకుడికి యామినిలో యాపనము లేకపోయెను యాత్రకు
**రా**ణివాసములో రాత్రించరుడు చేర ఆర్తరావము చేసె రాణి చెలులు.

*****

## 27.

**ఖా**ద్యము తిని ఖాదకుడు ఖాతకము తవ్వ ఖాతికుడు చూసెను ఖద్ది
**ఘా**టు ఘాటుగా ఘాటులు ఘాతముల ఘాతించిరి గజ ఘాతకులను
**ఛా**గము చన్నులు పిసక పాలు రావని ఛాందస ఛాత్రుడరసె చాకచక్యాన
**ఝా**టములు జాడించి ఝుల్లరులు మోగించి వీచెను ఝుంఝు

**ఠా**ణాలో బఠాణీలు తింటూ ఠాయిని పెంచి ఏడ్చెనొక ఠింగణుడు
**ఢా**లముపైన పేరు చెక్కేంత వరకు ఢోలము మ్రోగించె ఢానుష్కుడు
**ధా**త్రి నిండా ధాన్యము నిండ ధారాధరమునకు మొక్కిరి ధార్మికులు
**ఫా**ణితముతో ఫాల్గుణ మాసాన ఫాంటము చేసిరి భిషక్కులు

**భా**రవాహుడి భారయష్టి వంగినా భానుమంతుడి భాతి తగ్గునా
**లా**లాటికుడి లాయిలాసా అంతా లాలూచీలో లావు నెగ్గునా
**వా**ద్యచతుష్టము మోగుచుండ వాది ప్రతివాదులడిగిరి వాయిదా
**శా**ర్దూలము శార్వరమున లంఘించ శాస్త్రవిదుడి మంత్రం శాసించదా!

**షా**డవ రాగమాలపించె షాడ్గణ్యుడు షాడబము తాగి జోరుగా
**సా**దప్రసాద సాధనముల సాధ్వులు, సానులు సావాసులైన తీరుగా!

*****

# 28.

**కి**లకిలలాడుచు కిసలయములు మెక్కి కికి, కోయిలలు పాట పాడె
**గి**జగిజ గొనుచు గిజిగాళ్లు గిలిగిలి చెట్టుపై గూడులల్లె
**చి**లివిలి పోవుచు చిలుకలు జామపళ్లు మెక్కి చివ్వలాడె
**జి**వ్వుజివ్వున జిలిబిలి గాడ్పు తాక జిబ్బటీలు జిఱ్ఱున ఎగిరె

**టి**ప్పణము సరిగా లేకుంటే టికము విరగదంతానన్నాడట
**డి**ల్లవడి డింగరీడు డిండిమము వాయిస్తూ డిగ్గదాటినాడు
**తి**రుగుబోతు తిరునాళ్లకెళ్తే తిరిపగాడు తిలమడిగాడట
**ది**చ్చరి దివాంతమున దిదృక్షువుకు కన్నుగొట్టి దిరదిర తిరిగెను.

**ని**లువు గొలువు చేసి చేసి నిస్సత్తువతో నిషంగి నిద్రపోయె
**పి**దపిద గాక బెదరక పదరక పినాకిని ధ్యానించె పిపాసువు
**బి**త్తరి చూపుల బింబోష్ఠిని చూసి బిబ్బరించె ప్రేమ భిక్షకుడు
**మి**డుమిడుకను మిండల కోరి మితంపచుడిని గెంటివేసె

**యి**యక్షువు యాగము సేయబోవ ఇల్లు ఆగమాగమైనది
**రి**క్థము లేనిదె రమణి రిరంసువును రానీయనన్నది.

*****

# 29.

**ఖి**లమై నిఖిల లోక మార్గములు ఖిలీభవించ ఖిన్నుడైనాడు
**క్షి**తి క్షయమై క్షితి ధరములకేగె క్షితిపతి యుద్ధమున ఓడిపోయి
**ఛి**ద్రములతో జీవితము ఛిద్రితమై ఛాయ ఛాదితమైనది
**ఝి**ల్లికతో తుడవలేని బతుకు ఝిల్లి పురుగుల పాలైన తీరిది.

**ఠి**కానా లేక ఠింగణాలందరు ఠీవిదప్పి ఠాణాలో ఠవఠవలాడిరి
**ఢి**ల్లీకి పోయినా ఢుండుకముల పాల్బడి ఢుండికి మొక్కిరి ఢిమ్మరులు
**ధి**షణ బాగుంటే బృహస్పతి, ధిక్కృతుడైతే ధిష్ణ్యమునకు దారి
**ఫి**ర్యాది ఫిరాయిస్తే సాక్షితో పనిలేదు, కాని ఫీజివ్వక తప్పలేదు.

**భి**ల్లుడి భిండివాలము చేబట్టి భిషక్కు భిదుర భిత్తికలతో కొట్టెను
**లి**ప్తకాలములో లివలాఘవముల లిపికారుడు లిఖించె లిబ్బిలెక్క
**వి**నాశకాలే విపరీతబుద్ధీ, విని రమ్మంటే తిని వచ్చిన వాడి తిక్క
**శి**లాభోగం, స్థల భోగం, నర భోగం కానరావు, శివునాజ్ఞ లేక చీమకుట్టదు

**షి**కారు కెళ్లిన షిద్గుడికి షండుడు షికారు చేయ శోషిల్లినాడు తూలి
**సి**గబంతి దాల్చి సిగ్గరి కత్తియ రాగా సిద్ధించె సిరిమంత సిరి చూలి.

*****

# 30.

**కీ**డెంచి మేలెంచమంటే కీర్తనము పాడినాడు కీలుకాడు
**గీ**త దాటిన సీత గీపెట్టితే దశగ్రీవు నెదిరించె జటాయువు
**చీ**పరకట్టకు పట్టుకుచ్చు కట్టినట్లు చీరకట్టినదా చిగురుబోడి
**జీ**తము లేకుండా తోడేలు జీవితాంతం మేకలు కాస్తానన్నది.

**టీ**కుటాకుమని టీచరు వచ్చి టీకాలెయబోతే పిల్లలు పరారు
**డీ**లించి నగము, ఢీలుపడ బాహులు డీకొనె ధీరవరులు
**తీ**గకు కాయ బరువు కాదు, తీటకు గోకుడంత సౌఖ్యమూ లేదు
**దీ**పముండగానే ఇల్లు చక్కబెట్టు, దీవెనలతో జీవనం సానబెట్టు

**నీ** ముష్టి లేకపోతే మానె గాని, నీ కుక్కను కట్టివెయ్యి
**పీ**తాంబరం యెరువిచ్చినమ్మ పీట పట్టుకుని తిరిగిందట
**బీ**దవాడు బిచ్చపువాడికీ లోకువ, బిచ్చగాడిపై బీదవాడికి కోపం
**మీ** యింటికి  వస్తే నాకేమి ఇస్తావు, మా ఇంటికి నీవేమి తెస్తావు?

**యీ** కంటికి యీ రెప్పలు దూరమా, ఈ చేతకు ఆ చేత దూరమా?
**రీ**తి మారినా రిక్తహస్తాల పోయిన, రీఢ లభించునని తెలియుమా!

*****

## 31.

**క్షీ**రము తావి క్షీబుడై క్షీరాబ్ధిని వెదకబోయి క్షణదుడొకడు
**ఘీం**కారము బెట్టు మదగజముపై ఘరట్టము విసిరె ఘనుడొకడు
**ఛీ** కొట్టినా చీటికిమాటికి చీటి పంప చీపురు తిరగేసె చిన్నదొకటి
**ఝీ**రుక అరిచిందని జీనుడొకడు జీవదుడి దగ్గరకెళ్తే జీతం లాగేసాడు

**ఠీ**వి దప్పలేదు ఠికానా లేకున్నా, తప్పలేదు టీకా, టిప్పణము
**ఢీ** కొట్టి ఢక్కా మోగించి ఢాలము తిప్పి డీలించె డింగరీడు
**ధీ**మంతుడి ధీంద్రియములు దిగ్గన ధీరను సమీపించె ధీరుడు
**ఫీ**జివ్వని రోగి, పోజివ్వని నటుడు, ఫేనములేని అల శోభించవు

**భీ**ముడు భీకరంగా అరిస్తే భీతిల్లిరి భిల్లులు, భిషక్కులు
**లీ**లామానుష విగ్రహునిలో లీనమవ్వాలని లాస్యమాడిరి గోపికలు
**వీ**రకత్తియ వీధికొస్తే వీటిక వీడియములనిచ్చె వీరపత్ని
**శీ**ధువు తాగి శీతకుడు శీర్షము నూపుచు మొక్కె శీతకరుడికి

**షీ** గొప్పది మనీషీ కన్న మనీ, షీ కలిసినదామె మనస్విని
**సీ**త నాగేటి చాలు, సీతాభోగములు శాలిధాన్యముల వాహిని.

*****

# 32.

**కు**సీదికుడికి కుసుమాంజలి ఘటిస్తే కుసుమాలమ్ముకున్నాడు
**గు**డిలో గంగాధరుడు, గుడిసెలో కాటికాపరుడు
**చు**లకన జలరుహత తంతువు, చులకన చుచుందరి జంతువు
**జు**గుప్స కలిగే జుహురాణమెక్కితే జుట్టు పులుగు పొడిచింది

**టు**ఱ్ఱుచ్చి అంటూ కలబడే వాడికి డుబుడక్కవాడు తోడయ్యాడు
**డు**ముపుల మీద భక్తికన్నా డుండుకుడికి డబ్బు మీద ప్రేమ
**తు**రుపుముక్క తురగలిచ్చేసరికి తూర్పున తెల్లవారింది
**దు**రదృష్టం దురదగొండిలా తగిల్తే దువ్వ దువారలలో దూరింది

**ను**లక మంచమేసి నుడికారము పలికి నునుసిగ్గుతో చేరె నీలవేణి
**పు**డుకులు నడుకులు పుట్టతేనె నిచ్చె పుణ్యనిధి ఆ పుడుకు దొడుకు
**బు**డబుడ బుసబుస నీళ్లు పొంగ బుగులు పడెనా బుడతడు
**ము**ద్దరాలు ముద్దిస్తే ముదుసలి చలివేడిలో మునిగెనపుడు

**యు**క్తవయసున్న యువతి యుద్ధానికి వస్తే యువరాజు యుక్తితో ఖైదుచేసె
**రు**వారుపు చూపుల రువాణమున ఆ జవ్వని రుసరుసలాడె.

*****

# 33.

**క్షు**ద్బాధ క్షుణ్ణంగా తెలిసినవాడు క్షుద్రుడిగా బతకబోడు
**ఖు**రళి ఖులాసా ఖుల్లము ఖుల్లముగా ఖాతకుడికి తెలుసు
**ఘు**టికకు ముల్లు గుచ్చుకుని ఘుర్ఘురించె వరాహము
**ఛు**రికతో గాయమైతే ఛుల్లి మంటతో కాల్చినాడు చుట్టము

**ఢు**ండి ముందు ఢోలము మోగిస్తూండగ ఢులి తల పైకెత్తెను
**ధు**రంధరము నేలబడిందని ధుంధుమారము బెట్టె ధుర్యుడు
**ఫు**ల్లరీకము పడగ ఫుల్లము చేసి ఫురుసత్తుగ కాటు వేసినది
**భు**వి భువనముల తిరిగి భుజంగభుక్కు భుజించె భుజగములను

**లు**లాయము లుఠితమై లొల్లిబెట్టు, లుల్లిగాళ్లు లుకలుకలాడిరి
**వు**రికి వృకము వృద్ధుని గాయపరచ వృషుడు వృకపు డొక్క చీల్చె
**శు**భ్రాంశువు శుభములొసగ శుకవాహుడు సుఖము నిచ్చె
**షు**రువైనది శుశ్రూష కాలము షుమారుగా శుల్కము చెల్లించె శృంగారికి

**సు**డిగోళ్ల మీటుచు శ్రుతికూడ తంత్రులు, సుదతి చేసె దివ్య స్తుతులు
**హు**షారుగా హురుమత్తు హుమాయి నెక్కిరాగా హుంకరించె హుతభుక్కు.

*****

# 34.

**కూ**నలమ్మ సంగీతం వింటే కూసింత పుణ్యమూ లేదు, కూరా ఉడకలేదు
**గూ**నివాడు పడుకునే విధానం గూనివాడికే తెలుసు
**చూ**చినది పాము, కరిచినది చూతప్ప టెంక, చంపింది భయం
**జూ**దగాడు జూటాలు మాట్లాడ్తాడు, జూర్తిలో పలవరిస్తాడు నిజం

**టూ**కీగా చెప్పాలంటే టోపీలో టోలీలన్నీ టూకించాడు భటుడు
**డూ**డూ బసవన్నా అంటే డుబ్బుచ్చి అన్నది గంగిరెద్దు
**తూ**మెడు వడ్లు తూర్పార పెట్టేసరికి యేదుము వడ్లు ఎలుకలు తిన్నాయి
**దూ**డ లేని పాడి దుఃఖపు పాడి, దూరపు కొండలు నునుపు

**నూ**రుమంది గుడ్డివాండ్లు పోగయి ఒక నూతిలో పడ్డారు
**పూ**టకూళ్లకు వచ్చినవాళ్లకు పుట్ల ధాన్యం ధర పూచీ ఎందుకు?
**బూ**డిద గుంటలో కుక్క బురదగుంటలో పంది
**మూ**ల విగ్రహాలు ముష్టెత్తుతుంటే ఉత్సవ విగ్రహాలకు దధ్యోదనము

**రూ**కలేని వాడు పోక ఖరీదు చెయ్యలేదు, రోషమూ పడలేదు.
**లూ**లామాలము చేసి లుబ్దుడు డబ్బు దాస్తే లుంటాకుడు దొబ్బినాడు.

*****

## 35.

**కృ**షీవలుడు కృతకృత్యుడై కృష్ణ కృత్తివాసులకు కృతజ్ఞతలు తెలిపె
**గృ**హిణి గృహావగ్రహణి దగ్గర గృహమణి వెలిగించి గృహగోధికను చూసె
**ఘృ**తేళికలు బారుగా ఘృతపాత్రను చేర గృహమేధి గ్రుక్కిళ్లు మింగె
**జృ**ంభణములు జృంభించ జూదకాడు జుట్టున మధువు గ్రోలె

**తృ**ణరాజఫలమును చూసి తృషితుడి ముఖము తృష్ణతో తురగలించె
**దృ**ప్తుడి చూపు దృష్టరజపైబడ దృంభువు వాడిపై దృష్టి సారించె
**ధృ**తరాష్ట్ర తనయుల దృష్టి ద్రౌపది ధృతిని పట్టించుకోలేదు
**నృ**పలక్ష్మము కింద నృపాలుడు నృత్యము తిలకించ నృశంసుడు దాడి చేసె

**పృ**ధ్వీపతులు పృధ్విని నిర్లక్ష్యము చేయ పృధగ్జనులు చెలరేగిరి
**బృ**హత్కుక్షులు అధికులై బృందారకులు తగ్గి బృహన్నలలు ఎక్కువైరి
**భృ**గువు వద్ద భృంగ భృంగారి భృంగరాజముల మధ్య భృత్యుల సందడి
**మృ**త్యు మృదంగ ధ్వనుల మధ్య మృగముల వేటాడె మృగరిపువు

**వృ**త్రుని సంహరించి వృత్రహుడు, వృష్టిని గురియించె వృద్ధశ్రువు
**శృ**ంఖలములు లేని శృంగారము సృష్టిలో హృదయంగమమగును.

*****

## 36.

**కె**రలు కెరలుగా పాడె కెంపు చిగురులు తిని కెంపుకంటి
**గె**లుపుకాడు గెగ్గలు చేయ గేస్తురాలు గెల్లుగెల్లున నవ్వె
**చె**లియలికట్ట దగ్గర చెలియ రాగా చెలికాడు చెంగలించె
**జె**ట్టి జెండా పాత జెష్టమ్మ కరుణించి జెలరప్పించె నేలనుంచి

**టె**క్కులాడి టెంకాయ కొడితే టెక్కెమూడి నెత్తిపై పడింది
**డె**క్కల చప్పుడు విని డెప్పరము వచ్చెనని డెందము డబడబ లాడెను
**తె**లివికత్తెకు తెరపి దొరికితే తెలవారకముందే తెర తీసింది
**దె**బ్బలు తగిలినా దెప్పుటమానని దానినే దెయ్యము పట్టిందో

**నె**త్తురు బ్రొద్దున నెరజాణ నెయ్యపురేడుకు మొక్కి నెళవరి చేరెను
**పె**దిమ దాటితే పెన్న దాటినట్లు, పెన్న దాటితే పెరుమాళ్ల కోవెల
**బె**దిరించి బెదిరించి బెల్లపుకుండకు బెజ్జం పెట్టింది పెళ్లాము
**మె**చ్చి మేకతోలు, కోరి గొర్రెతోలు కప్పుతారు మేధస్సుంటే

**రె**ప్పలు రెపరెపలాడించుచు రెమ్మరెమ్మలపై వాలి రెక్కలార్చె రెండు పక్షులు
**లె**ప్ప తప్పక లెక్క తప్పక లెస్సవాడు లెస్సపలికెను లెంకలతో.

*****

# 37.

**చె**లువుడు చెలమవద్ద చెలరేగగ చెలువ చెవుల పూలు తెగెను
**జె**ట్టిపోతును చూసిన జిజ్ఞాసువు కట్టెతో జీరాడ కరిచెనది
**తె**రలు తెరలుగా దగ్గుతున్న తెరువరికి తెలివికాదు తాగుటకు నీళ్లిచ్చె
**దె**బ్బాటు కురియ దేహము తడిచి దేవిడీలో దాగె దేశ ద్రిమ్మరి.

**వె**ర్రికుక్క కరిచినది యెరుగదు వెలది వన్నెల చీర కట్టుకున్న సంభ్రమాన
**వె**య్యికాళ్ల జెర్రి వాడు, వాడి వెర్రి వేయి విధాలు పైత్యం పదివేలు
**వె**ల్లటూరిలో యెద్దునూ పరుచూరిలో పడుచునూ యివ్వకూడదు
**వె**ర్రివాడి పెండ్లాము వాడకు వదినె, వెర్రివాడు చేతిరాయి వదిలేనా

**శె**ట్టి సింగారించే లోగా శృంగార బావి ఎండిపోయింది శుభ్రంగా
**శె**నగలు తింటూ ఉలవలని చెప్పి, అడిగితే పత్తిగింజలు పెడ్తాడు
**సె**లయేట్లో నీళ్లు లేవు, సెమ్మెలో నూనెలేదు, ఇవ్వాళ్టికి సెలవన్నదామె
**సె**క వెలుగు సెగలు చల్లని లేత యెండల చేత చేసినవి వేడుకలు

**హె**గ్గడి గాడు హెచ్చరికలు చేయ హేరంబుడిచ్చె విఘ్నద్రోణి
**హె**గ్గడి కత్తెలు సందడి చేయ హెచ్చులు పోయినది రమారమణి

*****

# 38.

**కే**కరుడు కేకిసలు గొడ్తే కేళాకూళిలో కేళికీలుడు కేకపెట్టె
**గే**స్తు గెలిచేస్తే గేడె కాళ్లవాడు ఎగ్గొట్టినాడు ఇంటి అద్దె
**చే**టుడు చేటగోళ్ల బోటితో సరసమాడ చేరుకోలతో గొట్టెనాది
**జే**వురుగండ్లు కాల్చి జేగంట మోగించ జేజేలు పలికిరి జనులు

**టే**కు దీవి మండి టేవు టేవుమన్న టెంకాయ చెట్టు తేవగ విరిగెను
**డే**రా దగ్గర డేగ కాచుకుని ఉన్నది డేక్చాలోని మాంసపు ముక్కకై
**తే**లు కుట్టిన బాధకన్నా తేజి పోయిందన్న బాధ తేజస్విది
**దే**శము కాని దేశంలో దేవుడినన్నా నమ్మాలి, దేహాన్నైనా అమ్మాలి

**నే**రమితో నేరము చేసినా ఈ నేలపై శిక్ష తప్పదు నేటుగా
**నే**త్రము నేరము చేస్తే నేస్తకత్తె నేవళమడిగింది నేర్పుగా
**పే**రూ ఊరూ తెలియనావిడ పేరంటానికి పిలిస్తే పేచీకి దిగింది పేచీకోరు
**బే**హారి బేలువెట్టబోగా బేతాళుడు బెత్తంతో కొట్టినాడు

**మే**షము వడిగా వచ్చి మేనుపై పొడవ మేళగాడు మూర్ఛిల్లినాడు
**రే**చీకటివాడికి రేరాణి ఇల్లు కానరాక రేవులో పడినాడు.

*****

# 39.

**క్షే**త్రాజీవుడి క్షేత్రము ఫలించ క్షేమను పూజించె క్షేమముకై
**ఖే**చరుడు ఖేంఖాణము నెక్కి ఖేయము దాటుట ఖేలగా భావించె
**ఛే**కమును తోడు నిడుకుని సేవకుడు చెట్లను ఛేదించి దారి చేసె
**ఠే**వతో వన్నె గావించి ఠీవిగా నడిచె ఠాకూరు తన ఠోలా వెంటరాగా

**ధే**నువు ధేనుష్యమైతే ధీమంతుడు ధనము చెల్లించి విడిపించె ధేనుకను
**ఫే**నముతో ఫేరవుడిని కొట్ట పెరమగడు పెరుగుతో కొట్టినాడు
**లే**కి గింజ లేరుకొని బ్రతుకు, లేలిహానము బుసకొట్టి బ్రతుకు
**వే**గిరకాడు వేడుకలో వెనక ముందు చూడడు వేడుకకత్తె కానవస్తే

**వే**త్రధరుడు వేగముగా రాగా వేడుకకాడు జారుకున్నాడు
**వే**ణుగానము విన్న గోపికలు సైకత వేదికపై వేచిరి వేల్పుకొరకు
**శే**ష వస్త్రము పొంది శేఖరించెను భక్తుడు శేముషి వెలుగులో
**సే**చకము వర్షించ ధాటిగా సేతువుపై నీరురికెను విశేషంగా

**సే**మంతిక పుష్పవిలాసమున హేమమయమై ప్రకాశించె హేమంతము
**హే**మాహేమీల హేతి హేరాళము కాగా హేతువులైనవి ప్రహేళికలు.

*****

# 40.

**కై**వారములు, కైచూపులు చేయుచు కైమోడ్చెను కైరవుడు
**ఖై**దులో పడ్డ ఖర్పరుడు తోటి ఖైదీలతో కైదవమాడెను
**గై**రికము తెచ్చి గేహి తన గేహినికి గైరేయమని పలికె
**చై**త్రసారధి చైత్రరథమున ఆగ చైతన్యముతో నిండె నా తోట

**జై**వాతృకుడు ఓషధులనిచ్చి జైత్రునికి కలిగించె జయము
**టై**ము మెషీనులో టైలరు ఎక్కితే పంక్చరయ్యింది టైరు
**డై**రీ వ్రాసినవాడు ఊరుకోక డైలీ భార్యకు చూపిస్తే విడాకులడిగింది.
**తై**లమర్ధన చేసాక తైరు అన్నము తిని తైర్థికుడు గుర్రుపెట్టె

**దై**వజ్ఞుడి కంచంలో దైవజ్ఞ పడుతుందని తెలుసా అతడికి
**ధై**ర్యమెక్కువై గాయకుడు ధైవతమాలపిస్తే ధైనుకలు కుమ్మినాయి
**నై**మిత్తిక ప్రళయంలో నైయాయికులతో పనిలేదు
**నై**ష్ఠికుడు నైవేద్యం పెడితే నల్లచీమలు తిన్నాయట

**పై**తృష్వసేయుడు పైకూటమి అడిగితే పైదలి పైన పడింది
**పై**రు మాటున పైసరం చేస్తే పైశాచ పెండ్లి పైసలా అయ్యింది.

*****

# 41.

**భై**రాగికి బైడాలము వచ్చి బైలుకెళ్తే బేదులైనట్లు
**భై**రవాసము తేరా బేవారసుగాడా అంటే బైసుక మీదున్నానన్నడు
**భై**రవుడి వాహనం భైక్షకులను కరిస్తే భైషజ్యం చెప్పుదెబ్బలే
**భై**రవి, భైరవుడు పాచికలాడిరి కాలమనే బల్లపైన

**మై**రేయము తాగి మైమరచిన మేనకాత్మజ ఇచ్చినదో మైవడి
**మై**దానమున మైకములో మైకోలు నిచ్చె మైథునమునకు
**మై**లపడిన నెలత మైలారును పూజించి మైలక్రోవి నూదె
**రై**తు అప్పులపాలై రైలు పట్టాలవేపు నడవ రక్షించె జోడెద్దులు

**ఊై**క ముడివీడ ఊగ అవఅవ లాడుచు అవ్వాడె అంకుబోతును
**లై**సెన్సులేదు నా వ్యాపారానికి, లైను సెన్సులేదు నీ వ్యాపకానికి అన్నదా లేమ
**వై**తరణి దాటడానికి సంతానం కావాలి వైదుష్యముతో పనిలేదు
**శై**లూషుడు శైవలిని దాటబోయి శైవాలమున కాలిడి జారిపడెను

**సై**తాను సైరంధ్రిని ఆవహిస్తే సైనికుల మీద పడెనా స్వైరిణి
**హై**న్యమంతా హైరాను పడడంలో ఉన్నది హైమములో కాదన్నదా జారిణి.

*****

# 42.

**కొ**డుకు బాగుండవలె కోడలు ముండమొయ్యవలెనంటె కుదుర్తుందా?
**గొ**డ్డువాడు గొడ్డుకు యేడిస్తే గొడారివాడు తోలుకు ఏడ్చినాడు
**చొ**క్కటమైన చొక్కాకు చిల్లుపెట్టి చొరవకత్తె సొమ్ము లాక్కున్నది
**జొ**త్తుపాప జొటజొట జొల్లు కార్చ తల్లి ఎత్తుకుని మూతి తుడిచె

**డొ**క్క బుర్రలన్ని డొంకలో పడి డొల్లుతున్నాయి గాలిధాటికి
**తొ**గకంటి విరహాన తొడువులు తొడవక తొగ చెలికాడిని తలచెను
**దొ**ర దొన్నెలో కల్లుతాగి దొర్లితే దొంగ దొద్దగొనె సొమ్ములెల్ల
**నొ**డికారి మాటల నొగులు చేయ నొసలు చిట్లించె మరో మాటకారి

**పొ**గరుబోతు పొగాకు నమిలి ఉమియ పొట్టకర్రతో కొట్టె పొలదిండి
**బొ**క్కసమునకు బొట్టెలు, బొక్కపెట్టగా బొడబొడ పోయె నాణెములు
**మొ**గులు ఉరుము మెరుపుల కురియ మొగసాల నిండా నీళ్లు నిండె
**రొ**య్యలు రొక్కానికి కొన్న మగడు రొల్లు చేసె కూరొండలేదని

**లొ**టతాటకత్తె లొడలొడలాడ లొట్టిపిట్ట మేతకై లొల్లిచేసింది దారిలో
**శొ**ంఠి సొగసు వంటలో, హొయలు హొరంగులు మెరుస్తాయి ప్రేమలో.

*****

# 43.

**కో**డలి కోడిగములు చూసి కోపిష్ఠి అత్త కోలతో కొట్టెను
**క్షో**ణిని క్షోభితమొనర్చిన కోపిష్ఠుల క్షయమొనర్చె క్షాభృత్తు
**ఖో**లకము కట్టిన ఖోడుడు ఖోలకము నెక్క కుట్టెను పుట్టచీమలు
**గో**టుకాడు గోడదూకి గోమయంలో పడితే గోటుకత్తె నవ్వింది

**ఘో**టకము నెక్కి ఘోషుడు ఘోష కేగ ఘోషించె ఘోణి
**చో**రుడు చోలముల దొంగిలించ చోదకుడు చోక్షించె చోద్యమున
**ఛో**టిక చిటికె కాలంలో ఛాయాపుత్రుని ఛత్రభంగము కావించె
**జో**వాళము లోని మంచెపై జోటి కప్పుకుని జోగినాడు రైతు

**టో**పి నెత్తినెట్టుకుని పటాటోపముతో టోలి వసూలు చేసె మోసకాడు
**ఠో**లా జనం ఠక్కురుడికి పూజసేసి ఠంగుఠంగున మ్రోగించిరి ఘంటికలు
**డో**లా డోలికలూగుచు డోలు మోగించుచు నాట్యమాడిరి జనులు
**ఢో**లము మ్రోగించి సన్నాయి పాడె, డోలాబ్దములతో పూజించిరి ఢుండిని

**తో**లు దాల్పుకు తోమాల సమర్పించి తోయజాక్షి తోటకెళ్లు
**దో**గ్ధ దోవతి కట్టి దోనెలో ఏరుదాటి దోసిలి పట్టి తాగె తెల్లకల్లు.

*****

# 44.

**ఘో**రణము నెక్కినా ఘోరణి మారని ధూర్తుడిపై ధూళి విసిరిరి ప్రజలు
**నో**ములెన్నో నోయగ పుట్టిన నొడికారికి నోరూరు మాటలెక్కువ
**పో**రు నష్టం పొందు లాభము, పోయినది వర, ఉండేది కత్తి
**బో**గం వలపూ బొగ్గు తెలుపూ లేదు, బోడి తలపై బొడ్డు మల్లెలాగవు

**భో**జుని వంటి రాజున్నప్పుడే భోగభాగ్యాలు కాళిదాసు లాంటి కవీ ఉంటారు
**మో**హము లేక మోదము లేదు, మొగుడు లేనిదానికి మంత్రసాని అక్కర్లేదు
**యో**గికి, రోగికి, భోగికి నిద్రలేదు, యోషారత్నపు యోచన వేరు
**రో**యి ఇవ్వకపోతే రేయి రానివ్వదు రోవెలది రోషమున

**లో**గుట్టు పెరుమాళ్ళకెరుక, లోన వికారము బైట శృంగారము
**వో**డకు వైకల్యము కలిగి ఓఢ్ర దేశము పోతే ఓష్ఠము కాలింది
**శో**షవచ్చి సోగ్గాడు శోకిస్తుంటే శోభనం సంగతడిగింది సోకులాడి
**షో**డశ కళాప్రపూర్ణుడనని షోకిల్లా అంటే షాకిచ్చెను శుండాలి

**సో**దెకత్తె సోది చెబుతుంటే సోద్దె పడింది సోమిదమ్మ
**హో**రుగాలి అహోరాత్రులు వీచగా హోడము మున్నీట మునిగె.

*****

# 45.

కౌగిలింపు కౌతుకముతో కోడిగీడు కౌశలముగ కోమలి వెంటపడె
క్షౌమము ధరించిన పడతి ఆ క్షుద్రునికి క్షౌరము చేసి పంపినది
గౌరుడి గౌరవము వెన్నెల బొంత, గౌడుడి గౌరవము కల్లు ముంత
చౌర్యముచే జారినది పరువు, జౌజవ్వన పారినది బరువు

డౌలు రీతుల డోలాయమానమై తౌర్యత్రికముల త్రోవ తౌలబడిరి
దౌత్యపు దౌరు తగ్గిన వెంటనే దౌర్జన్యమునకుదిగె దౌహిత్రుడు
ధౌరేయుడిగా ప్రవర్తించి ధృష్టుడు గతమును ధౌతము చేసినాడు
నౌకదండము విరిగి నౌక అలలపై అల్లల్లాడ నౌకర్లు వణికిరి

పౌర్ణమాసి నాడు పౌరోహితుడు పౌనఃపున్యముగా పురాణము చెప్పె
భౌరికుడి ఉద్యోగం సార్వభౌముడిచ్చె, భౌతికములను సముద్రుడిచ్చె
మౌక్తిక హారము మోహినికందము, మౌనము మౌనికి భూషణము
యౌవనము యౌగికములు కర్మఫలములు, రౌద్ర రౌరవములు పాప ఫలితాలు

లౌల్య లౌక్యములు లోకవ్యవహారాలు, శౌంత్య, శౌర్యములు మనోవిహారాలు
సౌరు సౌరభములు పూలు, పూబోడులకు, హౌసుకాడికి హౌదాలు

*****

# 46.

**క్ర**కచముతో వ్రణము కోయ ఆక్రందనము చేసె క్రమేలకము
**క్రా**లుగంటి క్రయ దాటుచు క్రందిల్ల చేసె కంకణ క్రాంతిని
**క్రిం**దా మీదా పడిన క్రించుడు క్రిముల పాలై క్రియ్యుడయ్యెను
**క్రీ**వాడలో క్రీడలాడుచు క్రీగడుపు నొప్పితో క్రిందపడె కిన్నెరసాని

**క్రు**ళ్లు పోతు క్రుమ్మిత్రే క్రుద్ధుడు క్రోధముతో కుళ్లబొడిచె
**క్రూ**రమృగాలను మట్టుబెట్టి క్రేళ్లురికె ఆయుధహస్తుడై క్రియావంతుడు
**క్రై**లు ధాన్యము కొలిచి క్రొత్తవాడికి పంపి క్రోలు కసవును పసుల కాపరికిచ్చె
**క్రౌం**చ పక్షి దుఃఖము కావ్యమైనది, క్లమథ క్లాంతి క్లీన్నమైనది

**క్లి**ష్ట సమయాన క్లేశములెక్కువై క్లేదముతో కాంతుడయ్యె భోగి
**క్లో**మమునకు వ్యాధి వచ్చి క్వాథము కలిగి కృశించె రోగి
**క్షు**త బాణము తగిలి క్ష్మాభృత్తు గాయపడి నేలకూలెను
**క్ష్విం**క కోతులు సరసమాడుచు క్ష్మాజములనెక్కి గోలచేసెను

**క్ష్వే**ళితము విని సింహము వచ్చెనని క్లేశము నొందిరి జనులు
**ఖ్యా**తి పొందిన ప్రఖ్యాత విలుకాడు సింగమును చంపి కీర్తి గడించె.

*****

# 47.

**గ్ర**చ్చకాయలు తెచ్చి గ్రధనము చేసి గ్రంధికుడికిచ్చె గ్రహీనుడు
**గ్రా**మసింహము గ్రాంధికములో మొరుగునా, గ్రామణి గ్రామ్యము పల్కునా?
**గ్రీ**ష్మతాపాన గ్రీవము నొచ్చ గ్రామీణుడు గ్రుటకలు మ్రింగె కల్లుముంత చూసి
**గ్రై**వేయకము తగిలించి గ్రొచ్చు నుంచి గొడ్డును ఒడ్డుకులాగె గోపాలుడు

**గ్ల**హములోడి గృహము తాకట్టుపెట్టె గ్లాస్నువు గతితప్పి గ్లానితో వేడె
**ఘ్రా**ణించి ఘృతమును చోరుడు గోడదూక వస్త్రము చ్యుతమై జారిపడే
**జ్ఞ**ప్తి కోల్పోయి జ్ఞాతి జ్ఞానము మరచి జ్యేష్ఠుడు జ్యావల్లిని మీటె జ్యానిచేయ
**జ్యో**త్స్న వెలుగులలో జ్యోతి రింగణములు మిలమిల తారలై జ్యోతులీనె

**జ్యౌ**త్స్నిలో జ్వరపీడితుడైన జెట్టి జృంభణము చేయుచు నిద్రపోయె
**జ్వా**లా జిహ్వుని ఆగ్రహాన జ్వలితమై కార్చిచ్చు కారడవిని కాల్చివేసె.
**త్యా**గి త్యజించు సంపదలను త్రాగుబోతు తగులబెట్టు ఆస్తులను
**త్ర**స్నువు త్రస్తరించ త్రాడు కానవచ్చె త్రాచులా త్రాసము వలన

**త్ర**యీతనువు కిరణములందు త్రసరేణువులు దీప్తించె త్రిసంధ్యలందు
**త్రి**దండికి త్రికంటకములు గుచ్చుకోగా త్రిమూర్తుల దలచి కెవ్వుమనెను

*****

# 48.

**త్రు**టిలో త్రుట్టెలు తెగి తటాకములో పడ త్రుస్సున లేచిపడి నీళ్లు
**త్రె**వ్వనగల పడతులు త్రుళ్లింతల త్రెళ్లిన త్రిమ్మరినవి తుమ్మెదలు
**త్రే**తాయుగంలో త్రేనిస్తే ద్వాపరంలో త్రోవ దొరికిందో త్రాతకు
**త్వ**ష్ట త్ర్యంబకుని పూజించి త్విషాంపతికి చెక్కె అంశువులను

**త్ర్యూ**షణము ఆరోగ్యానికి మంచిది, త్వక్కుకు దూషణము చెడ్డది
**ద్యా**వా పృధువులకు ద్యుమ్నము ద్యుమణి ద్యుతి ద్యోతితము
**ద్యూ**తము ముట్టిన ద్రవ్యనాశము, ద్రూణము కుట్టిన నొప్పి విశేషము
**ద్వా**ర్థితుడు ద్రోహము చేయ ద్విషత్తు చంపె నిద్రిస్తున్న దాయాదిని

**ద్వీ**పములో ద్వీపవతి పక్కన ద్వీపి వేటాడె ధేనువులను
**ద్వే**ష్టమద్వైధ విధానాన నిర్జించి ధ్యేయము సాధించె ధీరుడు
**ధ్వం**సిత ధ్వజినీ ధ్వజముల చూసి ధ్వాంతమున మునిగె భూపతి
**ధ్వాం**క్ష ధ్వానమును విని ధ్రువీకరించెను ధ్యాత ఆపద రాకను.

**న్య**గ్రోధ విత్తనమున మఱ్ఱిచెట్టు నూహించె నృపతి తర్కన్యాయమున
**న్యా**దము కొరకే కదా న్యాస విన్యాసములనెనొక న్యుబ్జుడు

*****

## 49.

**ప్ర**కృతి ప్రకోపించి ప్రచేతనుని ప్రచోదనం చేసి ప్రక్షాళించె భూమిని
**ప్ర**మద ప్రమిదల వెలిగించి ప్రదీప ప్రభల ప్రమోదము నొందె ప్రియునిగాంచి
**ప్రా**జ్ఞుడికి ప్రాప్తించును ప్రాపులు, ప్రాకామ్యములు ప్రాభృతములుగా
**ప్రి**యాంగనా ప్రాంగణమునందు ప్రియాళువు గీతిచే దోహదము నొందెను.

**ప్రే**యసి తన ప్రేంఖణ విశేషముల ప్రేమికుడిని చేసె ప్రేక్షణికుడిగా
**ప్రై**షముచే ప్రేష్యుడు ప్రొయ్యి దగ్గర ప్రోషించె ధాన్యపు ప్రోగును
**ప్రో**షిత భర్తృకయైన ప్రౌఢ ప్రౌఢిమతో ప్లవంగమమును పారద్రోలె
**ప్లో**షము చేసిన మొక్కజొన్నలను ఫ్సాతముగా భక్షించిరి బాటసారులు.

**బ్ర**హ్మచారి బ్రతిమలాడితే బోగము బోటి బోధించె రతి రహస్యాలు
**బ్రా**తిలో భామిని భాసిల్ల బ్రద్దలవారు అడ్డుపడిరి భ్రూకుంసునికి
**భ్ర**మరము భ్రమించె భ్రాంతితో రమణి భ్రూభృకుటిల సౌగంధమునకు
**మ్ర**బ్బుల చూసి మ్రానుద్రిమ్మరి మ్రుచ్చిలించుట మాని మ్రొగతిల్లె

**మ్లే**చ్ఛుడు వ్యంసకుడై వ్యాజ్యములతో వ్యాపాదము చేసె వ్యాళమువలె
**వ్యూ**హ వ్యుత్థాన వ్రాతవ్రోతముల శ్రాంతుడు శ్రితశ్రేణికి శ్రేయమొనర్చె.

*****

## 50.

**శ్చ్యో**తము శ్మశానమున ప్రవహించ శ్యామాకములు మొలిచె
**శ్రా**ద్ధదేవుని ఆశ్రయాన శ్రేణులు శ్రైష్ఠ్యము నొందిరి
**శ్రో**తలు గుమికూడ శ్రావ్యముగా పాడె శ్రోత్రియ శిష్టుడు
**శ్లా**ఘనీయము శ్లేష, శ్లేష్మము వంటిది శ్వవృత్తి జీవనం

**శ్వే**తవాహనుని చూసి శ్వేత గరుత్తు చేసెను శ్రేయస్స్తోత్రము
**స్తే**నుడొకడు స్తంభఘ్నము చేబట్టి పైరుకోసే అర్ధరాత్రము
**స్తో**కకము కూస్తున్నది స్తనంభయుడిలా సువర్ష క్షీరానికై
**స్థ**విదుడైన స్థపతి స్థలపద్మిని పక్కన శయనించిన విచిత్రము

**వ్యా**కృతి వ్యాఘాతముల వ్యాధితుడయ్యె వ్యాపక కవి వ్యాఘ్రము
**వ్యా** పృతుడు వ్యాలోలుడైతే వ్యావృతిగా వరించినది మహా వ్యాళము
**హ్రా**దిని సోయగపు మేని హొరంగుల హ్రీణము నొందెను వెలుగు
**శ్యో**చముతో తడిచె శ్మశ్రువు, శ్రమనుడి చెక్కిలిపై అశ్రువు

**స్వా**దు ధన్వుడు హింసించ స్వస్తిపలికె చదువుకు స్వాధ్యాయని
**శ్రు**త శ్రుతి శ్రేణి శ్రేయ శ్లీలములై శ్రేష్ఠముగా ప్రవహించె స్రోతస్విని

*****

# 2. ఛందో భాగము

# 1. కందము

అక్షరం బాతిన చోటున
లక్షణం బారగ నయనజలములను ప్రోయున్
శిక్షణం బొందిన శిష్యుడు
తక్షణం మొలిచిన వచనము తరువుగ దీర్చెన్

తరువుగ బెరిగిన వాక్యము
బరువుగ నుండని విధాన బహుఫల శోభన్
మరువని కావ్యపు రూపున
పరువము నిండిన పదముల పగిదిని బొందెన్

కవితల కన్యక నెన్నగ
కవితల లోలక పధాన కవి తన లోనన్
కవితల గూర్చెను కావ్యము
కవితల హారము కనుగొన కవితల కేళిన్

గంధనమై హృది చందన
గంధక మిశ్రిత సుగంధ గుంభనమయ్యెన్
గంధవహుని కరకమల
గంధ విమర్శల కవిమది గంధఫలయ్యెన్

*****

---

*కందము త్రిశర గణంబుల*
*నందముగా భజస నల ములటవడి మూటన్*
*బొందును నలజల నారిట*
*నొందుం దుద గురువు జగణముండదు బేసిన్*
*(గగ భ జ స న ల)*

## 2. ఆటవెలది

ఆటవెలది దెచ్చి అటకపై నుంచ
ఇంటి పడతి చూసి గెంటివేసె
ఆటుపోటులన్ని ఆనందమివ్వవు
ఇద్దరున్న యిల్లు ఇరుకు నేడు

తనువు నాది కాదు తనదని అనలేడు
నాది నీది కాదు నాస్తి అనును
అన్నమాట మీద అసలుండలేడట
ప్రాస కుదిరె కాని బాస కాదు

పాము పడగ నీడ పవ్వళించిన వాడు
పాప పుణ్య రాశి పద్దు చూచు
పాము చుట్టపైన నిదురెట్లు పట్టునో
పాల కడలి అలలు పెరుగు చుండ!

తప్పు ఒప్పులన్ని తవ్వకో రాదట
నేను అన్నమాట నేరమంట
తాను పలుకు మాట తామ్రశాసనమగు
నేడు రేపు కూడ నేల పడక!

*****

---

*ఇనగణ త్రయంబు నింద్ర ద్వయంబును*
*హంస పంచకంబు ఆటవెలది*

# 3. సీసము

సీసము వ్రాయగ శ్రీకారముం జుట్టి
          లేఖిని పట్టగ లేదు మనసు
దోనెపై కూర్చుని దోవతి బిగగట్టి
          దోమలు కుట్టెగాని దొర్లదు కల
కలల విభావరి కాస్త కలకలమై
          కాగితాన కలము కదలలేదు
అలలందు కదలాడు వ్యధల కథలను
          ఆర్తితో వ్రాయగ ఆశపోదు

కవికి తప్పదు కొన్నాళ్లు కలికి వెతలు
కావ్య భారము గొప్పది కన్య కన్న
అపుడు కవికి దొరికినట్టి అల్లుడెవరు
వెన్నుడాగ్రహమావేళ వేల్పు అగును

చెవుల సీసమోడ్చి ఛేదించి శీర్షము
          బొటన వేలునడిగి బొట్టు చెరిపి
ఊరి బైటకు నెట్టి ఊపిరార్పవెట్టి
          ఉదకమడిగితేనె ఉమ్మి మీద
చెరువు బావి గుడుల చెంతకు రాకని
          తవ్వి కట్టిన వారి దరిమి తరిమి
అంటరానితనము నంటగట్టి, అణచి
          ఆస్తి పాస్తులనన్ని ఆక్రమించి

మాయలెన్నొ చేసి మాటల దప్పించి
ఉన్న కొంప గూల్చి ఉసురు జంపి
వర్ణమాల యందు వరస చివరబెట్టి
మాది మాకు యివ్వ మీకు బాధ!

*****

---

*ఆరు ఇంద్రగణములు + రెండు సూర్యగణములు*
*చివర ఆటవెలది లేదా తేటగీతి*

# 4. తేటగీతి

తేటతెల్లముగ గురువు తెలుపు వేళ
గీత దాటుట ఎవరికీ గీటుకాదు
వేల్పు దానె దెలిపి నట్టి వేదవనము
జీవి జీవిక దిద్దెడి జీవ ధనము

తాటికల్లు తెచ్చేనిక తాగి తూలి
తేట పాటలు పాడుచు తేజినెక్కి
తావు దప్పగ తోపులో తూగి పడెను
తాగ వద్దంటె వినబోడు తాగుబోతు

కాళి కాలుడు పాచికలాడు పలక
పలకపైన చనును నట్టి పాపి జీవి
జీవియాత్రను నడిపించు జేత ఎవరు
ఎవరు దైవమొ కాదనొ ఎట్లు తెలిసె

కావ్య రచనను జేయంగ కాశి వెళ్లె
కాని అచ్చోట కనిపించె కాష్ఠరాశి
భస్మ గద్దెల మండుచు కట్టెలెన్నొ
భాష లేఖిని కరువయ్యె భావకవికి

*****

---

*సూర్యుడొక్కరుండు సురరాజు లిద్దరు*
*దినకర ద్వయంబు తేటగీతి*

# 5. తరువోజ

తరుణము చూసిన తరుణుడు తరలి
తర్జన భర్జనల తరుణి జేరె
తరుల మోర మెకము తరుముచు రాగ
తరళేక్షణ కంపిత వదన యయ్యె
తరువాయి కథనము తలపుకు వచ్చి,
తలకించె తరుణి తనుకంపనాన
తరువోజ వ్రాయు తమకాన కావ్య
తాపసి ప్రార్థించె తల్లి శారదను

చకచక చాగుచు చదువరి జాణ
చక్కగ పాడెను జావళి పాట,
టకటక శబ్దాల టక్కుల మారి
టాటోటు చేసెను టెక్కెము కింద,
నకనక బడుచును నాట్య మయూరి
నర్తన మాడెను నందన మందు
పకపక నవ్విరి పడతులు పట్టు
బట్టలు కట్టి పరవశము చెంద

కదనము కథనమే కదనము కాదు
కథనము కాచక కవనము రాదు
మదనము మథనమే మదనము కాదు
మథనము మాయక మిథునము రాదు
వదనము వ్యసనమే వదనము కాదు
వ్యసనము పోనిదే వసంతము రాదు
సదనము సబళమే సదనము కాదు
సబళము లేనిదే సమరము రాదు

*****

---

*మూడు ఇంద్ర, ఒక సూర్య+మూడు ఇంద్ర, ఒక సూర్య*
***3,5,7** గణముల మొదటి అక్షరమునకు యతి మైత్రి*

# 6. మహాక్కర

అక్కటికతో అమ్మలగన్న యమ్మ అక్కాళిందాసుంజూసి
అక్కరములన్న తడి జిహ్వా పైననె అక్షర మాగను లిఖించెనట
అక్కలివలె కవిత్వ జలధి పొంగె అక్కజ మొందిరి జనులందరును
అక్కలి తొలిగి అద్భుత కవన మహాక్కరలు పలికి కవివేడ్కతో

కంటి జోడుకూ కనుపాపకూ మధ్య కంటక కాలాన్ని నిలిపినావు
మింటి వెలుగుకూ నాకంటికీ మధ్య మంటను నింపుట న్యాయమహో
వింటి నారికి నాగుండెకూ మధ్య వింతల విలయాన్ని విసిరినావు
కొంటె కోణంగి వైహృది మదిమధ్య కొండను నిలిపి నవ్వితి వలేనే!

నిన్ను నిలదీసడుగుతాను బాధ్యత నీకు లేదాయని మాట్లాడవే
నన్ను రొచ్చులో పడవేసి తప్పుకున్నావుగా, నిస్సిగ్గుగా నీవు పో,
తన్ని పడవేసి కాళ్లపీటనువలె తన్మయంబిచ్చునేమొ నీకులే
మిన్ను మీదపడగ నీ పొగరణిగి మన్నులో కలుపును జాగ్రత్తరా!

కాలరేఖపై కలలన్ని కాల్చినే కాలిన కొవ్వొత్తి నైతినిలే
గాలి మోసుకుపోతున్నదాఖరి గాలపు గంధాన్ని కనులు మూసి
నీలి నింగిలోన నిరీక్షణలమబ్బు నీలానె నల్లటి చీకటిగా
తేలికైనది ఆత్మ తొలికిరణమై తేరులో తెరదాటితిని నేనిలా!

*****

---

***1 సూర్య, 5 ఇంద్ర, 1 చంద్ర***
***యతి:- 5వ గణము మొదటి అక్షరం***

# 7. మధ్యాక్కర

మధ్యాహ్న మవుతున్నచోట మద్యమేది మన అక్కరకు
మిథ్యావినోదవిందేల మధ్యందిన రవింబోలె
మధ్యాసవమతి బ్రియాన మధ్యమధ్యన మధించేయు
మధ్యాహ్న లహరులు మావి మద్యమే మాకక్కరగును

ఓయి మద్యేశ్వర! ఓయి ఓయి మధ్వాసవ శూర
ఓయి జూదశిఖామణోయి ఓయి సిగారుల వేగి
ఓయి జారిణికాంత ఓయి ఓయి దుష్కార్య సుధీర
ఓయి కలహకంఠ ఓయి ఓయి సోమరివైన శుంఠ

కణనిక్వణ విదేహ వాణి కణవిషగురు జృంభాణి
గణన కేళీ వినోద వేది గణనీయ శృంగార తేజి
ఋణదారుణ గ్రస్థ జీవ ఋతుగంధ మూలికా దీప
గుణ నిర్గుణ నిలయవాస, గణికేశ నీకు జోహారు!

ఇంతగా మమ్ముల నెట్టి చింతల బావుకుందేది
వింతగా మా నోరు కట్టి విందుల గుడిచిందేది
పొంతనే లేదు నీ పలుకు పొంగిన చోటున కంచు
సంతలో కుమ్మె జూదరిని సంతసానొక దున్నపోతు

*****

---

***2 ఇంద్ర, 1 సూర్య, 2 ఇంద్ర, 1 సూర్య***
***యతి:- నాలుగు లేదా అయిదవ గణము మొదటి అక్షరం***

# 8. మధురాక్కర

అలక చాలునిక ప్రియా అలలపై రాయీవేళ
కలత నిద్దుర నన్నిట కాల్చివేస్తున్నదోయీ
వలపు గాఢత తెలిసెను వలలోన చిక్కినానే
మలయ మారుత తెరలలో మనసు నావలా రావోయీ!

అతడు పిలిచినా రాడట అతకదు వ్యవహారంబు
గతము తెలిపినా వినడట గట్టి మాలోకంబులే
మతము పట్టని వాడని మనము ముందడుగేస్తేను
వ్రతము చెడెనని వీపును వ్రక్కలు చేయునేమొ!

వేడి తగ్గక మునుపేగ వేడితి శరణమును
వాడి  మాటలు కాకున్న వాడి చూపులు విసిరి
పాడి చక్కటి పాటలు పాతసంగతులు పల్కి
ఆడి కనులకింపారగ ఆగి గెల్చెదము గాక!

మనము మనమనమున మహా మనసరి యగునతడి
మనసును గెలువగ మ్రొక్కి మనసిజునికి మనము
మనన మర్మముల దెలిపి మన్నింపుమని బలికి
మన మనికితముల ద్రోలి మనువునొందెద మతనిన్!

*****

---

***1 సూర్య, 3 ఇంద్ర, 1 చంద్ర***
***యతి:- నాలుగవ గణం మొదటి అక్షరం***

# 9. అంతరాక్కర

రావె రాక్షసి నీవెరా వచ్చి నన్ను
తీవె వైచుట్ట మాలతీ మాధవంబు
నీవె నా ప్రాణ వాహినీ రూపంబుగ
పోవె పొమ్మన లేనుపో నా ప్రాణమ!

అంత మనసార కామితం బీడేరెను
అంతరార్థమయ్యె ననంతం బుగ నాడె
చింతలు పెరిగి రాగ చింతనలందేమొ
కొంత విశ్రాంతి కోరుకొంటిని నేనుగా!

ఊటబావిలో పూట పూటకు ఊరు
నీటి నంతయు తెచ్చినీ కిచ్చు ప్రేమ
తోట రాముడు వాడుతో డుండునీకున్
మేటి పెనిమిటి వాడు మేల్కొనవె చెలీ!

చెప్పుమో చెలి ప్రేమించె నతడు నిన్ను
కప్పు రంబుతో నిప్పుకనిక వలపు
ఒప్పుకున్నట్టి వాడితొ ఒరగలేదు
తప్పుకు తిరిగెడి వనిత తగవు రాదు.

*****

---

***1 సూర్య, 2 ఇంద్ర, 1 చంద్ర***
***యతి:- మూడవ గణం చివరి అక్షరం***

# 10. అల్పాక్కర

మిలమిల మెరిసెను మిన్నూ మన్ను
గలగల పారెను గంగాదేవి
జలజల లాడెను జాల్లో చేప
కిలకిల నవ్విరి కిన్నెరలే!

దుక్కి దున్నితే దుఃఖమంటూ
నక్కి రాసితి నల్పాక్కరన్
పక్కిలంజంపి పాపినైతి
చిక్కి పోతిని చివరికిట్లా!

రేయి మించెను రేపే నీకు
హోయి తగ్గి హాహాకారాలు
సోయి పోయిన సోకుగాడా
వేయి దుఃఖాలు వేచె నీకై

జారి పడ్డావు జాబిలింట్లో
కోరి తెచ్చావు కోకారైక
పోరి మెచ్చక పోయెనయ్యో
దారి పట్టావు దాచిమోమూ!

*****

---

***2** ఇంద్ర, **1** చంద్ర*
*యతి:- మూడవగణం మొదటి అక్షరం*

# 11. ద్విపద

తునికోల దుడ్డును తునుకలు జేసి
తనుమాడి నాదమ్మ తుములమ్ము లోన

తెగుదారి వచ్చింది తెగువతో నాడు
తెగలోని వారిని తెగరెచ్చ గొట్టె

తొట్టగిలబడినా తొగసూడు వోలె
తొట్టికట్టు వెనక తొగవిందు లాగ

దేవిడీ పక్కనే దేవర ద్విపద
దేవి దేవతలకు దేవితామొక్కె

కత్తి పట్టిందామె కదనాన మరల
కత్తళము చీల్చి కడుపుల కోసె

అడ్డు వచ్చిన వారి నడ్డంగ నరికి
అడ్డ కత్తి విసిరి అడ్డంకి తీసి

భర్తను కాపాడె భద్రము గాను
భర్గుని పూజించి భవ్య తానయ్యె

*****

---

***3 ఇంద్ర – 1 సూర్య***
***యతి:– 3వ గణం మొదటి అక్షరం***

## 12. ఉత్పలమాల

బాధలలోని తీపులను బాధ్యతగా గనినావు నీవహో
గాధలలోని తీపులను గాఢతగా నెరిగి క్రమాళితో
రాధకు తేల్చి చెప్పవలె రాగము తీవ్రముగాక మున్నెనా
బోధల నాలకించ తను బోధిత తాపము శాంతినొందగన్

ఉత్పల మాలల న్నియును ఉత్కర ఉత్కలికా ప్రభాసమై
ఉత్పలరేకలై మెరయ ఉత్పథమే సరి దారటం చుచున్
సత్పురుషేంద్రులు చనిరి ఉత్తర దిక్కుకు నుత్పతావళిన్
ఉత్పతి తోన్నతి కలుగ నుత్సవ సంతస కాంతులందునన్

త్రోవన వచ్చు వాడినిటు తోసి తరాజని పల్కి నీవెనా
మ్రోవికి వేణు వైతివని మోగితి వేలనె, యిప్పుడీతడున్
బ్రోవగ రాడని క్రుందుచు భోరున ఏడ్చిన భారమే గతిన్
ప్రోవదు, మన్మధాదులను పోరుకు తెచ్చిన రీతిగెల్వుమా!

కాంచితి నా మనోఫలక కాంతుల నాద వినోద గానమున్
కాంచితి నా మనోహరుడు కాంచనమైన విధాన కార్యమున్
కాంచితి నా మనోవెలుగు కాంతల మానస కాంక్షితమ్ముగన్
కాంచితి నా మనోహరుని కాండపటాలపు కాంతి వెల్గులన్

*****

---

*భ ర న భ భ ర వ; యతి:- 10వ అక్షరం*

# 13. చంపకమాల

ఎవడు ఖలుండు వైరసును తెచ్చి వినోదము జూచు ధూర్తుడే
యవురవురా, విదేశపు దయారహితంబగు కుట్ర కాదుగా
నివురును గప్పునిప్పుల మని ప్రకటించు విధాన మేది నీ
బావురు మనేడ్పు లెవ్వడికి బాగుల నివ్వవు నీవు చూడుమా

అదియు కరోనా వైరసు విషాణువు మూకలు దాడి చేయగా
నెదదయచచ్చి మమ్ములను నేమియు గాయక ముంచనిచ్చె, త
ప్పిదమ యినట్టి మందులును ఫీజులు రోగుల నిద్రనొయ్యగా
కదిలె తదీయ వాక్సినుల మంటకు మింటికి గూడ లక్ష్యమై

చకచకనంత నిచ్చిరిట సూదులు వచ్చిన వారి కందరున్
పకపక నవ్వ నాకు నెగబాకె కరోన చంపక భావమున్
బెకబెక మందు కుప్పలను బేగిన మింగి మాలగాచనస్
తుకతుక లాడు దేహమిట తుళ్లి పడే విధంబుగా మారెనే

సతతము రెక్కలాడ్చుచును సాధువుగా బతుకీడ్చు చుందురీ
సతమతమౌచు పేదలిట సాకులెకానని జీవయానమున్
మతమది కాదు మానసమమేయముగాగ విధి ప్రభావమున్
గతమతి గాఢచింతనల గానములో మునిగేను భారమై

*****

---

*న జ భ జ జ జ ర : 11వ అక్షయం యతి*

# 14. శార్దూలం

చూపింపం బనిలేదు నీ హితులకుం చూపించగానేమి సం
తాపంబ య్యెడిదేమి కట్టడము కాదొ, మట్టినీళ్లెక్కువై
లోపించు క్రమమందు కుంగి కడు కల్లోలంబు నొందే నిలా
శాపంబు లన మండుచుండనది సంతోషింపగా నేటికిన్!

దేహంబిందును జీర్ణబిందువుగనే దేదీప్యమానంబుగన్
దాహంబంచుచు దారివెంబడి చనుద్వారాఘటాదంబుచే
మోహంబించుక లేదను ప్రియుడి సమ్మోహాకృతింజూపగా
ఆహం వీరుడి హంసక హంసధుని కాహా ధ్వనించె మాకున్

నిర్దూలంబులు సంచరించువనిలో నిద్రాదు లే దిక్కుగా
నిర్దోషం బగు సత్యమొక్కటి చెలీ, నీ రూపురేఖాదులం
నిర్దుష్టంబుగ పల్కితి ప్రకటిత నీరాజనాలంతటన్
నిర్దోషిం బలుమార్లు శోధనలతో నిస్త్రింశముం జేయగా

ఎర్రెర్రెర్రటి జెండ మాది తమరే వేషాల తప్పించు కుం
చిర్రెత్త క్రమ పద్ధతిం విడిచి మా చెంపల్ పగల్గొట్టితీ
వెర్రెర్రె ర్రటెజండ మాదని యిట వ్రేలాడి వేటాడగన్
వెర్రెత్తి క్రకచాయు ధాళిని సగర్వాంధంబగు వ్యూహమున్

*****

---

*మ స జ స త త గ; 13వ అక్షరం యతి*

# 15. మత్తేభం

అది కానీ యొక మాటకారితనమా అశ్రు ప్రవాహాలుగా
నదినీరై కదిలేను నా మనసు నేనెగ్గించి సాదృశ్యమై
పదిలంగా పది దిక్కులా జనములు ప్రాకారము ల్దాకిరే
గదిలో భూతము గర్జించంగ పిరికి గ్రామసింహాలుగన్

ఒక శుండాలము పూలహారముల చెండొక్కొక్కటిందెచ్చి వే
రొక తండాకు గవేషణా ఫలముగా రాజైన వీరుంగని
ప్రకటించెందన ఎన్నికా ఫలితము ప్రాకామ్యమున్ తెల్పగా
నికరాలే తన పెన్నిధుల్లనుచు తానే రాజొకప్పుట్రొౌతుగా!

కుల సంఘంబులతో కథావళులతో నుద్రేకమూకంబుతో
కలలందే వినిపించు వాక్కులనుదిక్కుల్నందు దానంబుగా
శిలలం దక్కర శాసనాలుగను జేసిన్నాడవే నేర్పరీ
ఇలలో నేటిదినాల నీ గెలుపు కొన్నేళ్లైన నిల్చుంగదా?

ఎలుకా ఏమి పనిక్కడేనుగులు పోయే దారిలో నుండగా
చిలుకా పోయిటనుంచి డేగలను పెంజీకట్ల భూతావళిన్
పలుకే లేని తరూశిఖాగ్రముల రూపం మార్చకేవేచినన్
కులుకే ఆకలిహారమై మెరయ నీకుం భోజనంబే కదా!

*****

---

*స భ ర న మ య వ; 14వ అక్షరం – యతి*

# 16. తరళం

మనము డబ్బడిగింది వాడిని మారు మాటలు పేలితే
జనము తో కనిపించి కొంపను జూదగేహము కమ్మి యా
ధనము తో అతగాడి ఠీవిని ధారుణింబడవేసి, మా
వనములో నిలబెట్టెద న్నిరు వేపులం బరి రాళ్లుగా

తరుణి రాదని తానువచ్చెను తారకాది సమేత సుం
దరుడు చంద్రుడు తామసించిన తావునే విరియంగనో
తరళి తంబుగ తాళగించుచు తాళమాడుచు తాలకిం
వరుడి కివ్వగ తాగి తూగుట వన్నెవన్నెల గాయగా

గడియారంబిది చీని దేశపు గట్టినైపుణి తోను నే
నడిగే సీక్రెటు లెల్ల దాచునని విశేష విచారణా
నుడికారమ్ముల నుగ్గు దేల్చి 'మనీ'ను దారముగాను పో
బడి గావించనదే క్షణాన దబాలునం పగిలేద్చునో

మరుగే లేదిచటే విధాన విమర్శలాయని బల్కె నా
పరుగే ఆపగ రానిచోటున పాడికాదు పడాలనే
తరుగున్నాయనుచుం కునిందలు, తాటిపై నడయాడుచుం
తిరుగాడే పక్షు లా కవీశ్వరు తేటగీతి తరాళులే!

*****

---

*న భ ర స జ జ గ : 12వ అక్షరం – యతి*

# 17. తరలి

తానె తరలి వచ్చె నిటకు తారమెరుపు రువ్వగా
నేనె మరి చూసితిని ననేక సొగసు లివ్వగా
తేనె లొలుకు మాటలను తదేక ధునిగ పాడగా
దోనెగ మనసా పడవను దోషరహిత కానగా

కాదనకు సుమా అతడు షికారిల చిరుదీపమే
వాదనకు సరైనతడును వారిజముల మిత్రమే
వేదనల మనోవెతలను వేగముగను శాపమే
రోదనలుగ బాధలుగ పరోక్షముగ విషాదమే.

వీడొకడు మనాంగణమున వీరుడనని వాగుచున్
తోడొక వెధవాయిని తనతోపుగ నిల బెట్టగా
వాడొక పనిచేత నవని వాజి వణక సాగెనే
నేడొక వలమానము గల నేత రవుతు తీయగా!

పూటకు గతిలేని నటుడు పూనిక గల వాడుగా
పాటకు శృతి లేదనక నృపాలపురము వీడెగా
బాటకు జతరాననక విభావ ఝురుల పాడగా
మాటకు సరదా మెరుగుల మాయ పరచి నాడుగా!

*****

---

*భ స న జ న ర : **11**వ అక్షరం – యతి*

# 18. మాలిని

అసలు సిసలు మార్గాలక్కడా కానరావే
కొసరు బతుకు మారేకొద్దీ ఆశే నశించన్
బుసబుసలతో మాలో బుద్ధి పాపైన తీరే
లొసుకులగని మాగాలే తుఫానౌ భళారే!

కలల అలలపై లోకాలనేలేటివాడా
శిలల తలలపై కాసేపు నిద్రాపుకోరా
గలగల ధునితో నేగేను కన్నీటి ధారా
జలజల మనుచుండు జ్వాలనార్పంగ రారా!

సకలము గెలిచిందే సాహసంతో కదా నా
వికలపు మనసుం కావంగ తా వచ్చు నా, నే
తుకతుక మనుచుం చింతింప ఓదార్చు నా, లే
క కరకు విషముం డొక్కార బెట్టించి పోడా!

గుడివెనకన నాదే గుర్రమొ దెల్ప నీకే
దడి సరసన దాగుందా తగాదాల పోరీ
మడి మలుపున మాటే మాకు పాటయెనమ్మో
బడికి గుడికి మా మధ్యంగ గోడేల తల్లీ!

*****

---

*న న మ య య : 9వ అక్షరం – యతి*

# 19. మత్తకోకిల

మత్తుగా వన కోయిలా నను మాటలాడగ జేసెనో
చిత్తుగా తనకోడి నే మరి చిక్కుదీయగ పోతినో
కొత్త గాలికి కోక రైకలు కొద్దిగా కదిలేననో
మెత్తగా పలుకే దనుంగనె మొత్తి పోయెను లేమరో!

మాపు రమ్మని రేపురమ్మని మాడగొట్టుట పాడియే
కాపు రమ్మని గమ్ము నుండ, మకాము లేని బికారిగా
తాపు దన్నిన పోకనుండగ తావు దప్పిన వాడిగా
చూపుతున్న దయావిహీనపు చూడ్కులాపుము నెచ్చెలీ!

కోతులన్నియు తోటవాకిట కోటగుమ్మము నుండెనే
చేతులన్నియు చేతగాని విచేష్టలైనవి కోమలీ
నీతులన్నియు మాటరాకనె నీల్గు చుండెను నేడహో
నూతులన్నియు నెండిపోయెనె నూనె ముంతకు చిల్లులా

గోలగోలగ భోజనాలకు గోడ దూకిన పోకిరీ
చాలి చాలని వడ్డనంబులు చాలకేగద చాకిరీ
కూలి కూలని మేడలాగనె కూలిపోయెను బాల్యమూ
తూలి తూగుట చాలుకానిక, తూములో పడబోకుమా!

*****

---

*ర స జ జ భ ర : 11వ అక్షరం – యతి*

# 20. స్రగ్ధర

లావాదేవీలు కోరే లగనమున నిజాలే వచించు ప్రసాదా
నా వారెవ్వరు లేరే నని మనమున నానా విధాల ప్రతీక్షా
భావాలేమున్ననున్ చూపకు సులభ విలోభాల రీతిన్ అనేగా
ధావారాలే విభూతిదయ విధమున నీ దారికింతెచ్చె సాకీ!

కూటాలే కూలి తాటాకులు కదిలెను మా కూరికే రాదు జెండా
తూటాలే పేలినా మా తురగములు మరింతెగ్రనై నిల్చు దీవిన్
పోటాపోటీగ మీ సోపతుల నిట సురూపాలుగా నెంచగానే
వాటాలే కోరినీ యావను తెలిపిన బేవార్సుగాడా, నమస్తే

చావే రా నేను నా విచార నుదుటిన బీజాక్షరాలే సిరాతో
రావే నా మృత్యువా విరామము వలదు నీరాక నాకే విధంగా
తేలే కష్టాలు, చాలుతేనె పలుకులు నా తుట్టెపై కత్తిపెట్టే
పోవే నావేడి రక్తపు తళతళలు నీ పోకడే గుర్తుగాదే!

నిందిస్తావే ఘనాపనింద ములుకులానందమే గాద నీకున్
విందుభోగాల ముందు విగ్రహముల విధానంబు చెందు దీప్తిన్
మందోరాజా భవిష్యమానమనుచునే ఆనంద మానందమాయే
చిందించే గోలలో శుచీరుచులును నశించేను గాదా విహారీ!

*****

---

*మ ర భ న య య య : 1-8-15 అక్షరం - యతి*

# 21. మహా స్రగ్ధర

అతడే ఆ పిల్ల సైన్యం అఖిల విచిత్ర వేషాల మోసాలతోనే
అతడా భీభత్స బూచోళ్ల కధిపతి స్వయం పాలనాభావకోవా
లతడే చేసమ్ముతాడులే గుణగణాలనెల్లన్ స్వధీమాలకోటా
లతడి స్నేహార్ధ పోరలా పరువులేని జులాయి వాగ్గాయ లేగా!

యెవడే వాడంచు నా ప్రేయసి ననుదిట్టగా యాడ కోపాలబోయే
నవమానం బేగి తీర్థాన యెదురుకాగ, నే నూరుకున్నాను కానీ
భవదీయుడ ప్రేమకును బలిపశువైతి నా భాగ్యమే, ఆ విధానన్
పవమాన శ్రేష్ఠ పుత్రుం బిలిచెద నాతడే ప్రాణ సంధాత దాతౌ?

రమణీ నీకేల నాపై రయమున కోపమే రానిచో దూర సింధూ
రముగా నన్నేల హింసారథమున కూల్చి నా రాగమే నేల కాహా
రముగా నెంచేవు జీవారవములు జీరగా రాజిలో దాగి ఆధా
రమునే తెంపేవు నీహారముగను మారు నారాశి నేడేలనోగా!

మనిషీ మానాభిమానామ గణన మాకులా మీకు బంధాలు లేవా
మనికే మనోజ్ఞమైనా మరిచట మాయలే మీకు దీటైనతోడా
ధ్వనికే మూర్ఛిల్లు మీ గాథలు తెలిసే మరోదారిలో కానరాలే
దనిపోయే కాలమేమీది మరిక చాలు నీ దారినే పొమ్ము పోపో!

*****

---

*స త త న స ర ర గ : 1-9-16 అక్షరం - యతి*

# 22. ఇంద్రవజ్రము

రాకోయి రాకాసుధ రాశి నీకే
మాకోసదాభాసురమాల నిచ్చే
నీకేల నావేణువు నాకు చాలా
వాకాటు గా వాకృతి వాడి నిమ్మా

రేపేల పోనేల మరేమి కాదా
చూపేల యీవేళల చూర్ణమైనా
కోపాన రాబోకు, చకోరి చెంతం
తాపాలు పోగొట్టు వితాన మందున్

నాకేల నోయీ విట నాటకాలూ
నీకేల నాగోల వినాశ కారీ
పాకేటి పామైన నిపాత దారీ
రాకేమి నీవుంటె చిరాకు భేరీ

రాగాల తీరేదొ విరాగమైతే
భోగాల దేహమ్ము విభాగమైనా
రోగాల రోదించు విరోధి నీవే
బీగాలు భేదిల్ల విభూతి లేదే

*****

---

*త త జ గ గ : 8వ అక్షరం – యతి*

# 23. ఉపేంద్రవజ్రము

కలాపి జల్లేవు అకాల వర్షా
కులాలు నింట్లోన దుకూల మందే
కలాలు చేబట్టి రికాము లేకా
కలాయి పూస్తే కళ కావ్య మౌనా

సిపాయి కొంటేను రసీదు లేదా
సుపారి చెల్లేను ఉసూరుమన్నా
కపాల కుండేడి చికాకు నాకే
టపాల చేయించు ఘటాన నేడే!

పొలాల నుండేది కపోతరాజే
బిలాల దాగేది నిబీడ వాసే
హలాల లాగేది మహోన్నురైతే
కలాల రాసేది కవీశ్వ రావే!

తడార లేదేమి మతాల చిచ్చే
పొడారి పోయింది సపోట చెట్టే
బిడారు లన్నింట కబీరు పాటా
గుడార మందేమి నిగూఢచారీ!

*****

---

*జ త జ గ గ : 8వ అక్షరం – యతి*

# 24. మానిని

బానిస మానస బానిస మానస బానిస మానస బానిసలే
పూనిక కానక పూనగ కోరిక పూచిన వేడుక పూనికగా
మేనికి మానిక మేగని మౌనికి మౌనము గాచని మేలనిరో
జ్ఞానికి కావలె జ్ఞాతుల నెయ్యము జ్ఞాపక మందున జ్ఞానమహో!

వాడొక వీడొక వాడుక లేవను వాడి పదాలను వాడిరిలే
నాడొక నేడొక నాడిని కాదని నాటు నిజాలను నాటిరి పో
తాడొక తాళికి తాగిన తూగక తాళము వేయుచు తాగిరిగా
చూడొక జాడను చీటికి మాటికి చీపురు తోసిరి చీకటిలో!

దూకుడు దేనికి దూడకు మేతకు దూపతో పోతివి దూరముగా
పాకుడు పట్టిన పాతర పైననె పాదము మోపుచు పాకితినే
నాకము నుండియు నాగిని రావగ నాదము చేయుచు నాడితి వో
లోకము లోపల లోగిలి నందున లోభము చేయకు లోలుభుడా!

వంకర టింకర వందల మాటలు వంగి సలాములు వంపులతో
కంకర కింకర కంపర బాసల కందిన చెంపల కంచుకితో
సంకర సుంకర సంకట సంకటి సంబర సంశయ సంగతిలో
శంకర శృంఖల శంసన శంపల శంబర మందున శంఖిణివై

*****

---

*భ భ భ భ భ భ భ గ : 1-7-13-19 అక్షరం - యతి*

# 25. కవిరాజ విరాజితము

సకల చరాచర సాహసకేళి రసాల విశాల హసాలు గనో
నిఖిల నిశాచర నీలి గళాల వినీల విహార వినాశమనో
సఖుల సదాగమ సాహితులాదిగ సాగినపాటల సారమనో
లిఖిత కథాగమలేఖలనేక కలాప విధాలుగ లాగితినే!

మనకు మతాల సమాధులనేక సమాజ వృక్షాల తమాలములే
తనకు కులాల గతాదులనేక వితాన నిజాల వితీర్ణములే
మనిషి మనోగతమేల నిజాలను మాలగ నొప్పని మార్గములో
మనికి వినాశ సమాన విషాలను మింగును, నేర్వదు మాధురులన్

తమరి విలాసము తావులు తామెగతాళిగ చూసిన తాపసులున్
తమరి విహారపు తాళవృక్షాలలొ తాపము తీరక తాగినవే
తమరి వినోదపు తాలిక లే కద, తావి విలాసుడి తావరమే
తమరు తమందు గతాన్ని విదిల్చి సుతారముగా సుగతిన్ చనరే!

వినవలెనందరివాక్కులు వేడుక వేయి విధాలగు వీధులలో
కనవలెనందరి కాదను మాటలు, కాని చరించుము కొంత మనో
ధనముననంత విధానము కాగ, ప్రధానము నీకు సుధారసమే
ననగ తురంగ వినోద తరంగ మనోజ్ఞముగాగ తరించు సుమా!

*****

---

*న జ జ జ జ జ జ వ : 1-8-14-20 అక్షరం - యతి*

# 26. తోటకము

అతడే మనసేనకు నాయకుడా
మితమాతడి మాటల మాయలలో
జతగా నడి రేతిరి జావళినై
మత మేమి మనోగతమేమి సుమా

ఎవడే మనగాడిదకే సలహా
లువచించుచు వాడెటులాభపడే
ను, విధేయుడు కాడట నేడె, నినా
ద విధానము చేయగదే సఖియా

కనులా కథలాడు వికారములా
ధ్వనులా మెదలాడు నిదాఘములా
వినుమా తగుమాటల వాగులిలా
చనునో సువిధాలుగ చూడు సుమా

మన మాటలకే తన మాటలివే
తన కోసమె నీవటు తాలిమిచే
సిన గాని నిధానము సాకరమై
మనసే నిను కోరును మానికమై

*****

---

*స స స స : 9వ అక్షరం – యతి*

# 27. పంచ చామరము

జగాన, రాగమే నిశీధి జాములో నా
ప్రగాఢ సాగరాల ఘోషయే మదిన్ వే
ఋగాన రీతినం నివాళి నింపగా నే
దిగాలు నొందినంత, గాన దాహినై తిన్.

సభాముఖే సరస్వతే ప్రసాద హస్తే
విభావరీల విశ్వనాథ వీణపాణీ
ప్రభాతవేళలం ప్రమోద భారవేణీ
నభో విభాతమా విమోహ నాట్యతారా

బజారు వేషమే నిజాల బాటలోనా
సజావుగానే పోయిరాగ సాగిపోవా
సజీవ కల్పనే సరాగ మాడుచుండ
ప్రజావళే మరో బరాత మిచ్చెనీకున్

యిదేమి వింత నా వినోద వీవథాలే
విదేహ వేదనా వితీర్ణ వీజనాలై
సుదూర చేతనావృతేన సాహసాలై
మదీయ మానసావళిం ప్రమాణమౌగా!

*****

---

*జ ర జ ర జ గ : 10వ అక్షరం – యతి*

# 28. భుజంగ ప్రయాతము

భుజంగా నిజంగా విభూతే ప్రియంగా
నిజంగా భుజంగా మనీషే అనంగా
గజంమిధ్య కాదా సగం తేలకుండా
నైజంతేలినాకే మనోజ్ఞంబుగాదే

అనాయాసమే జీవనాదేశమంచున్
సునాయాసమైనా విశుద్ధంబు గానే
ధనాశే ప్రకోపించ ధర్మాన్ని వీడీ
వినాశాలపాలైతి వీవే బికారీ

తలో దారిపోయే సుతార్లెందరో నా
వలో నేర్పుగా రాగ వారాసి పొంగే
నులోలోపలే హోరు నాదాల ఘోషా
జలోత్పాతమే నౌకపై తాకె దేవా!

నిరాశేమిలేదే మనోహారిణీ నీ
వురాజీకి రావంచు, వేరే హుషారై
నరాణీ, విశాలాక్షి మానేస్తురాలే
వరాలిచ్చె నా ప్రేమ వర్షంబుగాగన్

*****

---

*య య య య : 8వ అక్షరం – యతి*

# 29. మంగళ మహాశ్రీ

సామెతలు సంధులును సామ్యపు సమాసములు సాదృశములెన్నొ మరికూర్చిం
గామిడి గవేషణలుగాథలును నీతులు నిగార నిగమమ్ములును నింపిం
ప్రేముడి పదాల వలపే ధనము గాపలికి పేదల కథాంశములు జొంపిం
కాముని శరాల నొలికే విరుల మాయలుగ కానగ నిదేమనగలేమే!

రాదిచట రాగమయి రాగములరాబడి ఖరారుగను లేదనుచుపోగా
లేదిచట లేగలకు లేత చిగురాకులవలే, రుచిగ నుండు పసిగాదం
బే, దినము లే నడుచు బేలగను మాకిట గబీలు మనుచుండును దివంబే
కాదిది మనోజ్ఞముగ కానపడదే విధముగాను యెవరేమనిన కానీ!

కూలెను కులాల రథ కూసములనే జనులు కూడికలు నేర్వరు సరేలే
వాలెను విలాసముల వాహినులు పేదల గవాక్షముల నీడనట నేడే
వాలిరి దళారులు సవాలక్షలుగా అనుభవాల వలలే విసిరి చూచిన్
గ్రోలిరి గళాసులనగోచరముగా శ్రమను గోతులును తీసిన విధంబై

కోవెల వనాన తనకో భవనముంగని చకోర నయనే చకితమౌగా
దీవెనలతోడ ఘనదీధితులే, వననదీజలములం వెలుగు జిమ్మే
భావన విభావరుల భారమున భాగ్యము శుభాల పలుక ప్రమదనవ్వే
తావున విలాసముల తారసపడే విధము తారలటుగా తరుణి జూచెన్.

*****

---

*భ జ స న భ జ స న గ గ : **1-9-17** అక్షరం - యతి*

# 30. వన మయూరము

పూనిక తొ నీవిపుడు పూనితివి బాగా
తూనికల మాటలుగ తూరుపు దినాలే
నేనిక వినేది చిననాటి పిలుపేగా
బానిసల మేల్కొలుపు బేషరతు గానే

రాజులు నిజానికి తరాజులట ఔనా
బూజులు నిజాముకు విభూతు లవలేదా
గాజులు పరాభవముగా పలుకుటేలా
మోజులు విరోధులకు మోహమునిడేనా

వీనుల విహారముగ వీధులలొ నేడే
కానుకల హారముల కావలి భటాది
శ్రేణులు కవాతులను చేయుచును నానా
ద్రోణులలొ నింపిరి మధూళికల నాహో!

చూపులకు నీవె బహు చూపరుడి లాగా
మూపురముతో నడుచు మూషికమువోలే
దాపున నిదానముగ దాగిబుస కొట్టే
పాపుల విధానమున పామనగ నీవే!

*****

---

*భ జ స న గ గ : 9వ అక్షరం యతి*

# 31. లయగ్రాహి

రాముడు జగాన ఒకడే మరియు సీతయు
మనోమయ సనాథునిగ రాముని గణించెన్
భీముడు యుగాని కొకడే ముదిత కోరగ
విలోమమున కీచకుని తాన్మడియజేసెన్
సోముడు విశాల గగనమ్ము నొకడే కురి
యు, సీమలను వెన్నెలల కామనల నింపున్
కాముడు విహార విధి గాముడొకడే శర
ములే మనసు దోచెడి వరమ్ముల కదల్చున్

అచ్చులును హల్లులును మచ్చులుగ వాక్యము
న విచ్చుకునగా కవిత మెచ్చుకొన లేదే
తచ్చులును హెచ్చులును వచ్చుటను భావము
ను చచ్చుపడ కుండగను గుచ్చుకొనరాదే
మచ్చులును చచ్చులును నెచ్చెలులు గాగను
తనిచ్చకములం దక్షర గుచ్ఛముల పోసే
చచ్చుచును వచ్చుటను ముచ్చట లతో గని
సముచ్ఛయములం కవిని ముచ్చికగ జేసే

*****

---

*భ జ స న భ జ స న భయ : **2-10-18-26** అక్షరం - యతి*

# 32. లయ విభాతి

మతము కులమేది మనోహితుని శరమే మనసు
ను తడిగను జేయనది గతమున గతమే
మితము గనునే నదిమోహితునిగ నిమేషమున
సతతముగ నా మదిన అతల కుతలమే
కుతకుతలుగా నుడుకంగతన మనమే క్షణము
న తలపులలో తడిచి పతనమగున నే
జతగ తనపై గల గాథతలను గవేషణము
గ తలచి నిదానముగ నతడి వలపులో.

పకపకల నీడలలో చకచకగ నేనడిచి
బెకబెకల కప్పల సరకు గొనకనె నే
నకనకల కాలుచునున్న కడుపున కూడు నిడి
లుక లుకల కాలువలు గడచి వనములో
టకటకల మోతల నాగకనె వినుచు వికల
పుకలకలమైన సకల కళల కలలో
రకరకములైన వికావిక నగవులే గనుచు
సకలముగ నా మనసు వికసితమవగా

*****

---

*న స స న స  న న స  న న న  గ : **2-11-20-29** అక్షరం - యతి*

## 33. లాటీవిటము

అది మా యల లేడి కదా మరి నీ వానాడేలా దానిని వెంటా
డ, దిగాలుగ చూచుచునే కదలాడే లోపుం ప్రాణాలు హరించే
వు, దివాకరు సాక్షిగ మారిచుడా వేళం గూలెంగాదను రామా
మదిలో  తన రావణరాజుకు మొక్కే, చావే కాటేయగ పామై

*(స స స స మ త య – యతి 13వ అక్షరం)*

## 34. మదరేఖ

రారా బానిస వేరా
లేరా మానస చోరా
పోరా కామపు ధీరా
తారా చంద్రవి హారా

*(గగ భ గగ)*

## 35. చిత్రపదము

కూడిక తీసివేతల్లో
వాడిన భాగహారాలే
నేడిక కానరా వేమో
తోడుగ రా గుణకారా

*(భ భ గ గ)*

## 36. మణిరంగము

గానమా చెలి గాథలు గానే
ప్రాణమా సఖి పాటల లోనే
దాన మావిడ దాగుడు మూతే
మౌనమా ప్రియ మోహమునందే

*(ర స స గ)*

## 37. మనోరమ

రుచుల వెంట పోరు మావలే
శుచులు యేల నంచు యోగులే
విచలితాలకుం విరాగులే
ప్రచురితాలకుంపరాకులే

*(న ర జ గ లేదా న ర వవ)*

## 38. హరిణి

గుణము గుడిచేటిదైతే గూట్లో గువ్వను మింగదా
రుణము గలచోట రూపం బే మార్చేసిన నేమగున్
రణము వలదోయి బాగా శోచించే తరుణానికిం
గణన లను పూర్తి చేసేసప్పుంజెల్లుగ చేయుమా!

*(న స య మ స వ – 12వ అక్షరం యతి)*

## 39. బంధురము

అపుడు కనుల జలములు జల జల జారంగ తలోదరి చూసినదే
రిపుల మనము నకల కలమధికమై రంగులు మారుట గాంచినదా
నపుడు శరములతి రయమున విసిరే నారిని వారణ చేసినదే
విపుల రచనములరకరకములుగా వాడగ రాలిరి ధూళిగనే

*(న న న న స భ భ భ గ – 16వ అక్షరం యతి)*

## 40. ఫలసదనము

పసిడి ధరలు తరుగు పడిన వని తానే
మిసిమి కొరకు తిరిగి మరల అలసిందా
కసి గ మరల నగల కలలు కనుటేలా
నసిగితివనవసరముగ మగబుద్ధీ!

*(న న న న  స గ – 10వ అక్షరం యతి)*

## 41. అశ్వగతి

దంచిన దాసికి బుక్కిన దే తన వంతు గదా
ముంచిన వాడిని మించి మేటి కి పండుగ గా
చించిన చీరలు చీకులు చింతలు దండుగగా
పంచిన సంపద మంచిగ పంటలు నిండు కదా

*(భ భ భ భ భ గ - 10వ అక్షరం యతి)*

## 42. ఇల

ఒక వింత కాదనవుగ పలుకు లహరీ
ఒక చింత లేదనవుగ కులుకు లలనా
ఒక చెంత రాననవుగ చిలుక పలుకే
ఒక సంతకేగెద వన అలక వలదే

*(స జ న న స - 8వ అక్షరం యతి)*

## 43. సుగంధి

కోరినాను నీదు పాట కోయిలా పదాలుగా
మారినావు లే మరేల మాటలాడనీవుగా
చేరినాను నీదు చెంత చేష్టలేమి లేవుగా
కూరినాను నాదు వింత కోరికా నివాళిగా

*(ర జ ర జ ర - 9వ అక్షరం యతి)*

## 44. ప్రహరణ కలిత

కనుగొన గగన కదనము కనగన్
రణ గొణ ధునులే రగలగ మనసున్
గణ గణ మనుచుం గణములు కదలన్
మనుగడ మలిగే మరణము మెదలెన్

*(నల స నల స - 8వ అక్షరము యతి)*

## 45. హరనర్తనము

విశ్వనాధ విశాలాకాశ విశేషాలే గని నేడునే
నిశ్వసించితి కావ్యారాధన చేసే బాలుడి రీతిగా
ఈశ్వరేచ్ఛగ నా భావాల నిరూపించే విధమైనదీ
న శ్వరంబులు కానీకయ్య, నభో వీధిం గల సత్కవీ

*(ర స త య భ ర – 9వ అక్షరం యతి)*

## 46. మేఘ విస్ఫూర్జితం

మనోమేఘాలంకార మహిత విరామాను సంభూత వేషా
లనే మేనుందాల్చేవు కపట యతీ, లావుగా మీన మేషా
లనే లెక్కించేవాడివి, కమలినీ లేఖ నీ కందలేదా,
మనోహారంగా ప్రేమ గుణలలితా మాధురుల్ శోభనందన్.

*(య మ న స ర ర గ – 13వ అక్షరం యతి)*

## 47. భూ తిలకం

గాలికి ఊగెడి శాఖలా పెనుగాలికిం కదలాడె నీ
గాలము లాగిన చేపలా తను గాయవేధన తోడ, పో
గాలము నీకును వచ్చుగాక, సృగాలముల్ నిను వేటలో
గాలికి వాసన బట్టియుం తిను గాకనంచు శపించెనే!

*(భ భ ర స జ జ గ – 12వ అక్షరం యతి)*

## 48. క్రౌంచ

ఆడిన ఆటల్లో గెలుపోటాలను సమముగ గని అలసిన వేడిన్
పాడిన పాటల్లో మురిపాలే పలికిన చరణము పలికిన వీడిన్
వీడిన రాగాలే ధునులైన వ్విధి పెదవుల లయ విలయముగాగన్
వాడిన మోముం జీరిన వాడే వనముల తిరిగెను వధువును తేగన్

*(భ మ స భ న న న య – 1-11-19 యతి అక్షరం)*

## 49. ఉత్సాహం

నీవు నేను మేము మనము నీడ నుండ హాయిగా
గావుకేక పెట్టి వాడు గాలివోలె వేడిగా
తోవ తప్పి తీర మందు తాకి నట్టి నౌకలా
కావు కావు మంచు వాడు కాకి లాగ అరచెనే!

---

*(7 సూర్యగణములు + గ)*
*(యతి 5వ గణం ప్రథమ అక్షరం)*

## 50. దండకం

శ్రీయంబు నీకుండు సౌఖ్యంబు మాకుండు
ప్రేమంబు మాకుండు మోహంబు నీకుండు
లోకంబు చింతించి శోకంబు భంజించి
కార్యంబు కాంక్షించి ధైర్యంబు దీపించి
శోభిల్లి భాసిల్లి రాగిల్లి రంజిల్లి
ప్రేమాను రాగాల శృంగార భావాల
కాంక్షాను బంధాల కామాది గంధాల
ఆనంద సందోహ రాజ్యాల నేలేరు గా!

---

*('త' గణం (లేదా స, న, గ లతో) ప్రారంభించి 'గ'తో ముగింపు.*
*పద్యమంతా 'త' గణములే)*

---

## గణములు

**సూర్య –** న (III), హ/గల (UI)
**ఇంద్ర –** నగ, నల, సల, భ, ర, త
**చంద్ర –** భల, భగ
తల, తగ
మల, రగ
నగల, నగగ, నలగ, నలల
సగల, సగగ, సలగ, సలల

I U U U I U I I I U
**య మా తా రా జ భా న స ల గం**

*****

# 3. చిత్ర కవిత్వము

# స్వర చిత్రము

**అ** అనగ ననగ కధల అదరక కదలక
కనగ మనల వలల కలల అలల
వనజ నడక కదన వదన ఘన గమన
లభయ భజన కలక లమన చనగ

**ఆ** మాకా సారా రాదా, నాకా ధారా
బాకా లాగా, రావా రామా, మాలా
కాకా చాలా వానా, బాలా రాకా,
మాయా మాటా, బాగా వాటా, పాటా

**ఇ** సిరికి విసిగి క్షితిని నిలిపితివి
విరిసి విడివిడి వినికిడి నిమించి
పిరికి నిడివి ని విడిచితివి పిండి
గిరికి విరివిడి ని విదిలించితివి

**ఇఈ** పిలిచితి చీలితి నిశిధిని
నిలిచితి నీ స్థితిని జిగిని నిబిడి విడితినీ
పిలిచితి బిగి తీర్చితి విధి
నిలిచితి నీవీ ధనిధికి నిరీక్షించితినీ

**ఉ** గురువులు గురుతుల్యు లు సురులు
తురుములు బుధులును ముదురులు తునుకులు నుతులున్
నురుచులు సుముఖులు సుఖులును
వురుములు కురులును బుధులును వురుకులు నురుగున్

**ఏ** కేసే లేదే నేడే
రేసే మేలే లేవే రేపే లేదే
మేసే చేదే నేనే
వేసే సేదే కేనే వేరే తేనే

**ఐ** నైనై జైజై వైవై
వైవై గైడై పైపై వైరై పైరై
సైనై ఫైనై తైతై
మైనై ఖైదై రైరై మైలై హైహై

*****

## ఏకాక్షర పాదము

నిన్ను నినుని నేను నూనెనై నానేను
మమ్ము మామ మేము మమ్మా మేమె
కాకి కేక కాకే కాకికి కాకూకూకై
పాప పిప్పి పాపి పాపె పూప

## సర్వ లఘువు

తగవులు తగదని మనమున
పగసెగ పదవులు వలదని పగటిన వణికి
భగభగ భుగభుగ పగపొగ
రగలగ వగపులు వదిలితి రణమున దిగితి.

## ఏకాక్షరి

లీలల లాలిలే లోలోల లలలి
లేలిల లాలలే లిల్లీల లల్లాలై

## పంచాక్షరి (న మ శ వ య)

మనమే శమమున శవమై
మనవశమై వివశనమున మశనము నావై
శనియై నాశనమై మన
ము, నమశ్శివాయన, మనము మనమై నామే

*****

# శబ్ద చిత్ర మిశ్రమం
## (సరిగమపదని నిదపమగరిస)

**స**రసపు సన్యాసి మనసా సంతపాక తొత్తుకు వర**స**
**రి**రంసువుకు రిపువుగా రిరక్షువు రాగా రింఛోళి రింఖించి**రి**
**గ**చ్చపొదల్లో గంధకము వేసి గంజాయి పిలుచునా గంధము**గ**
**మ**న్మథుడే మంచములోనున్నా మాయలాడిది దొంగప్రే**మ**
**ప**డగ మీది పదచిహ్నాలు పరమాత్మవన్నది పడగ పా**ప**
**ద**ద్దడాలు దద్దరిల్ల దయ్యాల కొంపలో దాగితివి గ**ద**
**ని**ఖిల నిగమాగమ నిగళముల నివ్వటిల్లె వనాన ఆమ**ని**

**ని**లువు గొలువు చేసి చేసి నిస్పత్తువలో నిద్రించె నితంబి**ని**
**ద**ర్పకుడు పంచబాణములను దబదబ పారేసి దాగెగ**ద**
**ప**ల్లవులు మూగవోగ ఎండలో పడతులకయ్యేను దూ**ప**
**మ**టమట లాడుచు మంటలు మింటికెగసిన అగ్నిగరి**మ**
**గ**గన పథమందు గంధర్వుల గగ్గోలు లే నలుదిశలు**గ**
**రి**క్థము లేనిదే రమణి రానివ్వదు రిరంసువును తన దా**రి**
**స**రసి జాక్షి సరసులో సరసమాడ సాగినది సోగ్గాడి దె**స**

*****

## పన్నెండు నెలలు

**జన**ములు **వరి** తిని మరి కాఫి త్రాగి
హే **బ్ర**ద రనుచును హేళి సల్పి
ఘనముగ ను **వరి**ష్ఠ గణముల నే**మార్చి**
**ఏ**దీ **ప్రి** యా**లు**వో తెల్పమన్న
వనిలో **మే**కల వలె **జూ** చూచు**ను**త
రా**జులై ఆగ**క రొ**ష్టు** చేసి
రనగను, కా**సె**, ఫెళ ఫెళా రవమున
పెటపెట**ప్టెంబ**యి పే**రు**కూల
అచట **అక్టో**పసులకే దిగం**బరు** లాడ
చా**న వం**శపు కీర్తులే చాల **బరు**వు,
పా**డిశంబరు** పాలయ్యె పాత బతుకు
సంబరములిక చాలులే సంత తొత్తు

## ఏడు వారములు

తేట గీతిలో **ఆది**మ తేనె లూర
**సోమ**రసము **మంగళ** శోభ కాగ
వి**బుధ** గోష్ఠుల **గురు**వులు విధులు దెల్ప
**శుక్ర** దశలోన **శని** యిట శుద్ధి చెందె.

*****

# పన్నెండు రాశులు

మేక ఎద్దు జంట మేలైన బాల్యము
పీత సింహి కన్య పిలుచు యువత
త్రాసు తేలు విల్లు తారాడు జీవితం
మకరి కడవ చేప ముసురు చావు

త్రాసు, విల్లు, కడవ, ప్రాణంబు లేనివి
మేక, ఎద్దు, సింహములకు కాళ్లు
కన్య మిధునములకు కావాలి సహనంబు
తేలు పీత చేప మకరి దోవ

తులకు తూనిక రాళ్లు, విల్లుకు బాణాలు, కడవలో నీళ్లు
మేక, ఎద్దు, సింహాలకు మేలైన భార్యలు, పిల్లలు;
సంతాన ముంటె కన్య కాదు, మిధునానికి అడ్డులేదు
తేలు కంటుంది పిల్లల్ని, పీత-చేప-మొసలి పెట్టు గుడ్లు

*****

# అరవై తెలుగు సంవత్సరములు

**ప్రభవ**మది సకల ప్రజలకు ప్రోది
**విభవ**మని యెను సంవేదనా వేది
**శుక్ల**మగు నిటనే శుభముల రాత్రి
ఈ **ప్రమోదూత** యీప్సితమివ్వ
ఈ **ప్రజోత్పత్తి**లో నీకీవి కలుగు
**అంగీరస**మనగ అంగణమది
**శ్రీముఖ**మునకే శీఘ్రపు భాష
భావనా వల్లరి **భవ** నమ్ముకాగ
**యువ**శక్తి మేలుకో యుగములే నీవి
**ధాత** విధాతలు ధారమ్ము లైరి
**ఈశ్వర** సన్నిధి ఇక నీకు దొరకు
**బహు ధాన్య** సంపద బహుళమైనపుడు
**ప్రమాది** దెసచూడ పట్టింపు వలదు
**విక్రమ** విజయాలు వినగనే లేద
**వృష**భాసులందరు వృత్తులు చెరచ
**చిత్రభాను**డి రేఖ చిదుమంగ వెలుగు
నీ **స్వభాను** గుణంబు నీదియె గాన
**తారణ** తోడుగా తరలగ వలయు
**పార్థివ** దేహము పాడునో పాట
**వ్యయ**మై పోయెను వ్యాధియు ముదిరి
**సర్వజిత్తు**లలోన సర్వంబు ఓడి
**సర్వధారి** కలవ సరసంబులాడి
నీ **విరోధి**కి నీవె నీసోకు తెలిపి
**వికృతి**ని విడిచి నీ వెటుల పోగలవు

**ఖర**ముల నెక్కిన ఖ్యాతిని పొంది
**నందన** నందమానందము నంది
**విజయ**ము నీదెగా వీడుకో లిచ్చి
**జయ**ములు తేవగా జాడనే కోరు
**మన్మథ** బాణము మదిలోన దూయ
**దుర్ముఖి** నినుగోరి దూకెను జలధి
**హేవిళంబి**కి నీవు హేమము దెచ్చి
ఈ **విళంబి**కి లక్ష ఈరికలిచ్చి
ఆ **వికారి**కి కోటి ఆపములనుచు
**శార్వరి**కిమ్ము నా శాబకములను
**ప్లవ**ములన్ని విప్లవములు తేగ
**శుభకృత్తు**లనగానె శుభములు గాను
**శోభ కృత్తు**లతోటి శోభలే గలుగ
**క్రోధి** నామానికే క్రోసులు తొలిగి
**విశ్వావసు**డుగానె విశ్వపు వేది
ఈ **పరాభవ**మేను ఈలలు వేయ
ఆ **ప్లవంగి**కినినీ ఆటలు నేర్పి
**కీలక** సమయాన కీడుల నార్పి
**సౌమ్య**ముగా నీవు సౌరుల నంది
**సాధారణ**ముగానె సాధ్యమై నీకు
తనకు **విరోధికృత్తు** తగలగానె
ఈ **పరీధావి**లో ఈడు జోడుగను
ఆ **ప్రమాదీ**చలో ఆటపాటలుగ
**ఆనంద**మానందమాయెను కాద
**రాక్షస** సంహార రావయ్య వేగ
**నల**రాయబారము నాకునూ కలదు

**పింగళ**రూపము పిండెను గుణము

**కాళ యుక్తి** కలిగి కాటునే వేయ

నేటి **సిద్ధార్థి** అతడామె నడిగె

**రౌద్రి**యై బాలిక రౌతును తీసి

**దుర్మతి** మీదనె దుముకుతూ విసిరె

**దుందుభి** మోగగా దుండగీడతడు

**రుధిరోద్గారి**చే రోషమొందేను

**రక్తాక్షి**గా మారి రచ్చను చేయ

**క్రోధన**మున దేవి కోలలు దీసి

**అక్షయ**ముగా వాడి అంతును జూసె

*****

# పన్నెండు తెలుగు నెలలు

చైతన్యపూరిత చైత్ర మాసములో
చైత్ర సారధితో చైత్రరథము
వైతాళి కులపాట వైభవమై మోగ
వైశాఖము తిరిగె వైశికముగ
జ్యేష్ఠుడైన కొడుకు జ్యేష్ఠము గాంచగ
జ్యేష్ఠుల నడిగెను జ్యేష్ఠి కొరకు
ఆసేదము లచట ఆహికములు కాగ
ఆషాఢ మాసాన అల్లు డదిరె
శ్రాణతెచ్చిన శ్రాంతుడు శ్రావణాన
బేద భావములేనట్టి భాద్రపదము
ఆశ లందించు చందమై ఆశ్వయుజము
కాల చక్రపు కాకలి కార్తికముగ

మార్గములన్నియు మాధ్వి పరిమళాల
మానస మూగిన మార్గశిరము
పుత్తడి రంగుల పుత్తళికలు జూసి
పుత్రిక పొంగెను పుష్య పౌష్య
మాగాణి పొలములు మాంజిష్ఠ వెలుగుల
మాఘ్య విరులతో మాఘ మురిసె
ఫాలనే త్రుంగని ఫాణిత ము బ్రుక్కి
ఫాంటము ద్రావెడి ఫాల్గుణమున
ద్వాదశమగు నెలలు దార బందములుగ
దారిలోన మరల దామె వచ్చి
దాపురములగుచును దాయములందించి
ధాత్రిగతుకు లందు ధిషణ నిచ్చు

*****

# పదిహేను తిధులు

పాటీర పాటీర పాటీర ములపైన
**పాడ్యమి** మేఘాలు పాదుకొనగ
పాటిత ముంగను పాటినేలల జీల్చి
విధివిధానమునే **విదియ** నాడు
పాటు మానిసి కష్టపడుచును పడుచుతో
తరవాణి నడుగు **తదియ** నేడు
పాటల గంధికి ప్రాణము నిచ్చెడి
చక్కని స్వరాల **చవితి** చూడు
పాట పాకాన్న **పంచమి** సాటిగాగ
షట్పదములేను **షష్ఠి**గా నిలుచు నట్టి
సాటిలేనిది **సప్తమి** సరణి యగును
ఆశ కలిగించు **అష్టమి** అదియు నేడె

నాగరికతనే నాగస్వరముగా
నాటకమాడిరి **నవమి** నాడు
దిశలన్ని తిరిగినా దశ మారకనే
**దశమి** రోజున వచ్చె దేశ వాసి
ఏకాంతమునతడు ఏమి మాట్లాడడు
కాని **ఏకాదశి** కాల మడుగు
ద్వారము నందేల దాగుడు మూతలు–
**ద్వాదశి** నాడైన దాగరావ
దారియా**త్రయో దశి**గాన దివ్యమైన
నా **చతుర్దశి** నాకును నేడు మేలు
నిం**డ మూవాస్య** నింగిలో నీవు రాగ
చారు **పౌర్ణమి** నాడుగ చందమామ

*****

# ఇరవయ్యేడు నక్షత్రాలు

## మంజరీ ద్విపద

ప్రయాణ తారకా ప్రమాదకారి
**అశ్వని** నామకాలా చూచు నామె (లా చె చూ చు)
కష్టాల దీపికా కనిపించు జ్ఞాని
లీలలె లోగిలి లిబ్బిల **భరణి** (లీ లు వె లా)
**కృత్తిక** మంటల ఉద్వేగ రాశి
ఆడగొౖరియలగ్ని ఆఈఎఐఉ (ఆ ఈ ఉ ఎ)
అందాల రథమున చంద్రుడి నాగు
**రోహిణి** కొరకే ఓబవ వీవు (ఓ వ వీ వు)
నాగిని **మృగశిర** అన్వేషి రూపు
కాకివె వాయువొ కాదన లేము (కా కి వె వొ)
కన్నీటి బిందువే కాదాడు కుక్క
దుఃఖము **ఆరుద్ర** దుంఘుకు ఛంగ (కు ఘ ఛ ంగ)
హోహీల కొరకె అమ్ముల పొది
పునరుజ్జీవము **పునర్వసు** కాగ (హో హి కె కొ)
చక్రాల గుర్తులో చిక్కింది గొౖరె
**పుష్యమి** నమ్మకం ఊహూహె హొడ (హుహెహొడ)
పాము చుట్టల్లోన పాకెడు తార
వంచన **ఆశ్లేష** వాడేడి డూడి (డీ డు డె డొ)
గద్దెపై **మఖ**లో కూర్చుండెనెలుక
నాయకుల మహో మామేము మీము (మా మీ ము మె)
**పుబ్బ**లో పుట్టింది పూల ఉయ్యాల
స్వేచ్ఛగా నీటిపై ఏటేటి మోట (మొ టా టీ టు)
టూపీల పాపులు తూగుటుయ్యాల
**ఉత్తరఫల్గుణి** హృదయమే దాత (టో పా పీ పు)

**హస్త** రేఖల్లోన హస్తిపు షణర
పాదహస్తమందు పాడిచ్చు గేదె (పు ష ణ ర)

ఆణి ముత్యాలుగ అవకాశములు
**చిత్త**మై కళలన్ని చిరాపె పోరి (పె పో రా రి)

ఖడ్గము పారురె కలలన్ని రోత
**స్వాతి** చినుకులే స్వాదన మహిషి (రు రె రో త)

తీతువు తౌనతే తోరణ వ్యాఘ్రు
గుడి **విశాఖ**ములో కుమ్మరి సారె (తీ తు తౌ తె)

విజయ తోరణమున వెలసె కుందేలు
**అనురాధ** ప్రేమ నానీను నేనె (నా నీ ను నె)

తాటంక ఛత్రాల తాదుప్పి రాగ
యాయీయు కష్టాల నొప్పెడి జ్యేష్ఠ (నొ యా యీ యు)

మూల విరాట్టుగా **మూల**న వేరు
భావము తెలిసిన భాభియె యోష (భా భి యొ యె)

ఏనుగు దంతాల గెలుపుల మంత్రి
**పూర్వ ఆషాఢ**ము భుధఫా ధమ్ము (భు ధ ఫ ధ)

దంతపు ఫలకాల దంభేభొ జాజి
**ఉత్తరాషాఢ**గా ముల్లోక తార (భె భొ జా జి)

పదముద్రలు చెవులు పదిలపు బోధ
**శ్రావణము** తెలివి శ్రాంతజు ఖోఖె (ఖీ జు ఖొ ఖె)

వేణువు ఢంకాల వేడుక సింహి
భాగ్యమ్ము లగాగి బాగు **ధనిష్ఠ** (గా గి గు గె)

**శతభిష**లు పెట్టె శస్త్ర భిషక్కు
గోసాయి ఆసీసు గోడపై ముసుగు (గొ సా సి సు)

రెండు ముఖాలతో రెచ్చెల వాడు
**పూర్వభాద్ర**పదాన పూసెదా సోది (సె సొ దా ది)

నీటి పాము కవల నిధుల త్రాత
**ఉత్తర భాద్రము** యుద్ధపు తార (దు థ ఝ త్ర)

చేపల జంటగ చీదెను దోచ
ప్రేమతో దయగా **రేవతి** నిలిచె (దె దొ చ చి)

**అభిజిత్** తారది మకరపు రాశి
అపజయ మెరుగని అద్భుత నేత్రి

అన్ని తారల జూసి అచ్చెరువొంద
చుక్కల చూపులో చిక్కులు తొలగు.

(బ్రాకెట్లలో ఉన్న అక్షరాలతో నక్షత్రమును బట్టి పేరు పెట్టుట ఆచారము)

*****

# దోహద క్రియలు

తరుగుల్మ లతలను తత్కాల వేళల
దోహద మివ్వగా దొరలు పూత
పాదతాడనముతో పుష్పించు నాశోక
మద్యము మ్మిన్నపుడు వకుళ పూచు
నెలత కరస్పర్శనే నోటి గాలితో
మామిడి తరువుకు మాంచి కాపు
సుదతి నవ్వుల వాన సురపొన్నకే పూలు
తిలకము పూచును తరుణి చూడు

కొండ గోగుకు కావలె కొత్త పాట
కురవకపు పూతదుగునుగ కౌగిలింత
పొగడగాను చంపకమేగ, పాట మొరటి
సింధు వారముకు శ్వాస సిద్ధ ఫలము

*(పాదహత్యాత్ అశోకో, వదన మదిరియా కేసరః
పాణి స్పర్శచ్ఛతో వీక్షా హసాభ్యాం, తిలక తరున మేరు
ప్రియాలశ్చగత్యా సంలాపాత కర్ణికారః కురవక తరుల్
ఆలింగనాత్, సింధువారః శ్వాసాః స్త్రీణాం
వికాసం విరధతి మదరాగేన చంపశ్చ శాఖి*
**-డిండిముదు - అలంకార చూడామణి)**

*****

# కల కాలం

మాయ దేవి కలలో మత్తేభమునుజూడ
గుర్తు దొరికె ననిరి గౌతమునిది
పీడ కలలు యశోధరన్ పిలుచు వేళ
అడవి కేగ నతండయ్యె ఆది బుద్ధ

నింగి నేల మధ్య నిచ్చెన వేసిరి
దేవదూతలచట దైవలీల
కిందపైకి తిరగ కాంచెను జాకోబు
బాగ నిద్రపట్ట బేతెలయ్యె

ఏడు ఒక్క గోవు లేడు గోవుల తినె
ఏడు మక్క లేడు కంకుల తినె
ఏడు ఏళ్ల పంట ఏడేళ్ల కరువుగా
చెప్ప ఫారొ మెచ్చె జోసెఫూను

కనుగొన్నాడుగా కేకూలె ఆనాడు
బెంజీను రింగును భేషుగానె
కీర్తిప్రతిష్ఠల కీలక పట్టిక
మూలకాల వరుస మెండెలీఫు
కలలో కానగ కుబ్లయిఖానిల్లు
కవితగా వ్రాసె కాలరిడ్జి
కుట్టుమిషనుకుండేటి సూదికి బొక్క
యీ హౌవె చూసెను యీటె చివర

కలల హెచ్చరికలు కానరె సీజరు
హిట్లరు డానియే లబ్రహాము
లింక నుత్రిజటలు నెపోలియనులును
ఎన్ని కలల కలలు ఎన్న తరమె

స్వప్న జీవి సుఖము స్వయం వరముగాద
క్షణిక మైన జీవిక క్షామబాధ
యముడు రానె వచ్చె యాక్షణ మందున
భ్రాంతులన్ని పోగ భార రహిత

కలలన్ని చెదరిన కాలమే నేడిది
కలవరమ్ము మిగిలె కలత లోన
కలల మోయుపడవ కనులపై నూగగా
కడలి కోపానది కమిలిపోయె
కాలచక్రాననే కాలుచు నేనుండ
కాల సర్పము వచ్చి కాటువేసె
కూలిపోయెనుగదా కలల హర్మ్యములే
కాలిపోయినదేకాకి బతుకు

కులము గుణము ఓర్పు కూడు పెట్టవుగా
కూలె కలల పోగై కూలి బతుకు
కలము కూలిపోయె కధనము కుదరక
కాలు కాలి కవికి కలలు చెదిరె

కలల నమ్ముకొనెడి కాలాన బేహారి
తలల దీయు వాడె తానె నేత
అలల నడిపె పడవ అల్లక ల్లోలమై
శిలల దగిలి పగిలి శిధిలమయ్యె!

జాగు విశ్వనరుడి జాగ్రదావస్థగా
జోగు నంత మనసు జోల స్వప్నావస్థ
గాఢ నిద్రలోన గాంచును ప్రాజ్ఞుడై
నీదు తురీయావస్థయు నిశను కలుగు

*****

# సెల్లుఫోను

హూత్, రియస్, బెల్లుల హృద్యమ జిజ్ఞాస
దూర శ్రవణయంత్రంబు గాగ
బొర్స్యూలు, ముచ్చి, గ్రే, బహు పరిశోధనల్
విస్తృతమై నాట విలువ నొంద
అందెను పేటెంటు గ్రాహము బెల్లుకు
ఫోనుల ఎక్స్చేంజి పుస్కసుదిగ
బ్లోవరు, హారను బొద్దుగ ఫోనులు
కాలక్రమేణాన కాసులు కురియ

సెల్లు మొబైలు పాకెట్టు సేవలాయె
కుండ లమ్ముల బుట్టెను కర్ణమిపుడు
కాలుడైనా ఆగాలిక కాలు చేసి
ఫోను లేకుండ మానిసి బతక లేడు.

ఐదు జీలొచ్చి వైఫైల ఫైరులింక
చెవులు కళ్లకు గంతలై చేయ మాయ
చదువు లానులైను కదా చిన్ని పుత్ర
గతుకు బతుకే దినదిన గండమాయె

అమ్మ అనడేమో కాని హాలో అనును
వివిధ రింగుటోనులతోడ విసుగు పుట్టు
పనులు చేయుట మానేసి పలుకు చుండు
ఫోను కనుగొన్నవాడిని పొడవ బుద్ధి

*****

# రేడియో-మార్కొని

నిస్తంత్రి, విధాన నియమిత పరిధిలో
విద్యుదయస్కాంత విజయగాథ
ఆ హెర్జ్ మాక్సువెల్లు లాడ్జి బోసుల కృషి
ఫెస్సెనుడన్ తొలిపలుకు పలికె
మంచి జరిగెనేమొ మనిషికీ రేడియో
తెచ్చెనా చిక్కులు తెలియరాదు
మాటల మార్కొని మరణించె రోములో
గుండెచప్పుడు నాపె గుండెపోటు

ఓడ టైటానిక్కు మునగ వార్త పంపి
మృత్యు విహారము నాపెను మాటపెట్టె
-"మంచిదే రేడియో కాని మనిషి కాదు"-
ననుచు నవ్వెనా మార్కొని నవ్వి మరల

వాణి ఆకాశ వాణిగా వాసి కెక్కె
పెట్టె నిండుగ తెచ్చెను పాటలెన్నొ
సంక్షిప్త శబ్ద చిత్రాల సౌరు గురుతు
నేడు నిన్న రేపైనను నేతి రుచులు

*****

# టెలివిజనం

దూరదర్శనముగ దూసుకు వచ్చెను
కాన్‌స్టాంటిను పెరిస్కి కన్న కలలు
ట్యూబు బూబు ట్యూబు ఊత పదాలుగా
టెలివిజను జగాన తెచ్చె మార్పు
గీతల కాంతిలో గాఢపు వర్ణాలు
బైర్డు ప్రదర్శించ బైర్లు కళ్లు
ఇడియట్టు బాక్సుగ విశ్వ విఖ్యాతితో
డిజిటలు ప్లాస్మాల డిబ్బిలెన్నొ

నాటు జనులకు కలిగించు నట్టి వెరపు
ఫ్లాటు సీలింగు ఫోల్డింగు ప్లాస్మ టీవి
డిస్ప్లే ల రకాలు సైజులో ఢీకొనంగ
బాంకులో డబ్బున్నపుడేను భాగ్య మంట

కంప్యుటరులు నేటి కవచములైనాక
విజను మంచె కాని విధము కాదు
అంజనంబు వేసి అరచేతిలోనట్లు
సెల్లుఫోను లుండ చెవుల నిండ

భార్య భర్త శిశువు భేదమే లేదయా
సీరియళ్లు జూడ సెగల పోవు
తనువు మనువు బరువు తనదిగా పోయెను
బిల్లు చూడ గుండె బీట లగును.

*****

# కంప్యూటరులు-కంఫ్యూఛరులు

లెక్కలు తెచ్చెడి లెక్కకు మించిన
చిక్కులు పొగొట్టి చింత బాపు
ఆనాటి అబకస్సు అక్కడే ఉండగా
పారిశ్రామికపు విప్లవ పెను మార్పు
వాక్యూము టూబులు వాటిని మించెనే
కండక్టర్ఛిప్పులు కంప్యుటర్లు
పదేళ్ల కోసారి పరిమాణమున తగ్గి
అతిచిన్న సైజులో అమరిపోగ

మౌసు, కీబోర్డు స్పీకర్లు మౌనికైన
మారులోకపు మాయల మరపునిచ్చు
కుట్రల మనిషి బుద్ధిది కుక్కతోక
దారి కనరాదు మోసమే దాని తీరు

అన్ని ప్రశ్నల జాబుల నట్టెనిచ్చు
గాని పేద జూసి, గమ్మునుండు
లెక్క లెన్నైన ఉన్నోడి లెక్కలోనె
పాత బతుకులనెప్పుడూ పాత చింత

మేధ కృత్రిమంబే గాని మేత మెండు
జీవ దారము లాగుచు జోలపాట
మనిషి నేనాడొ ముంచేయు మాటకారి
రేపు గెలుపుకంప్యుటరుదే రేసు లోన

*****

# కాగితము-కల కలము

ధాత విధిరాత నెప్పుడు దాచలేదు
రాత రాసిన వాడిటు రాడు మార్చ
ఎవడి గొడవలు వాడివే ఎప్పుడైన
కలము నీదైనా కాగితం కదల బోదు

ఒక్క బాల్పెన్ను వ్రాయును ఒక్క మైలు
రాశి చూడుము ఎంతగా రాసినావొ
భాగ్య నగరము ఢిల్లీకి భారి లేఖ
వేయి పెన్సిళ్ల వాక్యాలు వెళ్లునయ్య

భూమి చుట్టు తిరిగి రాగ భూరిగాను
పెన్ను లిరవై అయిదువేలు పెట్టితెమ్ము
చంద మామను చేరుట చింత వలదు
వేలు రెండొందలనలభై వ్రాస్తె చాలు

సూర్యదేవుని వాక్యము సులభమేను
వంద మిలియను కలాల ఇంకు ఖర్చు
ఎన్ని టన్నుల కాగితం ఎవడి లెక్క
అవని కంప్యూటర్లకెదురు అసలు లేదు

వంద పేజీలక్షరములు యాభైవేలు
ఆరు వేల సంతకములు హాయిగాను
ఫోను నెంబరు లైద్వేలు పైగ రాయు
ఒక్క బాల్‌పెన్ను వొద్దికన్ వ్రాసి చూడు
(బ్రహ్మరాతల దూరమా బ్రహ్మకెరుక)

*****

*ఒక్క బాల్ పెన్ను ఇంకుతో కిలోమీటరు నుంచి నాలుగయిదు కిలోమీటర్ల గీత గీయవచ్చునట.*
*భూమి చుట్టు కొలత – 40,075 కిలోమీటర్లు = 24901 మైళ్లు*
*భూమికి చంద్రుడికి మధ్య దూరం – 385000 కి.మీ. = 239228 మైళ్లు*
*భూమికి సూర్యుడికి మధ్య దూరం – 150 మిలియను కి.మీ. = 93 మిలియను మైళ్లు*

# ఆండ్రావిడలు - ఆండ్రాయనలు

ఆండ్రయిడు కల లోపల భాషయేది
కంచె దూకునెలక్ట్రాని క్కంచు గొర్రె
నీవు మెచ్చిన నెలతలో నీరు కలదు
డెబ్బదిమూడు శాతమే ఏడ్చునేమొ

ఆమె కన్నీరు మున్నీరు ఆట పాట
కరిగి తేచాలు పొంగును కడలిలాగ
అలల ధాటికి కొసరు అసలు చచ్చి
కాళ్ల మీది పడగనీకు కలదు ఖర్చు

ఆడ మగలకిప్పుడికను ఆండ్రయీడు
మీట నొక్కితే చాలును మదన కేళి
యంత్ర జంటలు అద్దెకు యెవరికైన
ఆలి మగడికి బదులుగ ఆలినాలు

కలల రాజులు రాణులు కథలు గావు
స్పష్ట బయొనిక్కు దేహ స్పర్శ స్పృహ
కొత్త లోకాల సృజించె కాదెయిపుడు
విశ్వమిత్రుడి త్రిశంకు విశ్వమనగ

*****

# వృక్షో కాగిత కాగితః

చెట్లు దేశపురోగతిం జెప్పు మెట్లు
చెట్లు జీవజాతి రక్షించు జీవగట్లు
చెట్ల నురక్షించ చేటేమి చెప్పరాద
చెట్లు లేనిదె బతుకంత చీకటేగ

టన్ను పేపరు కోసము తావు దప్ప
నేల కూలును పన్నెండు నీడ చెట్లు
చెట్లెన్ని నరికిరో కదా చేటు రాగ
నూరు పొత్తాలకో చెట్టు నేల కూల


కోట్ల బుక్కుల కోసమే కోతపడెను
వంట చెరకుకై వనమెల్ల వంధ్యభూమి
నీళ్లకు బదులు పేపరు వాడుచోట
కాగితములెన్ని కావలె కాస్త చెప్పు

విశ్వపు జనావళెనిమిది వంద కోట్లు
ముప్పు తమకే గదానరాదు మూల్గె చెట్లు
మనము ఇకనైన పద్ధతి మార్చ కుంటె
వనములు నశించి జీవన వార్ధిపోవు


*****

# బంధ కవిత్వం


## 1) మాంగళిక, 2) ఆయుధ, 3) ప్రకీర్ణ, 4) ఆకారచిత్ర మిశ్రమములు




శ్రీ బంధము




తిలక బంధం




ముసలి బంధం




శక్తి బంధం




పరశుబంధం




కమండలు బంధం




సర్వతోముఖ
బంధం




సువర్ణ చత్వర బంధం.




కదమ్బ కలికా బంధం [కడిమిచెట్టుమొగ్గ]




గజబంధం




ఇరట్టై నాకపంతం



నందిబంధం





ధనుర్బంధము



గదా బంధము


(గాదె ధర్మేశ్వరరావు గారు రచించిన పరిశోధక గ్రంథం–
"తెలుగులో చిత్రకవిత్వం" నుంచి)

# కందము



కందకు లేనట్టి దురదతొ
కందము రాసెడి దురదకు కూలిన కవియున్
కందర్పు నిమహిమ దూరుచు
కందర కందువ దుముకుచు కలికిని మెచ్చెన్


# చంపకమాల (సంపెంగ)



చకచకనంత నిచ్చిరిట సూదులు వచ్చిన వారి కందరున్
పకపక నవ్వ నాకు నెగబాకె కరోన చంపక భావమున్
బెకబెక మందు కుప్పలను బేగిన మింగి మాలగాచనస్
తుకతుక లాడు దేహమిట తుళ్లి పడే విధంబుగా మారెనే


# ఉత్పలమాల

## (కలువ దండ, పిరుదులపై నఖచిత్రమాల)




ఉత్పల మాలల న్నియును ఉత్కర ఉత్కలికా ప్రభాసమై
ఉత్పలరేకలై మెరయ ఉత్పథమే సరి దారటం చుచున్
సత్పురుషేంద్రులు చనిరి ఉత్తర దిక్కుకు నుత్పతావళిన్
ఉత్పతి తోన్నతి కలుగ నుత్సవ సంతస కాంతులందునన్

# శార్దూలం





దేహంబిందును జీర్ణబిందువుగనే దేదీప్యమానంబుగన్
దాహంబంచుచు దారివెంబడి చనుద్వారాఘటాదంబుచే
మోహంబించుక లేదను ప్రియుడి సమ్మోహాకృతింజూపగా
ఆహం వీరుడి హంసక హంసధుని కాహా ధ్వనించె మాకున్


# మత్తేబం





ఎలుకా ఏమి పనిక్కడేనుగులు పోయే దారిలో నుండగా
చిలుకా పోయిటనుంచి దేగలను పెంజీకట్ల భూతావళిన్
పలుకే లేని తరూశిఖాగ్రముల రూపం మార్చకేవేచినన్
కులుకే ఆకలిహారమై మెరయ నీకుం భోజనంబే కదా!


సెల్లుఫోను
హుత్, రియస్, బెల్లుల హృద్యమ జిజ్ఞాస
దూర శ్రవణయంత్రంబు గాగా
అమ్మ అనదేమో కాని హలో అనును
వివిధ రింగుటోనులతోడ విసుగు పుట్టు
పనులు చేయుట మానేసి పలుకు చుండు
ఫోను కొనుగొన్నవాడిని బుద్ధి
బ్లోవర్లు, హారను బొద్దుగ ఫోనులు
కాలక్రమేణాన కాసులు కురియ
సెల్లు మొబైలు పాకెట్టు సేవలాయె
కుండ లమ్ముల
బుట్టైను
కర్ణ మిపుడు
కాలుదైనా ఆగాలిక కాలు చేసి
ఫోను లేకుండ మానిసి బతక లేదు
ఐదు జీలొచ్చి
వైఫైల
వైరు లింక
చెవులు కళ్లకు
గంతలై
చేయ మాయ
చదువు లానులైను
కదా
చిన్ని పుత్రి
గతుకు బతుకే
దినదిన
గండ మాయె


రేడియో-మార్కొని
నిస్తంత్ర, విధాన నియమిత పరిధిలో విద్యుదయస్కాంత విజయగాథ
వాణి ఆకాశ వాణిగా వాసి కెక్కె
పెట్టె నిండుగ తెచ్చేను పాటలెన్నొ
సంక్షిప్త శబ్ద చిత్రాల సౌరు గురుతు
నేడు నిన్న రేపైనను నేతి రుచులు
ఓడ టైటానిక్కు మునగ వార్త పంపి
మృత్యు విహారము నాపెను మోటపెట్టె
కాని
రేడియో
ననుచు నవ్వెనా మార్కొని నవ్వి మరల
మాటల మార్కొని మరణించె రోములో గుండెచప్పుడు నాపె గుండెపోటు


టెలివిజన్
దూరదర్శనముగ దూసుకు వచ్చెను కాన్‌స్టాంటిను పెరిస్కి కన్న కలలు
నాటు జనులకు కలిగించు నట్టి నెరువు
కంప్యుటరులు నేటి కవచములైనాక
భార్య భర్త శిశువు భేదమే లేదయా
సీరియళ్లు జూడ సెగల పోవు
తనువు మనువు బరువు తనదిగా పోయెను
బిల్లు చూడ గుండె బీట లగును
సెల్లుఫోను లుండ చెవుల నిండ
బ్యాంకులో డబ్బున్నపుడేను భాగ్య మంట
ఇడియట్టు బాక్సుగ విశ్వవిఖ్యాతితో డిజిటలు ప్లాస్మాల డిబ్బిలెన్నొ


లెక్కలు తెచ్చెడి లెక్కకు మించిన చిక్కులు పొగొట్టి చింత బాపు
కంప్యూటరులు-కంప్యూఛరులు
అన్ని ప్రశ్నల జాబుల నట్టెనిచ్చు
గాని పేద జూసి, గమ్మునుండు
లెక్క లెన్నైన ఉన్నోడి లెక్కలోనె
పాత బతుకులనెప్పుడూ పాత చింత
పదేళ్లకోసారి పరిమాణమున తగ్గి అతిచిన్న సైజులో అమరిపోగ
మేధ కృత్రిమంబే జాబుల నట్టెనిచ్చు
జీవ దారము లాగుచు జోలపాట
మనిషి నేనాడొ ముంచేయు మాటకారి
రేపు గెలుపు కంప్యుటరుదే రేసు లోన
మౌసు
కీబోర్డు స్పీకర్లు మౌనికను, మారులోకపు మాయల మరపునిచ్చు
కుట్రల మనిషి బుద్దిది కుక్కతోక, దారి కనరాదు మోసమో దాని తీరు



# కోవిద్-౧౯

## పేరడీలు - కవితలు

### (ఛందో-బంధ రహితం)

# జ్వర కోవిదుడు

అడుగిడె కోవిదు డడిగెద
కడువడి నడిగిన మగుడు నుడగడు యడుగున్
వెడవెడ గాడుపు తడబడ
నడుగిడు నడుగిడడు జడిమ జ్వరముడుగు మడుగున్.

కలయో! వైరస మాయయో! యితర సంకల్పార్థమో! జ్వరమో!
తలపన్నేరకయున్న వాడినో? యల్ యస్ ఆర్ ప్రసాదు గానో, పర
స్థలమో! కోవిదుడెంత? యాతని యాతనంబడి యజాండంబు ప్ర
జ్జ్వలమై యుండుట కేమి హేతువో? మహాశ్చర్యంబు శోధించగన్

అమ్మలగన్న యమ్మ ముగురమ్మల మూలపుటమ్మ చాల బె
ద్దమ్మ సురారులమ్మ కడుపారడి బుచ్చిన యమ్మ దన్ను లో
నమ్మిన యీ ప్రసాదు మనమ్మున నుండెడి యమ్మ దుర్గ మా
యమ్మ కృపాబ్ధి యిచ్చుత మహత్త్వ కవిత్వ పటుత్వ సంపదల్

ఎందరు కవి రాజులేలిరి కవితా మహావిభవంబు తోడ ము
న్నెందరు కవులేలుదురొ యేరికి శాశ్వతమొక్కొ, దీనికై, ని
బంధనలు లేని చందోరహిత కవితా పాటవమున యీ కరోనా
గ్రంథ ముగ్గడించ తలపోసిన యంత మా యమ్మ కరుణించెన్

***(మార్చి, ఏప్రిల్, మే, జూన్ 2020 – కరోనా క్వారంటెయిను కాలపు వందరోజుల కవితావర్షధార)***

# కరోనాయణము

మరల నిదేల కరోనాయణమన్నచో నీ ప్రపంచమెల్ల నెల్ల వేళ
తినుచున్నదే తినుచున్న దిన్నాళ్ళు తన వ్యాధి బ్రదుకులు తనవి గాన
చేసిన ఉద్యోగములే చేయుచున్నది తనదైన బాధ్యత తనది గాన
అందరు తలచిన వైరస కోవిదునే తలచెద నేనును నా కథ నాది గాన

వైరస శక్తి లోన, పఠనాసక్తి లోన,
వ్యాధి తీరుతెన్నులున్న సంవిధాన
దేహ సందేహాదుల దేహియై తీర్చ
కొలది చెప్పితి కోవిదు కొత్తగాథ

**(విశ్వనాథ సత్యనారాయణ – శ్రీమద్రామాయణ కల్పవృక్షము)**

# వైరస అకాల చక్రము

కాలరథమ్ము మీదనె వైరసాధిపతి నిత్యము స్వారి చేయునో?
కాలరథమ్ము చక్రముల ఘట్టన పుట్టుచు రాలుచుండు కెం
ధూళి కణమ్ములే అగునో తోచెడి ఈ సకలవైరసాళియున్
కాల రహస్యము తెలియ గల్గుటె వీటి పుట్టుకకున్ ఫలమ్మొకో

**(బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు)**

అచటి విజ్ఞులు గెల్చి రఖిల దేశాల నాగరికతల
నవలీలగా శాస్త్రజ్ఞానమందు
అచటి ప్రజలు ఎటువంటి విపత్తులోనైన
గుండె ధైర్యము గూడి మెలగు చుంద్రు,
అచటి శ్రామికులన్ని దినముల యందు
పనినె దైవముగా ఫలము నొంద
అచటి విద్యార్థులు అన్ని దేశములలోన
తమ జ్ఞాన తృష్ణతో తగు కీర్తి నొంద

అచటి కర్షకు లారుగాలము శ్రమించి
అన్నపూర్ణగ దేశమునలర జేయుదురు
అట్టి దేశమందరికి నదిని దాటించెడి నావ,
అచట బుట్టిన చిగురు కొమ్మైన చేవ

(అల్లసాని పెద్దన–మను చరిత్ర)

# వైరసిక గీతాలు

వైరసికుడు పోడిక చైనా
పైరసీకైనా, డూప్లికేట్ వస్తు వరసలకైనా,
వైరసు విరిసిన జ్వాలా
వైరికి జీవాశ్వరథము విరిగి క్రుంగిన వేళన్...

అంగడి తెరవ లేదు, లాక్‌డౌన్ ఆగలేదు, కాస్తంత రాగి
సంగటి కూడా లేదు, ప్రియాంగనా వీడియోలు లేవు, విస్కీ
సంగతి వినబడనే లేదు, పేకాట కిక్కు లేదు, క్రికెట్టూ లేదు,
బంగరు కిళ్ళీ లేదు, సిగరెట్టూ లేదు, లంగరు వేసిన ఈ నావలో!

వోసి కోవిది! యార్భటిన్ మెరవకుమీ, వైద్యంబు లేదే నిను
చూసీ చూడక పోదుమన్న, అంటుకుని జుమ్మని వస్తుంటివేమి?
మూసీ ఏట్లో నిను ముంచ, బ్లీచింగు నీ ముహాన జల్ల, నీ మీద
రాసీభూత వ్యాక్సీను విరజిమ్మ, నిను రాళ్ళతో కొట్టవలెనే వైరసా!

**(మహాకవి శ్రీనాథుడు)**

# వైరసోద్యోగ విజయాలు

జెండాపై హెచ్ఐవి రాజు, ముందు సార్సు శ్రేణియుం గూర్చి నే
దండంబున్ కొని హృదయ స్పందనము మీదన్ నారి సారించుచున్
గాండీవమ్ము ధరించి కోవిదుండు మీ మూకం జెండుచున్న పుడు వా
క్కండును నీ మొరాలకింపడు న్యూయార్కు పురనాథ సంధింపగన్...

అదుగో వుహాను, వైరసు మందలవిగో, అందందు గోరాడు అ
య్యదియే కోట, అదే ల్యాబు, అదే మార్కెటు, వారలే చైనీయుల్,
అది గబ్బిలాలు వసించు గుహ, అదిగో పంగోలిను, అదే కోవిదా
భ్యుదయంబై వైరస హృదయాంతర తరంగోచ్చండమై పర్వెడున్...

ఎక్కడి నుంచి రాక యిట కెల్లరున్ సుఖులే కదా? యశో
భాక్కులు నీదు అక్కలును, రోగ మనస్కులు నీదు అన్నలున్
చక్కగ నున్న వారె, శక్తిశాలి కోవిదు కన్య అగ్రజాజ్ఞకున్,
చిక్కక నిల్చి జనాల అంతున్ చూడ తా చరించునే తెల్పు కరోనా!

మావా ఎప్పుడు వచ్చితీవు? సుఖులే సార్సుల్, మెర్సుల్ చుట్టముల్,
నీవా లభ్యము కావు నియమిత టెస్టులందు ఎంతెంత వెదికినన్
మీ వంశోన్నతి కోరు మిత్రులున్, మీ మేల్గోరు హెర్పిసాది వైరస
దేవుల్ సేమము మై నెసంగుదురే, నీ తేజంబు హెచ్చించుచున్

ముందుగ వచ్చితీవు, మున్ముందుగ ఈ మానవు నేను చూచితిన్,
బందుగులము మనము, నంచుకు తిందెదమీ నరార్భకున్, వ్యథ
చెందుట వాని వంతు, మీకు నే సాయము చేసెద వీడు నశించగా
విందులు గైకొనుడు విహంగ వాహినులై వేడ్కగా విహరించుచున్...

చెల్లియొ చెల్లకొ తమరు వాడిన మందులు చూచిరందరున్,
తొల్లి గతించె నను డ్యూటీకి పంపిరి రంధి సేయ, నీ యిల్లాలు
పిల్లలు పాపలున్ ప్రజలు పెంపు వహింపగ లాక్ డౌనందువొ
యెల్లి దారుణంబు చూసెదవొ యెర్పడ చెప్పుము నరేశ్వరా!

**(తిరుపతి వెంకట కవులు)**

# వైరస భారతము

తెల్ల ఏనుంగుపై నెక్కి పెక్కేనుంగులిరుగడ
        రా విశ్వ బుర వీధుల గ్రాలగలడె,
అణు మణిమయంబైన భూషణ జాలముల నొప్పి
        వైట్ హైస్ యొడ్డోలగంబున నుండ గలడె,
వాక్సీను కర్పూర చందన క్లోరోక్వినాదుల
        నింపు సొంపార ట్రంపాడి భోగింపగలడె,
యఫ్ డి యే యతి మనోహరలగు చతుర్బలాంగనల గూడి
        కోవిద్యృద్ధ సంగతి వేడ్కలు సలుపగలడె,

కయ్యమునకు కాలు దువ్వి ఓడిన అమెరికౌరవేంద్ర,
వినుము నా బుద్ధి మరలి ఈ యెగో తనువు విడిచి
సుగతి వడయుము తొల్లింటి గొప్పలు చూరగలదె
అగ్ర రాజ్యపు జూదమిచ్చట నాడంగరాదు సుమ్ము-

ఎవ్వాని వాకిట కరోనా పదపంకంబు
        వైరసు భూషణ రజో రాసియై నొప్పు,
ఎవ్వాని చరిత్రమెల్ల దేశాలలో నిగూఢ
        రహస్యమై విస్మితంబు నొరపు గరపు
ఎవ్వాని కంటబడకుండ ఇందరిందరు
        మాస్కుల వెనక ఆగమాగమగు వేళన్
ఎవ్వాని జన్ను పరీక్షలు ఎక్కువగ జేయ
        పాజిటివ్ రావద్దని ప్రజలు మొక్కునపుడు

అతడు భూరి ప్రతాప వైరస ప్రదీప
సామాజిక దూర ఘటనా ఘటిత వీర
కరోనా కోటీర మణి స్త్రైకు శుభ వస్త్రాంగి
తలుడు కేవల మమరుడే కోవిదుండు.

సింగంబది చీకటిలో బిలాంతరమునం చరించు గబ్బిలాలనా షి
జెంగ్లి పరిశోధనకై బంధించి తెచ్చి వుహాన్ ల్యాబులందుంచి
అంగాంగంబు శోధించి, యునికికై జన్యు పరీక్షలనేకము జే
యంగ తేజము వృద్ధి నొంద వచ్చెం కోవిదుండు భీకరాకృతిన్

వైరసులశాంత శూరులు, రోగి ఊపిరితిత్తులందు చేరి ఉక్కిరి బి
క్కిరి చేసి, ఊపిరినొక్కి, వెంటిలేటరుకు తొక్కి, దీపమార్పి,
వారసులకు కబురందించులోపే గగనసీమల కాత్మను సాగనంపి
సరసముగ చూచుచునున్న వారికిన్ సోకు ఈ వైరసెప్పుడు చచ్చునో

**(ఉభయకవి మిత్రుడు తిక్కన సోమయాజికి వందనాలర్పిస్తూ...)**

# సత్య కోవిదేంద్రీయము

మాయామేయ వైరసే సత్యమని సంభావించి నిగ్రహంబునన్,
ఆయా వ్యాక్సీనులు, ప్లాస్మాలతో ప్రాణంబుండు దాక పోరాడి, యెం
తోయల్లాడిన యీ శరీరమిప్పుడీ వెంటిలేటర్లలో చిక్కుకుని కాలుచో
ఆయా డాక్టర్లు, నర్సులెంత శ్రమించినన్ కాలుని ఆపగలరే యోచింపగన్...

చతురంబోధీ పరీత భూవలయ మెల్ల కోవిద్ వైరసు ధాటికి నియ
మిత లాక్ డౌను కేగెను, నిశ్శబ్దమే ఆహా కమ్ముకొనెను వాడలంతటన్;
సతతము రణగొణ ధ్వనులు రాజ్యమేలు మృత్యు రహదారులన్నియు
మూతబడగా, ప్రశాంత కాంతి నృత్య మాడె నెల్లెడల మహాశ్చర్యంబుగన్..

దళమో సింహదంతిదో, తులసీ దళమో, అల్లమో, పసుపు వెల్లుల్లి మిశ్రమ
ఫలమో, అజిథ్రోమైసినో, క్లోరోక్వినో, ట్రంపాడిన అల్ట్రా వయొలెట్ కిరణ
జాలమో జాలము సేయక ఇచ్చి, ఆ యాంటీబాడీలో వ్యాక్సీనులో దెచ్చి,
కాలమోడ్చిన గాలమీ కోవిదు నుంచి కాపాడరయ్య సకల శాస్త్రార్థ కోవిదుల్

**(బలిజేపల్లి లక్ష్మీకాంతం కవివర్యులను స్మరిస్తూ...)**

# కోవిదు-19 ఏ విధంబుగా చెలరేగినదనిన...

చలచలనై తుమ్ముల, తుంపరనై
కలకలమై, కరడు కట్టిన తెమడల తుఫాను వానై,
తల బరువై, ఊపిరి కరవై, కండ
రాలు మండిన నెగడై, ఆయాసమునైనదీ వైరసాగ్ని!

నవనవలాడుతు నవంబరులో
నవనవోన్మేషముగ నవ శాస్త్రజ్ఞుల ద్రోసెనగ్నులన్
నవ రూపముతో డిశంబరు లోన
నవ లోకాల నడిచి నవ్వుల పాల్జేసె నవ శాస్త్రములన్

మార్చిలో మొదలైన జ్వాల
మార్చి, మార్చి, వచ్చి, సర్వ జనులనేమార్చి, మార్చి,
మిర్చి మంటలను మించి కాల్చి,
కార్చిచ్చు వోలె విశ్వమంత తెగ కాల్చుతు తిరిగెన్

ఊపిరి తిత్తుల నూపి ఊపి
చీపురుతో ఊడ్చిన చెత్తవోలె లోచేరిన కఫమంతయు
కాపు సారా వోలె కారిన భంగిన్
రేపీ దేహభాండమే రీతి పగులునో ఊహింప శక్యమే

**(సహజకవి బమ్మెర పోతనకు వందనాలు సమర్పిస్తూ...)**

# వైరస చంద్రహాసము

ఇచ్చోటనే ట్రంపునరేంద్రుని ప్రెసిడెంటు కలలు
కరోనా నిప్పులలోన కరిగిపోయె,
ఇచ్చోటనే రోము, లొంబార్డీ ఇటలీ ప్రజల కేకలు
మృత్యుఘోషలోన మునిగిపోయె,
ఇచ్చోటనే ఇరాను, స్పెయిను, బ్రెజిల్ తళతళలు
విస్తృత విషగంగలో విరిగిపోయె,
ఇచ్చోటనే యెట్టి పేరెన్నికన్ గన్న బ్రిటన్ జర్మనీలు
అంబులెన్స్ శబ్దాల హడలి పోయె,

ఇది వైరసాసురులతో మానవమాత్రుండు
మాస్కులు ధరించి నడుచు రంగ స్థలము,
ఇది కోవిదు వైరసు తీక్షణమౌ దృష్టులరయ
అవని పాలించు కరోనా భస్మ సింహాసనమ్ము...

ఎన్నో రోజులు గతించిపోయినవి కానీ ఈ క్వారంటైను స్థలిన్
అన్నార్తుండైన వలస కూలీల గోస ఆలకించ నొక్కండును రాడు
ఎన్నాళ్ళీ చలనంబు లేని సామాజిక దూరంబు, యే తల్లు లల్లాడిరో,
కన్నీటంబడి క్రాగి పొయినవి నిక్కంబీ వైరస బిందు పాషాణముల్...

**(నవయుగ కవితాచక్రవర్తి జాషువా గారిని స్మరిస్తూ...)**

# వైరస జనార్ధనీయం

నిన్న రాతిరి మాస్కు లేకెటు నీవు పోతున్నావురా,
ఉన్న మార్గము లన్ని మూసినా నీకిదేంపోయే బుద్ధిరా,
విన్న వార్తలలోన బాగా వీధిపోలీసులు తన్నిరా
కన్నులార చూచినోళ్ళు కడుపుబ్బ నవ్విరి జనార్ధనా...

సిరులు తెచ్చిన గట్టి పొగరుతో శ్రీ వూహాను, చూడగ పోతివా
తరులలోన గబ్బిలాలతో కాస్త తగని దారులు చూస్తివా,
మురుపు చూపుతు దగ్గినావా, మూడుసార్లు తుమ్మినావా,
జ్వరపు రాకతో ఆస్పత్రికెల్తే జరా భద్రమె జనార్ధనా...

ఆనపెట్టిన రాకపోయెను పాజిటివ్ అటు మొన్ననూ,
పూనిపిల్వగ మాట రాక పూడె గొంతు నిన్ననూ,
మేను చూడగ కాలుతున్నది మే ఎండ లా నేడునూ,
నేను ఇప్పుడు భయపడేది ఏ కోవిదో అని జనార్ధనా!

**(కందుకూరి జనార్ధన కవిని స్మరిస్తూ...)**

# వైరస మను చరిత్ర

అట జని గాంచె షి జెంగ్లి గుహాంతరమందున్న అనేక తైలపాయులన్,
చిటపటల హ్రీంకారాలతో తలక్రిందుల వేలాడు గబ్బిలాలన్, వి
స్ఫుట నటనానుకూల విహంగ భుజంగ తరంగ పంగోలినాదులన్ ఆ
ఘటములందు ఆశ్రయమొంది సుఖించుచునున్న కరోనా వైరసులన్...

ఎవ్వతెవీవు స్పైకు కిరణేక్షణ? యొంటి జరించెదవీ గబ్బిలాలలో
ఎవ్వరికిం గానరాని గుహలలోనుండనేల, రా! మా హైటెక్కు ల్యాబులో ఇం
కెవ్వరికీ లేని శక్తులనిచ్చి విశ్వ వ్యాప్తిం జేసి పేరు గడింప జేసెద
మివ్వన విహారములు మాని జీవాయుధంబువైన మాకున్నీకు శుభంబు కలుగున్

నిరుపహతి స్తలంబు, మానవ ఊపిరితిత్తులు, గుండె, ప్రేవులు, మూత్ర పిండము
లు రక్తనాళములందున్న ఏస్–టూ రిసెప్టారులుండు దారి చూపింపుము ఈ చరా
చర జగత్తును శోధించు శాస్త్రజ్ఞులు మా జన్యుశోధన చేసి వ్యాక్సీనులతో మము
మారణహెూమమ సేయక మునుపే; లేకున్న ఊరక ల్యాబులో నుండుట మాకు శక్యమే?

**(ఆంధ్ర కవితా పితామహుడు అల్లసాని పెద్దనను స్మరిస్తూ...)**

# వైరసధీ శతకము

ఎక్కడిదీ వైరసు, దీని చుట్టములు మెర్సులు, సార్సు లందురు,
ఎక్కడ దీని నివాసమన్న బిలాలలోని గబ్బిలాలందురు, మరి
అక్కడ నున్న వానినిక్కడకున్ దెచ్చి యింత కల్లోలమున్ జేసి
తక్కెడ నున్న కప్పల వోలె కలహింతురదేల కరుణాపయోనిధీ...

సిరిగలనాడు మైమరచి మరింత సిరికై గుహల్ వనముల్ జొచ్చి, ఊ
పిరి ఆగిననాడు ఎందుకు సేతినీపని యని పొక్కిన గల్గునె? గాలి దు
మారము కార్చిచ్చుగా మారి మహమ్మారి యై మాడ్చు వేళలందు త
త్తరమున వ్యాక్సీనుకై తవ్వినన్ కల్లోలము తగ్గునే కరుణాపయోనిధీ...

సలలిత వైరస నామ జపమే సలిల ఫేస్బుక్కు స్నానమై సొబగునొప్ప,
నిలయ మీడియా విద్వాంసులెల్ల నిత్య మరణ పట్టికల్ వల్లె వేయ,
తెలియ నశల్య వైద్యులు రోజుకో తెరువు జెప్పి మరల ఖండించు వేళ,
తలపగ దేశాధీశులందరూ వాదులాటల తరుణోపాయము మరచుచుండ
తలచి జీవింప నా తరమే వైరసు కోవిదుకున్ తలవంచక కరుణాపయోనిధీ...

**(భక్తకవి కంచర్ల గోపన్నను స్మరిస్తూ...)**

# నర వైరస శతకము

ఇంట్లో ఉండక వెళ్ళి వీధుల్లో తిరిగిన
 వెంటబడి వచ్చు వెర్రి జ్వరము,
బిలియనీర్రైనా పారాసిటమాలే గాని
 మెరుగు బంగారమ్ము మింగబోడు,
విత్తమార్జన చేసి విర్రవీగిన వాళ్లూ
 క్వారంటైను లోన కుమలక తప్పదు,
పొందుగా షోకుల్తో ఫోజులు కొట్టాలన్నా
 సామాజిక దూరపు షాకు కొట్టును నీకు-

ఐసోలేషనో, మందులో, వెంటిలేటరో
ఏది రాసిపెట్టుందో ఎవరి కెరుక?
శాస్త్రజ్ఞానాల్ప విచారా! శాసన వీర!
అహంకారీ! నరా! బుద్ధితో మెలగుమురా!

అన్ని విద్యలు నేర్చి అణ్వాయుధములు బట్టి
 ప్రపంచ యుద్ధముల్ పోరవచ్చు,
అగ్ర రాజై పెరిగి ఉగ్రంగా రాజ్యమేలి,
 డాలర్లు, యువాన్లు ధార పోయవచ్చు,
గగనమందు స్పేసుషిప్పుల గతిని మార్చ గలిగి
 యెల్ల జంతువుల బట్టి మెనూలో మెక్కవచ్చు,
దిక్కులను క్షిపణులతో దిగ్బంధనము సేసి
 మేక రీతిగా సకల దేశాలు మేయ వచ్చు,

ఇన్ని తెలిసి కూడ ఇంత చిన్న వైరసు దెబ్బకు
కూలబడి నీవింత వింతగా కుములుతున్నావు,
శాస్త్రజ్ఞానాల్ప విచారా! బహు శాసన వీర!
అహంకారీ! నరా! అణకువగా మెలగుమురా!

**(ధర్మపురి శేషప్పకవిని స్మరిస్తూ...)**

# వైరస ముక్కు తిమ్మిరి పద్యాలు

నానా సూన వితాన వాసనల నానందించు నా నాసిక నేడే
లా నాకే వాసనన్ తెలియనీకున్నది, అది చల్ది వైరసో యేమో
తానే ముక్కుల్ దిబ్బడ పడజేసి, జ్వరమది జ్వలించగా, పెను తు
ఫానై తుమ్ముల తుంపర ఏర్లయి పారెను నాసికా గుహ లిర్వంకలన్

తనువున వైరసాంధకారపు మదంబలమిన్నగా సోలిన కాంతితో
కనుమూసిరి వందల వేల మానవులీ భయంకర ఉత్పాతమందు,
అనుమానములన్ని దిక్కులా ఒక అణుదేశపు దాహము పై నిలువ,
కనుబొమల్ ముడివేసెనా దేశము కనులెర్రబడగా సాంధ్యరాగమ్మునన్...

కార్మొన్న కటిక చీకటి వలస కూలీలపై మబ్బు కమ్మ
కురిసన లాఠీ దెబ్బలు వడగండ్ల కడగండ్లు కాగా,
కలుషిత నీళ్ళు త్రాగ గవదలు వాయ కంఠ నాళములందు
పేరుకున్న కఫము ఖళ్ ఖళ్ మంటూ బయటకు రాగా,
నుదుటబెట్టిన థర్మల్ ప్రోబు నూరు డిగ్రీలను దాటిపోవ
గొర్రెల మంద బెట్టినట్లు గొడ్ల చావిడి యందు,
ఐసోలేషను పేర సామాజిక దూరముంచిరి గాని
కాళ్ళ కింద చక్రాలు కట్టుకు తిరిగే నేటి యువతను,

జగము గెల్వంగ దండెత్తిన కరోనా వైరసు నుంచి
ఏ రీతి కావగ వలెనొ ఎరుక పడక దీన వదనాల
ప్రభుత్వాలన్ని పరేషానులో బడి పడి పలవరించ
పక పకా నవ్వె కోవిదు పంథొమ్మిదీ ప్రళయమందు

**(కవి నంది (ముక్కు) తిమ్మనను స్మరిస్తూ...)**

# వైరసాస్త్ర ప్రదర్శన

వైరుల జన్మంబు, వైరసుల జన్మంబు
ఏరుల జన్మంబు నెరుగ నగునే,
మొదటి మహమ్మారి మశూచి మోహరింప
మొదలు కూలిన గతి మరువ తగునే,
డెంగు, చికనుగున్యా విష జ్వరాలు సోక
డంగై పోయిన ఊళ్ళు ఖంగు తినెనే,
టైఫసు, హెర్పిసు, హెపటైటిస్, దెబ్బలకు
తూలి సోలిన తీరు తెలియ తరమే-

ఎబోలా ఘూతాలకు లబో దొబోమని ఏడ్చి,
హెచ్ ఐ వి కౌగిలిలో హరియించుకుపోయి,
సార్సు, మెర్సు పాదాల సాగిలపడి మొక్కి,
కరోనా మృత్యు కిరణాల కదిరి పోయిరి గాదె!

వైరస సాలప్రాంశు, నిజోజ్జ్వల త్రవచు సస్వత్ స్పైకుహాలోద్భాసితున్,
వైరిగణ వీర బాలార్క ప్రతిమున్, గబ్బిల వాహినున్, బద్ధోగ్ర మతిన్
వైరసు పరిశోధనల పరీక్షింపబడిన కరోనా వైరసనవ కుటుంబీకుడున్,
వైరి దరిచేరినంతనే దావానలము సృష్టించు అరివీర భయంకరుడున్

ఈ కోవిదుండు సహజ కవచ స్పైకులాంగుడు
ఏక ఆర్ యన్ ఏ తీగెలో జన్యురాశిని కలిగి
మనిషి లంగు కణజాలమందు మంట రగిల్చి
దగ్గు కలిగించి, ఊపిరి నార్పు దనుజ గుణుడు.

**(వాగనుభూషణుడు నన్నయ భట్టారకుని స్మరిస్తూ...)**

# వైరస భర్తృహరీయం

ఒకచో ఒంటెలలోన తిరుగు, ఒకచో నొప్పారు నడవిపిల్లులందు,
నొకచో గబ్బిలాల నధిరోహించు, నొకచో నుత్కృష్ట ల్యాబులనుండు,
నొకచో అమెరికా జెండానెత్తు, మరొకచోట చైనా ఎజెండా ననుసరించు,
నొకచోట గమ్ముననుండి బయటపడు మార్గమ్ము వెదకు నీ కోవిదుండు,

మకర రాశిని జేరిన సూర్యునికున్నట్లు మంచి స్పైకుల హాలో వర్చస్సున్, బా
యక కణజాలమున్ చీరి లోనకు జేరి, జీవరస జలధి లోని రైబోజోములన్ క
టికపు మైకమునందుంచి, నమ్మించి, తన వృద్ధి ప్రొటీన్ల నుత్పత్తి జేసి, మ
చ్చిక ఘటియించి మూర్ఖ మానవ శ్రేణిన్ న్యుమోనియాలో ముంచు నీ వైరసున్

ఆరంభింపరు నరహంకారులు మాస్కులు సామాజిక దూరమాది సులభ తీరులన్,
ఆరంభించి పరిత్యజింతురు మద్యమత్తులు అందోళన బడి ఆగమాగమైన రీతులన్,
ఆరంభించి తమని తాము రక్షించుకొని ఇతరుల కాపాడెదరు విజ్ఞులు మాటలచ్చేతలన్,
ఆరంభశూరులు కొందరు ప్రారంభము గొప్ప, ముగింపు ముంపుల వెతలన్...

**(భర్తృహరి కవిని స్మరిస్తూ...)**

# వైరస కరోనా భాస్కర శతకము

ఆపదలందు ధైర్యపు వ్యాక్సీను, జ్వర సంపదలందు పారసిటమాలున్,
భూప సభాంతరాళమున పొందుగ మాస్కు తొడిగి, సామాజిక దూరమున్,
రేపటి రేసులందు శక్తియు, బతుకునందేమరుపాటు లేని అనురక్తియున్
జూపని మానవుని జేరును, అవాంఛిత జన్యు వైరసులు, కరోనా భాస్కరా!

పండితులైన వారు పరిశోధన శాలలందుండగ, రాజకీయ నాయకుండొక్కడు
ద్ధండత పీఠమెక్కి చేయు అణ్వాయుధ ప్రకటనంబులకేమి యెగ్గగున్
కొండొక కిమ్ముత్తర కొరియాను కొరివిగా మార్చగ కింద జపానమెరికాదుల
గుండెలు గుభిల్లుమనియె కదా వుహాను వ్యూహ చైనా కోవిదు కరోనా భాస్కరా!

వైరసాంగన నమ్మరాదు, తన యంకెకు రాదన్న అగ్రభ్రాతు డమెరికానే
వైరి శాస్త్రముల నూడ్చి గర్వ భంగము జేసి చెరిపి, బహు వివేకియైన సింగ
పూరునే పోరునందు భోరుమని ఏడ్పించి ఇటలీ, ఇరాను, కరచరణముల్గోసి,
తారునేవిధంబున దారులబోయ నెండకు క్రాగి కాల్చినభంగినో కరోనా భాస్కరా!

**(మారవి వెంకయ్య కవిని స్మరిస్తూ...)**

# వైరస హాస్యము

తృవ్వట తుమ్ముల తుంపరల
రివ్వున దూసుకుపోయి పరిక్షీణము జేసి
దవ్వున ఊపిరి తిత్తుల
కవ్వముగాగ తిప్పెడు కోవిదునకు జే జే!

గంజాయి యెంజాయి చేసెడి
సంజాతుల గూడి సక్కగ తిన్నావా గబ్బిలాలన్,
పింజారీ వెధవా, చవటా,
కుంజర వైరసుడీనాడే నీ కుత్తుక జొచ్చెన్ ?

ఇంజను చెడి దేశపు బండి
భంజనమై వైద్యపు షెడ్డులోన బడి యున్నది,
మంజరీ రోజుల కొరకున్,
అంజనమేసి అర చేతిన ఆర్తితో జూచుచున్...

సార్సు తోకకు మెర్సు, మెర్సు తోకకు కోవిదు
కోవిదు తోకకు సార్సు, మెర్సు,
మెర్సు తోకకు సార్సు, సార్సు తోకకు కోవిదు
కోవిదు తోకకు మెర్సు, సార్సు,
సార్సు తోకకు మెర్సు, మెర్సు తోకకు కోవిదు
కోవిదుతోకకు సార్సు, మెర్సు,
మెర్సు తోకకు సార్సు, సార్సు తోకకు కోవిదు
కోవిదు తోకకు మెర్సు, సార్సు,

సార్సు తోక మెర్సు, మెర్సు తోక కోవిదు,
కోవిదు తోక సార్సు, సార్సు తోక మెర్సు,
మెర్సు తోక కోవిదు, కోవిదు తోక సార్సు,
సార్సు తోక మెర్సు, మెర్సు తోకే కోవిదుండు,

**(వికటకవి తెనాలి రామకృష్ణ కవిని స్మరిస్తూ...)**

# వైరస రాశి

యిన్ని వైరసుల యునికి- యింతి చెలువపు రాశి
అన్ని తలరాతలు రాసి - అలిగిన రాశి

కలికి వదనగర్తముల గర్త - చిన్నమ్మ రాశి,
వెలయు మీనాక్షికిని - హెర్పిసు రాశి,
పెంపు లావణ్యముల హరించు - పెద్దమ్మ రాశి,
చిన్ని పిల్లల నేడ్పించు చెడు- రోటా రాశి

విష జ్వరమును కలిగించు- వినాశ డెంగూ రాశి,
కీళ్ళ నొప్పుల నిచ్చు - చికనుగున్యా రాశి,
లబో దిబో మని మొత్తించు- ఎబోలా రాశి,
కళ్ళు పచ్చగ జేయు- హెపటైటిసు రాశి,

ఫిట్స్, కింకల మెరుపు మెరయు- ఆ యెన్ కెఫలైటిసు రాశి,
జమిలి గుట్టుగ జవము హరించు- హెచ్ ఐ వి రాశి,
సార్సు, మెర్సుల కూడిన - సాక్షి కరోనా రాశి,
అన్ని రాశుల లోకెల్ల భయము దెచ్చిన - కొత్త కోవిదు రాశి!

**(ఆంధ్ర పదకవితాపితామహుడు -**
**తాళ్ళపాక అన్నమాచార్యులను స్మరిస్తూ...)**

# వుహాన్ కాల హస్తీయం

కోటి జనాభా తోటి మధ్య చైనా లోన
మణి కోటీరమై నొప్పు మహిత నగరమ్ము,
వుహాను, హాంకోయు, హాన్యాంగులు కలిసిన
సౌభాగ్యవంతమైన సుందర త్రి నగరమ్ము,
యాంగ్ షి నదీ స్వర్ణజల రహదారి సొబగుల
ఆకుపచ్చని పొలాలున్న అందమైన నగరమ్ము,
భూప్రపంచాన అతి పెద్దైన మూడు గోర్జెసు ఆనకట్ట
భవిష్యత్ చైనాకు భాగ్యరేఖగు నగరమ్ము,

సాటిలేని బయోటెక్నాలజీ, సాఫ్ట్-వేర్, సంస్థలతో
ప్రతిరోజూ కొత్తగ నుండు ప్రఖ్యాత నగరమ్ము,
హువనాన్ వెట్ మార్కెట్టు వైరాలజీ ల్యాబులున్న
ఆర్థిక క్షేత్రమీ ఊహలకందని వుహాను నగరమ్ము.

ఎదరో విదేశీ విద్యార్థులు ఇటకేతెంచెదరు జ్ఞాన సముపార్జనకై,
ఎందరో పారిశ్రామికులిచ్చుట ఎన్నెన్నో సంస్థల భాగస్వాములైరి,
ఎందరో శాస్త్రజ్ఞు లిచట నెరవేర్చుకొనిరి లెక్క కందని స్వప్నాలు,
ఎందరో కవులు స్ఫూర్తి పొందిరి ఎల్లో క్రేన్ టవర్ ప్రాంతమందు.

చదువుల్నేర్చిన ఈ శాస్త్రాధములు స్వేచ్ఛా భాషణ క్రీడలన్
వదరన్ సోషల్ మీడియాలలో ఈ కోవిదువైరసు ల్యాబులనుంచి
చెదిరెన్ మార్కెటు వేపని వ్రాసి దేశప్రౌఢిన్ మంటల గూల్చినన్
బెదిరెన్ విశ్వమంత ఇది చైనా వుహాను వైరసన చిత్తగింప గదవే

అయ్యవారిని జేయబోతె కోతైన చందాన పరిశోధన వికటించి
దయలేని వైరసొకటి రయరయ మని దేశదేశాల్ వ్యాపించన్
భయమొక్కటి తాళపు చెవిగానై, లాక్‌డౌను గ విస్తరింప ని
ష్క్రియతన్ ఉండలేని జనులందరు నిను మొక్కిరి గదా కరోనా!

**(ధూర్జటి కవిని స్మరిస్తూ....)**

# వైరస విజయ విలాపం

కణ కేళికా సరసిలో దేలియాడుటజేసి
జీవ ప్రవాల లత కొంత జేర వచ్చు,
రైబోజోము మాలికలతో చెలిమి సల్పుట జేసి
ప్రొటీన్లనన్నిటిని మరికొంత పొందవచ్చు
జీవికింపగు ఆర్ యన్ ఏ రేఖ యుండుట జేసి
కొత్త జాతిని మరింత వేగంగ పెంచవచ్చు
తన వైరస సైన్యము నమితముగ వృద్ధి జేసి
మనిషి ఊపిరితిత్తుల మున్నీట ముంచవచ్చు,

గాక వాయు, రక్త నాళములు, గుండె కిడ్నీలందు
నెరి గలిగి యొక్క మొత్తమై, విడుదలై, మహా ద
ళమ్మై, మెరుపులై, కారు చీకటి క్రమ్ముచున్నపుడు
వైరస విషదృష్టి వృష్టి సోక క్రుంగి కూలె మానవుండు

వైరవ రవ రవలూరి
వైరి వీర రివ రివ లై భవ భవనముల్ గూలి,
భైరవ ఆర్తరావ రవము
లరివీర హృదయ కవాటముల్ కవకవ లాడెన్

మును విన్నది తానప్పుడు
గనుగొన్నది యొక్కతీరుగా దార్కాణై,
పెనుగొన్న మహాశ్చర్యం
బున నన్నరుండిట్టు కోవిదుం బొగడం దొడగెన్

**(చేమకూరి వెంకట కవిని స్మరిస్తూ...)**

# వైరస కుమారసంభవము

పవడంపు తలమీద పి పి యి పటలంబు
          పర్వైనా చెయి నిండ శానిటైజరు జల్లి,
లాలితంబగు వదనము మీద పల్లవించెనా
          గమనీయ మాస్కు వస్త్రములు గట్టి,
మాధవీలత వంటి కరములకు మంచి నిఖార్సైన
          రక్షణకై గ్లవుసు రకరకాల గట్టిజూసి,
మీనాలవంటి నేత్ర మెరుపుల మేల్గోరి
          సన్నుతంబగు కళ్ళజోడును చక్కగా నమర్చి

వైద్యవరుడు గ్రహాంతరవాసి రూపు దాల్చి
వ్యాధిగ్రస్తులు మరింత వ్యాకులత నొంద
గురుతరమైన బాధ్యత మరి గురుతెరింగి,
మరణ దూతల నెదిరించ మనోస్థిరుడై నిల్చె

గత సంతాపము శీతలీకృత ఐసిసియూ కంతంత సోకి తత్ పరి
మిత మందహాసముల్ మాయమై మరి వందలు వేలై వచ్చుచున్న పరా
జిత వేదనా ప్రకారంబుల జూసి వర్జిత శ్రేణీ ప్రమాదంబు లూహించి గ
మ్యత గానరాక, నేలన్ గూలు రోగులంజూచి ఖిన్నులైరి వైద్య శిఖామణుల్

చలిగాడ్పుల దేహమెల్ల
వలిగొని ధాత్రి వణికిన తీరై వలిబచ్చని కం
బళి గవిచి కొన్న విధమున
బొలువుగ పేషంట్లు మునిగిరి బ్లాంకెట్లలో నప్పుడున్

**(నన్నెచోడుడు కవిని స్మరిస్తూ...)**

# వైరస జీవకణ సంవాదము

అలయక వ్యాక్సీను వివిధౌషధభంగుల జేసి ఎంతటి చెడు వ్యా
ధులనిలా గెలిచెదరు మానవులో వైరసా, కడు బేలతనంబు నేడు
గలిగిన నయ్యది తాత్కాలికమే, శ్రమయుంబొలియు చికిత్సల సిద్ధిన్
కలవరముడిగి రోగనిదానమున నిను కట్టడి చేయుట నిక్కము కరోనా!

కావున నరుల నెప్పుడు
గావింపదగదు కపట వైరస ధర్మంబులు
భావమెరిగి అనువర్తిని
వైవసింపుము కల్లోల సృజనమాని కరోనా!

కడు మృదువులనుచు లోకువ
తడి యారకమున్నె తగు వైరస నాశినులతో
వడి వడిగా నిన్ను సుడిగొని
వడుపున మడియింతురు గాన సడిసేయకు కరోనా!

మనిషి యొనర్చు వైరసవశ్యవిధి మందులు ప్రచండమై
మనిషికి దెచ్చును కొన్ని దుష్ఫలితములు కాని నిను నిర్వీ
ర్యుని గ జేసి స్వస్థత నొందెదరు యాంటీ బాడీలతో, నీ
యునికి కి చేటు దెచ్చి నిను శాశ్వత నిద్ర పుచ్చెదరు కరోనా!

**(కవి ఎర్రాప్రెగ్గడను స్తుతిస్తూ...)**

# వైరూధిని ప్రవరం

నిత్య నైమిత్తికములైన నిఖిల జ్వర భార
ములకు నారడి యిట్టులపుట్టె వ్యాధి
పాలైతి, నింటికి పోదుమన్న జి పి యస్సు లేదు,
అడుగుదు మన్న నొక్క స్మార్టు ఫోనుధనుండు లేడే!

అని కడువంత గూరుచు వుహాన్ గుహలందున్ సంచరించు షిజెం
ఘ్లి చిరు గబ్బిలాల పరిశోధకురాలికి, వైరూధిని యను నొక్క
ఘన బుడిపెల లతాంగి కాంతి జిత కరోనా వైరసాంగి విభ్రమంపాలో
చన కలిగించి ఆమెతో ల్యాబున కేగె తన వాహన తైలపాయి తోడన్,

ఈ కణజాలము మీద నా కిరణాలొప్పార
అధిక రాగ రసోద్రిక్తమై మాడ్చి మాడ్చి
కణములందు నా క్లోనుల పెంచి పెంచి
నా కాలనీల వృద్ధి జేయుదునీ నాటినుంచి

అని మనమున దలపోయుచు
మనసిజ వైరస శర నికర మానస యగుచున్
జని తన స్పైకుల నిలిపెను
ఘన నాసికా కణజాలముపై కన్న కూతురు వోలెన్

దయలేని కూతురీ దుష్ట కన్య
దయచూడదు తనకింత దారిచ్చిన కణమున్
దయలేకను దండెత్తి నిర్
దయగా తా జేరిన ఇంటిని గూల్చి తా వెడలున్

**(కవి మారన – మార్కండేయ పురాణము)**

# వైరసోత్తర హరి వంశం

నర కుమార ప్రాణ నాళొత్తరణ కేళి
రణకేళి లయకేళి నూపిరార్పి,
కంసాలి కొలిమిలో నిప్పుల సెగ వోలె
కణజాలములన్నిటిని కలయ మాడ్చి
యేస్ టూ రిసెప్టారుల ఏర్పడ జూసి
జీవ కణములోజొచ్చి చిచ్చు రగిల్చి
రైబోజోములనెల్ల ఇంద్రజాలమున నిల్పి
మానవాళిని జ్వర మరణాల పాల్జేసి

వైరస విష రస సార వ్యర్థ కాసారముగ
శ్వాసకోశముల నీ్నట సొంతమున్ ముంచి
వెంటిలేటర్లతో వంటి ఇంటిని వంటిల్లు జేసి
మరణాల పాల్జేసె మనుషుల నిపుడు

నిలువంజాలుదురే జీవ ప్రాంగణములో ఈ కరోనా విక్రమో
జ్జ్వల విషంబు హాలాహలమైన శ్వాస స్థల హృదయ వ్యాపార
ముల విలయమొనర్చ మహారవము నొప్పన్ దర్పమే కూలి దు
ర్బలభద్రుడై దరిద్రుడై కదిపినంత నేడ్చు నీ నరార్భకుండున్

వికలవ్యూహ క్వారంటైను విధాభంగమై, ఐసోలేషను అపహాస్యమై,
శకలీ భూత శతాంగమై సామాజిక దూరము సహస్ర ఘటామానమై
సికతా వైద్య సేతువు విచ్చిన్న వలయమై చిందు చిందైన చందాన
వికటించగ కళదప్పిన నరుల గాంచి వికటాట్టహాసము జేసెనా కరోనా!

**(నాచన సోమన – ఉత్తర హరివంశము)**

# వైరస రాజీయము

గంగా వైరస విషవతీ తరంగిణులతి ఘోరంగా బారుచునుగ్రంగా
బొంగుచు, న్యూయార్కున్ గ్రొచ్చి గ్రుచ్చి భారంగా బాధించుచున్
సంగతుల్ నొనరింపు జూచు తీరంగా బార్శ్వ వ్యాపకంబై, బృహద్
భంగశ్రేణి పరంపరాక్రమణ భంగిన్ బారె నక్కోవిదు వైరస విషంబున్

ఆన వైచినట్లు పూని విష మంత్ర ప్రయో
గంబు చేసినట్లు, మృత్యువు దడి కట్టి నట్లు,
నిట్టవొడిచి యిరాను, యిటలీ, స్పెయిన్
బ్రిటను, బ్రెజిల్, యిత్యాది దేశాలు మట్టి గరచె

అనియె చైనా మా వుహాను కావచ్చును
జన్మస్థానమీ దుష్ట కరోనా వైరసుకు, కాని
మాకే దురుద్దేశము లేదు, మీ వైఫల్యము
మాపై నెట్ట మేము సహించమెన్నటికిన్

**(అనంతామాత్యుడు – భోజరాజీయము నుంచి)**

# వైరస మొల్ల రామాయణము

కరొనా వైరసులు కాంతియందు, విలయ వైరసులు విధి చేష్టలందు,
కరుణే లేని వైరసులు కాలమందు, వాహినీ వైరసులు వ్యాప్తి యందు
మరణా యుత వైరసులు మారుతమందు, రవిరాజ వైరసులు రణమందు,
తరుణమే లేని వైరసులు తాపమందు, ఏ మందూ లేని వైరసుల నేమందురో!

సుడిగొని కరోనాపాదములు సోకిన ధూళి వహించి సార్సు వచ్చె, నది మా
ర్పడ నొక మెర్సు రుగ్మత యయ్యెనట పన్నుగ నీతని విషపద రేణువు లి
య్యెద వడి మానవ నోడ సోక నిది ఎట్లగునో యని పరిశోధకుల్ సంశయాత్ములై
అడుగిడిరి గుహలందు గబ్బిలాల నాశ్రయించి చరించు కోవిదు భయంబునన్

గుహ బాసినయట్టి గుబులు కంటె
          వివిధ ల్యాబులలోన వేగి వేగి,
వీర శాస్త్రజ్ఞుల వివిధ టెస్టుల
          విసిగిన చిత్తంబు వీగి వీగి
తన దిక్కు లేమికై తల్లడిల్లుచు
          లోలోపల మిక్కిలి లోగి లోగి,
జన్యు మార్పులు జేయగ జేయగ
          జీవాయుధముగా దోగి దోగి,

వైరస దలచు కొంచు, వైరసుల మించు,
కోవిదునకై కొండలు లోయల నధిగమించు,
మానవ మాత్రుల అల్ప మనసు నెరిగి
కరోనా వైరసు దాల్చెను కోవిదు రూపున్

కంటిరి కరోనా స్పైకు వదనుని గబ్బిలాల పెంక, స్రవమ్ములన్,
కంటిరి పాజిటివు సెన్సు సింగిల్ స్ట్రాండెడు ఆర్ యన్ ఏ లను
కంటిరి క్యాప్సిడు ప్రొటీను కోటు, లిపిడు ఎన్వలపులన్ అచ్చెరువుగ
కంటిరి అత్యుగ్రోష్ణ రూపున్, జగమొండి, కఠినాత్ముడైన కోవిదున్

**(ఆతుకూరి మొల్ల – రామాయణము)**

# వైరసాముక్త మాల్యద

కాంచెన్ వైరసుడు తలక్రిందులనున్న శ్వాసా వృక్ష శాఖోపశా
ఖాంచజ్ఝట జీవ కణజాలమున్ యేస్ రిసెప్టారులున్న చోటులున్
దంచత్కీటకములిష్టపడు రక్త పత్రావళి ఆల్వియోలున్ ధ్వన్య ని
స్థంచారాత్త మహాశబ్దోపమ ఫల స్వాయత్వత్ శ్వాసవృక్షాజమున్

వంటి తొంటి నొప్పుల తో ఒడలు నిరుగ జేసి
        కుటిల వృత్తిని కూల్చు కుంతలంబు,
ధమనులు సిరలను ధగ ధగ దగ్ధమొనరించి
        వడిలించి సడలించు వదన వైఖరులను,
కనుబొమలను రెప్పలను కలత పరచి
        పాణి పాదములను బహు ఎర్రగా జేయు,
శ్వాసకోశములనిండ స్రావముల నింపి
        వెంటిలేటరు కొరకు వెర్రెత్త జేయు,

న్యుమోనియాతో క్షణక్షణము నుసురు దీసి,
రోగి నానాటికీ పెంజీకటి రేయిని జేరి
చవుకయైనట్టి చావు చచ్చు దాక
అగ్ని గా దహించి అణు బూదియై చల్లారు.

అహితుడుగా దేహము జొచ్చి
మహిని బోలు అతిథిని మరణ శయ్య నెక్కించి
యహి భయము వోలె జుట్టి
బహువిధముల బాధ బెట్టు కోవిదు భూతమిదె

త్రివిధోత్పాతము లొదవిన
నవని విభుడు విడువ వలయు నధిక ద్రవ్యం
బవని జన సుఖము కొరకు
పవన జనిత వైరస బలి హోమ విధులకెప్పుడున్

**(శ్రీకృష్ణ దేవరాయలు–ఆముక్తమాల్యద)**

# వైరస యాంటీబాడీయము

కొందరు వైరసు వార్త కొనసోకినంతనే
కొందరు కాస్తంత గురుతు తెలిసి,
కొందరు వైరస నిర్ఘోషంబు లాలించి
కొందరు కరోనా బృందమరసి,
కొందరు నాసికా కోలాహలంబున
కొందరు తుమ్ముల కోటి దీక్షన,
కొందరు దగ్గుతో గుణటంకృతులు విన
కొందరు ఆయాస కలత జెంద,

కొందరికి రెండు వేటుల వొళ్ళు చల్లబడి
కోవిదు నిర్దేశ రక్తము కొంత విరిగిపార
ఐ సి సి యూ లోన ఐసోలేషను లోన
మార్పు లేకయె మడిసిరి మనుజ విభులు.

తలపంజొప్పెడి యొప్పెనప్పుడు కోవిదు వైరస జైత్రయాత్రాసము
త్కలికారింఖ దసంఖ్య సంఖ్య జయవత్కంఖాణ రింఖావిశృం
ఖల సంఘట యాంటీబాడీ పరాగ రాగపటలాక్రాంతంబుమిన్నేరన
ర్గళ భేరీరవ నిర్గళత్ గగనరేఖాలేప పంకాకృతిన్ మెరసె కరోనా!

జవవద్ఘోటక జీవ కణములన్ రజస్సంక్రాంతిచే నింకించి బహు సిం
ధువులన్ గ్రమ్మర శ్వాసనాపి నుర్వికిన్, దివికిన్ మధ్య బతుకు నిల్పి
నవ నిర్యాణము వెంటిలేటరు గొట్టాలలో కొట్టుకుపోవునపుడు, ఊర్ధ్వ ప్రాణా
ర్ష విధిన్ జీవ దానము జేయ యే మందులాక్సిజనులీ జనులను రక్షించునో!

**(పింగళి సూరన– రాఘవ పాండవీయము)**

# వైరస వసు చరిత్ర

అందరికి అందుబాటులోనున్న అజిత్రోమైసిను
అజిత జిత విజిత జడ్ పతాక కాగ కాగ,
మలేరియా చలిజ్వరానికి భలేగా పనిజేయు
క్లోరోక్విను క్వీనుగా కోలాటమాట లాట,
ఎయిడ్సు వ్యాధికి వాడు యాంటీ వైరసు
మందులు మందులుగ పనిచేయు ఆశ ఆశ,
రక్త నాళముల గడ్డ కట్టిన రక్తమును కరిగించు
హెపారినుపై హెచ్చిన చూపు చూపు

అన్ని జ్వర వేదనల కా పారాసిటమాలు,
ధమాలుమనె గుండెకు, మూత్రపిండాలకు,
యాస్ప్రిను, స్టెరాయిడ్లు, ప్లాస్మా, యాంటీబాడీలు
ఏదీ కుదరకబోతే యెక్కునా వెంటిలేటర్లు!

ఆ నగజాత ఈ కరోనా, యా గబ్బిల దేవత లీమె వాహినులా
మానవనాథ శ్వాసకోశమీ కోవిదు నివాసమిప్పుడు యీ జీవ
బాణము వైరసమౌళి సంచరించు మణి గృహము ఈ కొలంకు లీ
కోనలు, ఈ రైబోజోములు కరోనా ప్రతిసృష్టికి విహారరంగముల్

గుహరాజ తనయుడు కోవిదు
గుహల కాలమున్ దాటి యూడిపడెన్ నిజరూపాన
గుహలు విడిచి గృహములందు
గుహాతీతముగా గృహస్తుల వ్యాధి గ్రస్తుల గావించెన్

**(రామరాజభూషణుడు – వసుచరిత్ర)**

# వైరస యయాతి చరితము

ఇది కోవిదు చెలరేగగ క్వారంటైనులో
నిర్మానుష్యమైన నగర వీధి,
వీరలు ఉదయాననే లేచి వీధులన్నియు ఊడ్చి
నగర మద్దముగ జేయు నారీమణులు,
ఇచట శ్రమించు వీరె పారిశుద్ధ్య కార్మికులు
చెత్త నంతయు నెత్తి చెడును తొలగింతురు,
కాయగూరలు దెచ్చి కాళ్ళరుగుతూ తిరిగి
జీవనము సాగించు వీళ్ళు చిరు బేహారులు,

ఆరుగాలము శ్రమించు రైతులు వీరు,
వృత్తి నైపుణ్యమున్న వివిధ పనులవారు,
వలస కార్మికులు ఎల్లలు దాటిటు వచ్చినారు,
అందరి వదనాల నున్నదీ వైరసాందోళన!

తనదగు తెల్ల వర్ణమున్, ఫినాయిలు పరిమళాలున్న గంభీర భ
వనమందు తెల్ల కోటు ధారులు, మెడలొ స్టెతస్కోపున్న పన్నగధరులు
జెనకగ వచ్చి వైద్యపు కోటలోన వైవిధ్య చికిత్సలన్ నివారణలన్
గనుగొని రోగి జరా మరణ భయంబు నుడిగించెదరు ధన్వంతరులై....

పలుకుల పాలక దొరలన
నలు మొగములు పూని కరోనా నాట కట్టించుటకై
దొలుచు మినుకులు తెలిపిరి
వెలయగు ప్రాణముల గాచి ప్రజల వేదన తీర్చుచున్

**(పొన్నెగంటి తెలగన్న – యయాతి చరిత్రము)**

# వైరస ఉత్తరాయణం

ఐనను జనులాడెడి కరో
నానోక్తులు వినదలంచి నన్నడిగిన మీ
యానకు వెరచి గణించెద
వినుము పౌరుల పలుకుల్ వైరస భయమునన్

వినివిని నే వేసరితి వీధుల వీధుల నిట్టి దృశ్యమానములే
యనుకొనువారలు ఐసోలేషను వద్దను వారు, ఆర్థిక శాస్త్రజ్ఞులు
మనము మనూళ్ళకుంబోయి పస్తులుండెదమను వలస కార్మికులు
విని విని విసిగెత్తి నీ వివిధ స్వార్థ ప్రేలాపనలెల్ల వీనుల బడంగన్

ఈ దుర్ని మిత్తముల ఫల
మీ దుఃఖము సేయకున్నె యీ దుఃఖములా
పాదింప కోవిదు తలంచి
కాదే యా కరోనా వ్యాధి గలిగించుటయున్

**(కంకంటి పాపరాజు - ఉత్తర రామాయణము)**

# వైరస వేమన శతకము

రానిది కోరిన రాదది
రానున్నది కోరకున్న రానేవచ్చున్
తానెంత చింత జేసిన
కానున్నది కాకపోదు కదరా కరోనా!

కరోనా వైరసులన్ని నొక్క పోలిక నుండు
చూడ చూడ రోగాల జాడ వేరు
వైరసులందు విష వైరసులు వేరయా
విశ్వకోవిదు నామ వినుము కరోనా!

కరోనా యనెడు మంత్రము
మారకమని యెరిగి యాంటీ వైరస మందుల
సారము గ్రోలని నరునకు
చేరువగును పరమపదము వేగమె కరోనా!

**(వేమన – వేమన శతకము)**

# వైరసుమతీ శతకము

వైరసు తా వచ్చిన వచ్చు
వైర వైతాళికునివోలె, మారుతమువలెన్
వైరసు తాపోయిన పోవు
వైరి వైతరణిలో నిను ముంచు వైఖరిని కరోనా!

తన వైరసే తన శత్రువు,
తన యాంటీబాడీలు తనకు రక్ష, డోలో చుట్టంబౌ
తన గృహమె తన స్వర్గము
తన నిర్లక్ష్య మశుభ్రతలు నరకమంద్రు కరోనా!

ఎప్పటికెయ్యది ప్రస్తుత
మప్పటికా మందులేసి వ్యాక్సీనుల బుచ్చుకొని,
నొప్పించక తా నొవ్వక
తప్పించుకు తిరిగెడి వాడిని తన్నుము కరోనా!

**(బద్దెన భూపాలుడు – సుమతీ శతకము)**

## వైరస కవిత

వైరసు ఎక్కువా లేక బాక్టీరియా
ఎక్కువా అనే సమస్య అభేద్యం
అయినా మందూ వ్యాక్సీను పరంగా
నేనంటా రెండూ నీకే సరైన వైద్యం

**(శ్రీశ్రీ)**

## వైరసు పిశాచము

ఓ కోవిదు పిశాచమా! కానరాదు
నిన్ను బోలిన వైరసు మాకెన్నడేని
జన్యువుల దెంపి జ్వరమును నింపినావు
నా దేహప్రాంగణమే కోటి వైరస కరోనా

**(దాశరథి – అగ్నిధార)**

## వైరసాస్త్రమయం

వైరసాస్త్రమయం కానే కాదనుకోడం నిరాశ
ఉదయించి అలానే వుంటే మృత్యు గోస,
ఈ చీకటి వుండదు, ఆ వెలుతురూ నిలవదు
చీకటిలో కను విప్పని వారికి వెలుతురంటే బూచి
వెలుగులో కను తెరిచిన వారికి చీకటంటె పిశాచి
ఇదే జరుగుతూ వచ్చింది, ఇంతకు ముందూ వచ్చింది
వైరసు ఇకముందూ వస్తుంది, వచ్చి అలానే పోతుంది

**(కాళోజీ నారాయణరావు)**

# మద్యందిన మార్తాండులు

బారులుతీరితిమి బారులముందు బహు సౌమ్యముగ సామాజిక
దూరము పాటించుచున్, బీరులకు తూగూరు భక్త కబీరులము
సారము నిండిన సారాయే త్రావెదమీ నిస్సార లాక్ డౌనులో
భారము మాది మీ ఋణముల్ తీర్చగ ఎక్సైజు ఖజానా నింపుచున్

కరొనాకు విరుగుడు తెలియదు
భరోసాలేమి యివ్వలేదు మీరు భయముతో చంపిరి గాని,
తరుణోపాయము తెల్వనపుడు
తెలిసిన మా మందునేల తగదంద్రు తెలియజెప్పుడీ వేళన్

మద్యం ధరెంతైతే నేమయ్యా?
మద్యందిన మార్తాండులము మద్యప్రదేశు మాది
మధ్యంతర యెన్నికలొస్తె
మద్యమోద్యమ సారథి మద్యాధీశున కే మా వోటు సుమీ!

బారులు తెరిచినవాడే బీరులు పోయును సారా సారములెరిగినవాడికి
దారులు తెలియును సామ్రాజ్యపు పోరులో గెలియు తీరులు తెన్నులున్,
సారులు, బాటసారులు, అర్థ శాస్త్రజ్ఞులు, రాజకీయులు కాల తత్త్వ వి
చారులు యిచ్చిన డబ్బు తిరిగి పుచ్చుకొను మార్గము కనుగొంటిరి గాదె!

✧✧✧✧✧

# అర్థమవుతుందా నీకు!

అల వెంకటాపురంలో వైజాగ్ నగరిలో నామూల యల్ జీ ఫ్యాక్టరీలో
పల బాయిలరాంతర్వాయు సరః ప్రాంతేందు పీడనాధిక చక్ర విషఫలో
త్పల పర్యంతబాధిత విషాదమున గ్రుందు ఆపన్నులన్ గాంచి వి
హ్వాలులైరి మానవేంద్రులు రానున్న బహు దుర్ఘటనలనూహించుచున్

గోరుచుట్టపై రోకటిపోటు
తీరున వినవచ్చెనో దుఃఖ వార్త రైలు పట్టాలపై మృత్యు
ఘోరఖడ్గంబుత్తరించిన జీవ
దారముల కండెలు కానవచ్చె దారుణ రణస్థలిం బోల్చుచున్

పిరికిం జెప్పరు లాక్‌డౌనులో బంధింపబడుదుమన్న భయ భ్రాంతులై
పరివారంబున జేర కటిక చీకటింబడి పారిపోదురీ వలస ప్రాణులు మార్గాం
తరమేమియు తోచక సొంతూరికి పోవు వివాదప్రోత్థితాభిలాష విస్తరించగాన్ జా
తర ముగిసిన క్షణమే జాగుసేయక పోవు జానపదులవోలె అత్యుత్సాహులై!

మనల్ని మనం బాగుచెయ్యక
మనకేవో యితర దేశ పెట్టుబడులొస్తే మన గమనం సాగేనా?
మనల్ని బాగు చేసేందుకు
మనవూరొస్తాడా ఎవడన్నా మందబుద్ధి మనుగడ కోసం?

పనిచెయ్యక తిని కూర్చును
పనిదొంగల కాలమిది పరికించంగన్, పైరాబడి లేకుండా
పనిచెయ్యని పాపాత్ములకు
పనిష్మెంటిచ్చెడి కాలమెప్పుడు వచ్చునొ కదా కరోనా!

లాభాపేక్షతోనె నడుచును
ప్రభాతమునుండి ప్రజల పలుద్యోగ విజయముల్, చట్ట
సభాంగణమునె వెలుగును
శోభాయమానముగా బడ్జెట్టును సౌఖ్యముగ పంచుకొను రీతుల్

అవినీతున్నంతకాలము త
ప్పవీ యాకస్మిక ప్రమాదముల్, పైన నిర్లక్ష్యము తోడైనపు
డవి చవిచూపుమనకత్యం
త వినాశకర విపత్తుల ప్రమత్తులమైన మరు క్షణములోనన్

✧✧✧✧✧

# కరోనా మందు కాలము

ఎప్పటికెయ్యది దొరికిన
అప్పటికా మందు గొట్టి లాక్‌డౌను ఎత్తిన వెంటనే
నొప్పింపక లైన్లో నిలవక
తెప్పించుకు తాగువాడు ధన్యుడు సుమతీ!

చెల్లియొ చెల్లకొ తమరు తాగిన మందుసీసాలు జూచిరందరున్
లొల్లి గతించు నేడు, నను డ్యూటీకి పంపిరి నిను సెట్రైటు సేయ, నీ
వొళ్ళును కళ్ళునుం కుళ్ళ పొడిపించు కుందువొ బిల్లిచ్చు కొందువొ
వెళ్లి లైనులొ నిలబడుదువొ ఏర్పడ జెప్పుము మంద్భాగ్యేశ్వరా

కమ్మని బీరందించు కరములు కరములు
జిన్నును వర్ణించు జిహ్వా జిహ్వా,
సురషాపును జూచు చూడ్కులు చూడ్కులు
సీసాకాయికి మొక్కు శిరము శిరము,
విస్కీ నాకర్ణించు వీనులు వీనులు
మధుపాత్ర దవిలిన మనము మనము,
బారునకు నడిపించు పదములు పదములు
ఇప్ప సారాయి మీది బుద్ధి బుద్ధి,

రమ్ము రమ్మని చింతించు రోజు రోజు,
సారా రహస్యము చెప్పు చదువు చదువు,
చీర్సు చీర్సు చెప్పెడి గురుడు గురుడు,
తనకు కంపెనీ యిమ్మనెడి తండ్రి తండ్రి.

ఎంత తాటికల్లు వృధా అయ్యెనో కదా
చిమ్మచీకటి లాకుడౌను చిక్కులందు,
ఎన్ని కాక్‌టెయిల్ పార్టీలింకిపోయెనోగదా
క్వారంటెయిను ఐసోలేషను కాలమందు,
ఎన్ని బీరు బాటిల్సు ఈడేరెనోగదా
దొంగచాటు వ్యాపార ద్రోణులందు,
ఎన్ని సారా పాకెట్లు ఎండిపోయెనొగదా
కరోనా కష్ట కలి కాలమందు,

ఎంత బ్రాంది, వోడ్కా, ఎంత ఫారిను సరుకు
ఎంత గోవా ఫెని, ఎంత రమ్మెంత తాటికల్లు
ఒక్క వైరసు దెబ్బకు వొదిలెననుకుంటె
షాపులోపెను జేయ ప్రభుతకు షాకు గొట్టె;

పంచ మకారములతో ప్రపంచము పరిగెత్తుచునున్నది నిజము కావున
పంచుడు జనులకు వీలైతే మాంస, మత్స్య, ముద్రా, మైథునముల్ కాకున్న
పంచేంద్రియాది వశీకరణ మద్యమును పారించుడు తక్కినవన్ని తామే వచ్చును
పంచత్వము ప్రసాదించు ప్రజలకు; నింపును ప్రభుత్వ ఖజానాల నిశ్చయముగాన్

మందున్నవాడు మందు భాగ్యుడు
మందు దొరకనివాడు మందభాగ్యుడు గావున
మందోరాజా భవిష్యత్తనిరి
మందహాసము కన్న మందుహాసమె మిన్న గాగన్

ఎవ్వనిచే జనించు ఈ మందెవ్వని లోపలనుండు సంలీనమై,
ఎవ్వడు రెడ్‌జోనులో వోపెను జేసిన వీరుడు, మందేశ్వరుడెవ్వడు,
ఎవ్వడుద్దర మద్యము పోయునెవ్వడు, ధర పెంచునెవ్వడు, వా
డెవ్వడు సర్వము కరోనా కాలమందు, వాడినే శరణంబు వేడెదన్

మందున్నది కులమందు, మతమందు, వర్గమందు, నిజమందు, అబద్ధ
మందన్నిటియందున్, మందులోనున్న వాడికి క్వారంటెయినైసోలేషను లోక
మందున్న భ్రమలో వశించునుగాన సంసారమందీదును సౌలభ్యముతోన్, ఆ
మందునిచ్చి ఆదుకున్న ప్రభుత్వ తత్త్వ విచారము బహు దొడ్డది చింతింపగన్

సిగరొత్తుల ధర పెంచిరి
అగరొత్తులవలె నూదు ఆకతాయిలు తగ్గిరే జగాన?
నగరములూళ్ళు నేడు సారా
సాగరములాయె సకల బ్రాండ్ల మకర తరంగములై-

భయ కరోనా నేడుభయ ఫల ప్రసాదమైనది మందులకు కామందులకు,
దయతొ దక్షిణ హస్తాన ధనమునిచ్చి, చక్ర వడ్డీతో సహా వసూలు చేయ
నయమున వామ హస్తాన; ఒక చక్కని యూహ ఇది, మీరివ్వని కరుణా
మయ మనశ్శాంతిని తానిచ్చినది మాకు, మీకు ధనమున్ ఉభయతారకమై-

✧✧✧✧✧



## Dr. LANKA SIVA RAMA PRASAD

M.B.B.S; M.S. GENERAL SURGERY
M.Ch. CARDIOTHORACIC SURGERY
Fellow in VASCULAR SURGERY
Post graduate Diplomate in Human Rights
Post graduate Diplomate in Television Production
Cell animation Specialist- Heart Animation Academy
Computer Animation Specialist- Pentafour- Chennai
Web Engineer and Web Designer- Web City- Hyderabad
Fellow of Indo- Asian Poetry Society
Founder of Writer's Corner / Srijana Lokam
Columnist - Andhra Jyothi (Nivedana)
Founder of Waves (Warangal Aids Voluntary Educational Society)

---

## I. తెలుగు కవిత్వం – Poetry (Telugu)

1. ఆల్కెమీ – Alchemy (2002)
2. వానమబ్బుల కాంతిఖడ్గం – Vaana Mabbula Kanthi Khadgam (2003)
3. టీకప్పులో తుఫాన్ – Tea Kappulo Toofan (2004)
4. తంగేటి జున్ను – Tangeti Junnu (2008)
5. కుయ్యో–మొర్రో శతకం – Kuyyo – Morro Satakam (2014)
6. భైరవ శతకం – Bhairava Satakam (2014)
7. కర్కాటకం – Karakatakam (Cancer) (2015)
8. ఒక సరస్సు–అనేక హంసలు – Oka Sarassu – Aneka Hamsalu (2015)
9. మరణశాసనం – Marana Saasanam (2015)
10. శ్రీ లలితా సహస్రనామ స్తోత్రం – Sri Lalitha Sahasranama Stotram (2016)
11. కుంకుమ భరిణె – Kumkum Bharine (2019)
12. కోవిడ్–19 ప్యారడీలు – Covid-19 Parodies (2020)
13. మహావాక్యం – Mahavaakyam (2021)
14. గాయపడిన జింక పిలుపు – Gayapadina Jinka Pilupu (2022)
15. తెలంగాణ – Telangana (2023)
16. అనంత చిత్రకవితా స్రోతస్విని – An Endless Stream of Poetry (2023)
17. హైకూలు – Haiku (2023)

## II. Poetry (English)

1. How to be happy (Philosophy) (2002)
2. In Search of Truth (Novel) (2005)
3. Shades (2005)
4. The Twilight Zone (2008)
5. Soundarya Lahari - Sankaracharya's Soundarya Lahari (2012)
6. Potana's Bhagavatam (2013)
7. Modern Bhagavadgita (2015)
8. The Guerdon of Poesy (2016)

9. A New Vigilance Whistle! (2016)
10. The Pendulum Clock (2017)
11. How to Cook a Delicious Poem (2017)
12. Windows and Apples (2017)
13. The Haste Land (2017)
14. Bees Need No Invitation When Flowers Bloom... (2017)
15. Journey to Manasa Sarovar (2017)
16. My Poem is My Birth Certificate (2017)
17. Prima ballerina- Roberta di Lara (2018)
18. The Casket of Vermilion- The legend of Sammakka- Sarakka (2018)
19. The Making of Mahatma - (Collector's Edition) (2019)
20. An Epic of Kashmir (2019)
21. The Songs of Annamayya (2019)
22. Penning with Penguins (Antarctica) (2019)
23. Trident (Love, War and Peace) along with Maria Miraglia, Ayubkhawar (2020)
24. Poetravelogue (2020)
25. Wow- Supercalifragilisticexpialidocious (2020)
26. The Lost Songs of a Lone Traveler! (2020)
27. Yuddhopanishad (The Upanishad of War) (2020)
28. The Legend of Lady Yang Guifei- China (2020)
29. Tjukurpa- (Australian aboriginal stories- poetry) Dream Time - Every When) (2020)
30. Che Guevara (2021)
31. Coffee - Poems (2021)
32. The Tortured Artist (2021)
33. Apoorvam - Limericks (2022)
34. Poetravelogue Jorden (2023)

## III. కథలు–నవలలు–వ్యాసాలు (తెలుగు) - Stories, Novels, Essays... (Telugu)

1. సత్యాన్వేషణలో – నవల – In Search of Truth (Novel) (2002)
2. జీనోమ్ – నవల – Genome (Biotechnology Novel) (2003)
3. సంఖ్యాశాస్త్రం – Sankhya Sastram (Numerology) (2003)
4. డాక్టర్ జయదేవ్ కార్టూన్లు – Dr. Jayadev Cartoons (2003)
5. స్వప్నశాస్త్రం–1 – Swapna Sastram (Dreams-1) (2004)
6. అక్షరార్చన – Akshararchana (philosophical essays) (2013)
7. దీప నిర్వాణ గంధం (మృత్యువు) – Deepa Nirvana Gandham (Death) (2013)
8. కత్తి అంచుపై – నాయిర్ కథలు – Katti Anchupai (Noir Stories) (2013)
9. ప్రపంచ ప్రసిద్ధ కథలు – World Famous Stories (2014)

10. ఛుప్ కె ఛుప్ కె – స్త్రీల వ్యాధుల కథలు (Woman Diseases) (2018)
11. స్వప్నశాస్త్రం-2 -కలలు-పీడకలలు – Kalalu-PeedaKalalu (Dreams-2) (2018)
12. కథలు-కవితలు - Kathalu – Kavitalu (2018)
13. కోవిడ్-19 – నవల – COVID-19 - Biotechnology Novel (2020)
14. వైరసులు-వాక్సీనులు – నవల – VIRUSES – VACCINES (2020)
15. అయిదో అశ్వికుడు – నవల – The fifth horseman (2020
16. కరోనా కత్తిఅంచుపై – నాయిర్ కథలు (Noir Stories) (2021)
17. డాక్టర్ విక్రమార్క-కరోనా బేతాళ కథలు (Corona Stories) (2021)
18. ప్రపంచ రాజకీయ సింహాసన ద్వాత్రింశిక – 32 కథలు (2021)
19. ప్రపంచతంత్ర కథలు – Prapanchatanthra Kathalu (2022)
20. పంచతంత్ర కథలు – Panchatanthra Kathalu (2022)
21. 1001 అరేబియన్ రాత్రుల కథలు-1 (1001 Arabian Nights-1) (2022)
22. 1001 అరేబియన్ రాత్రుల కథలు-2 (1001 Arabian Nights-2) (2022)
23. 1001 అరేబియన్ రాత్రుల కథలు-3 (1001 Arabian Nights-3) (2023)
24. 1001 అరేబియన్ రాత్రుల కథలు-4 (1001 Arabian Nights-4) (2023)
25. 1001 అరేబియన్ రాత్రుల కథలు-5 (1001 Arabian Nights-5) (2023)
26. 1001 అరేబియన్ రాత్రుల కథలు-6 (1001 Arabian Nights-6) (2023)

## IV. అనువాదాలు – ఇంగ్లీషు నుంచి తెలుగులోకి
## Classics (English to Telugu)

**గ్రీకు సాహిత్యం (Greek Literature)**

1. ఇలియాడ్ – Iliad (Homer) (2011)
2. ఒడిస్సీ – Odyssey (Homer) (2011)
3. ఎపిక్ సైకిల్ – Epic Cycle (Homer) (2011)
4. Three Greek Tragedies (ఎడిపస్ రెక్స్, ఏంటిగోని, ది ట్రోజన్ విమెన్) (2014)
5. శాఫో కవిత్వం – The Poems of Sappho (2017)
6. ఇది విలువైనది – The Axion Esti (Odysseus Elytis) (2017)
7. సెంచరీ ఆఫ్ లవ్ – Century of Love (Roula Pollard) (2017)

**లాటిన్ సాహిత్యం (Latin Literature)**

1. ఈనీడ్-వర్జిల్ – Aeneid (Virgil) (2012)
2. డివైన్ కామెడీ – డాంటే – Divine Comedy (Dante) (2012)

**జర్మన్ సాహిత్యం (German Literature)**

1. ఆత్మను అమ్మిన మానవుడు – Faust - Goethe (2014)
2. కాలి నడకన ఆర్కాడియాకు – Barefoot to Arcadia - Aprilia Zank (2018)
3. రిల్కె కవిత్వం – Rilke Poetry (2023)

**నార్డిక్ సాహిత్యం (Nordic Literature)**

1. పెద్దవ్వ చెప్పిన కథలు – Poetic Eddas (2020)

**సుమేరియన్ సాహిత్యం (Sumerian Literature)**

1. ఇనాన్నా – Inanna (2018)
2. గిల్గామేష్ చరిత్ర – The Epic of Gilgamesh (2019)

**అమెరికన్ సాహిత్యం (American Literature)**

1. ఛార్లెస్ బుకొవ్‌స్కీ – Charles Bukowski Poetry (2023)

**ఫ్రెంచి సాహిత్యం (French Literature)**

1. ఫ్రెంచి కవిత్వం – French Poetry
2. కంటక పుష్పాలు – Le Flures du Mal-- Charles Baudelaire
3. రూసో ఆత్మకథ – Confessions (Jean-Jacques Rousseau) (2023)

**పర్షియన్ సాహిత్యం (Persian Literature)**

1. మస్నవి–1 జలాలుద్దీన్ రూమి - Masnavi- Rumi (2015)
2. పక్షుల సభ – ఫరీదుద్దీన్ అత్తర్ – Birds Conference - Attar (2015)
3. జరాతుష్ట్రుడి గాథలు – Zoroster- Gathas (2016)
4. మస్నవి–2–6 జలాలుద్దీన్ రూమి - Masnavi- Rumi 2-6 (2016)
5. మధుశాల – రుబాయిలు – Omar Khayyam (2016)

**రష్యన్ సాహిత్యం (Russian Literature)**

1. రసధుని – Russian Poetry (2015)

**మెక్సికన్ సాహిత్యం (Mexican Literature)**

1. మెక్సికన్ సాహిత్యం – Mexican Poetry (2017)

**లాటిన్ అమెరికన్ సాహిత్యం (Latin American Literature)**

1. లాటిన్ అమెరికన్ కవిత్వం – Latin American Poetry - Part-1 (2022)
2. లాటిన్ అమెరికన్ కవిత్వం – Latin American Poetry - Part-2 (2022)
3. లాటిన్ అమెరికన్ కవిత్వం – Latin American Poetry - Part-3 (2022)
4. లాటిన్ అమెరికన్ కవిత్వం – Latin American Poetry - Part-4 (2023)
5. లాటిన్ అమెరికన్ కవిత్వం – Latin American Poetry - Part-5 (2023)
6. లాటిన్ అమెరికన్ కవిత్వం – Latin American Poetry - Part-6 (2023)
7. లాటిన్ అమెరికన్ కవిత్వం – Latin American Poetry - Part-7 (2023)
8. లాటిన్ అమెరికన్ కవిత్వం – Latin American Poetry - Part-8 (2023)

**స్పానిష్ సాహిత్యం (Spanish Literature)**

1. పాబ్లో నెరుడా కవిత్వం – Pablo Neruda Poetry (2017/2019)
2. లోర్కా "ప్రేమ–మృత్యువు" – Frederick Garcia Lorca's "Love-Death" (2017)

3. స్పానిష్ కవిత్వం – Spanish Poetry (2022)
4. స్పానిష్ స్వర్ణయుగ కవిత్వం – Spanish Golden Age Poetry (2022)

**టర్కీ సాహిత్యం (Turkey Literature)**

1. టర్కీ కవిత్వం – దివాన్ కవిత్వం – Turkish Poetry (2022)
2. బోనులో సింహం – నజీమ్ హిక్మెత్ – Nazim Hikmet Poetry (2022)
3. దేహరహితంగా – Leyla Isik Poetry (2022)
4. నజీమ్ హిక్‌మెత్ కవిత్వం – ఏడు భాషలలో (2023)

**తమిళ సాహిత్యం (Tamil Literature)**

1. తమిళ సరస్వతి అందెల రవళి – Sangam Poetry (2013)
2. శిలప్పదికారం – Silappadikaram - Illango Adigal (2015)
3. మణిమేఖల – Manimekhala - Sattanar (2015)

**కాశ్మీరీ సాహిత్యం (Kashmir Literature)**

1. లల్లాదేవి వాక్కులు – Lal Ded - Vakhs (2019)

**హిందీ సాహిత్యం (Hindi Literature)**

1. మధుశాల – Madhusala- Harivams Roy Bachchan (2016)

**ఉర్దూ సాహిత్యం (Urdu Literature)**

1. గాలిబ్ గీతమాలిక – Ghalib Ghazals (2022)

**పోలండ్ సాహిత్యం (Poland Literature)**

1. పోలండ్ కవిత్వం – Ten Color Rainbow - The Poems from Poland (Bilingual) (2018)
2. తొలి వాన కురిసిన తరువాత.... Jak Ziemia Po PierwszymDeszezu (2018)
3. క్షణాలు – Moments - AlicjaKubreska (2018)
4. అంతరించిన దీపాల ప్రపంచం – The World of Extinct Lamps - Izabela Zubko (2018)
5. పవిత్ర త్రిమూర్తిత్వం – Izabela Zubko - The Holy Trinity (2019)
6. హైకూ కవితలు – Krzysztof Kokot - Around the Haiku (2019)
7. జీవిత రహస్యాలు – Juliusz Erazm Bolek - The Secrets of Life - A Calendar in verse (2019)
8. అయిదవ ఋతువు – Agnieszka Jarzebowska - The Fifth Season (2019)
9. నీలి నిరీక్షణ – Bozena Helena Mazur-Nowak's - Blue Longing (2019)
10. సంచార గాయని – I am a Troubador - Renata Cygan (2019)
11. సూర్యుడిలా స్పష్టంగా – Jasne Jack Stonce (2019)
12. (కాదు) నా కవిత – Alicja Kuberska's (Not) My Poem (Telugu) (2021)
13. మంచు కురిసిన తరువాత – Alicja Kuberska (2022)
14. నా జీవితపు పదముద్రలు – Bozena Helena Mazur-Nowak (2023)

**జపాన్ సాహిత్యం (Japan Literature)**

1. జపనీయుల కవిత్వం – Japanese Poetry (2022)
2. జపనీయుల కవిత్వం-2 – Japanese Poetry-2 (2022)

**చైనా సాహిత్యం (China Literature)**

1. మూడు రంగుల కుంచె – China Classical Poetry (2019)
2. యాంగ్ గ్యుఫీ కథ – The Legend of Lady Yang Guifei (2020)

**తైవాన్ సాహిత్యం (Taiwan Literature)**

1. తైవాన్ ఆడపడుచు – Tayouan Pai Pai- Yaw-Chin Fang (2018)

**ఈజిప్ట్ సాహిత్యం (Egypt Literature)**

1. పరమాత్మునిలో ఐక్యమవుదాం – Lets be one in The One - George Onsy (2018)
2. ప్రాచీన ఈజిప్ట్ గాథలు – Ancient Egypt Stories (2021)

**ఫిలిప్పీన్స్ సాహిత్యం (Philippines Literature)**

1. పదివేల పంక్తులు – Ten Thousand Lines - Edwin Cordevilla (2017)
2. ఈడెన్ పూల వికాసం – Eden Blooms- Eden S. Trinidad (2019)
3. ఫిలిప్పీన్స్ జానపద గాథలు – Philippines Folk Tales (2023)

**ఆస్ట్రేలియా సాహిత్యం (Australia Literature)**

1. చిరుగాలి నా ప్రేమికుడు – The Wind My Lover- Ade C. Manila (2018)
2. నా లోపలి నిశ్శబ్దం – The Inner Quiet - Deepa Chandran Ram (2019)

**ఘనా సాహిత్యం (Ghana Literature)**

1. జీవితానికి అసలైన అర్థం – The Real Meaning of Life - Dr. Rashid Pelpuo (2018)

**మొరాకో సాహిత్యం (Morocco Literature)**

1. దీర్ఘ రెక్కల శ్వాస – The Long-Winged Breath- Oulaya Drissiel Bouzadi (2019)

**లెబనాన్ సాహిత్యం (Lebanon Literature)**

1. నాజీనామన్ కవిత్వం – Naji Naaman Poetry (2019)

**బ్రూనై సాహిత్యం (Brunei Literature)**

1. సున్నిత హస్తాలు – Smooth Hands- Sosonjan A. Khan (2018)

**మలేషియా సాహిత్యం (Malaysia Literature)**

1. ఆణిముత్యాలు – Pearls of Wisdom- Pramila Khadun (2018)

**కెనడా సాహిత్యం (Canada Literature)**

1. అలలపై స్వారీ – Riding the Tide- Ashok Bhargava (2018)

**ఇటాలియన్ సాహిత్యం (Italian Literature)**

1. గులాబీ మేఘాల గ్రహలోకం – The Planet of Pink Clouds - Sergio Camellini (2019)

2. నాట్యం చేసే గాలులు – Dancing Winds- Maria Miraglia (2018)
3. రంగురంగుల సీతాకోకచిలుకలు – (Maria Miraglia) (2022)

**నేపాల్ సాహిత్యం (Nepal Literature)**

1. సూర్యరశ్మి – Sun Shower- Krishna Prasai (2021)

**పాకిస్తాన్ సాహిత్యం (Pakistan Literature)**

1. స్వర సమ్మేళనం – Symphony and Other Poems - Ayub Khawar (2021)

**ఆంగ్ల సాహిత్యం (English Literature)**

1. పారడైస్ లాస్ట్ & పారడైస్ రిగెయిన్డ్
(Paradise Lost & Paradise Regained) John Milton (2012)
2. తీర్థయాత్రికుని ప్రగతి – Pilgrim's Progress - John Bunyan (2012)
3. క్రీస్తు అద్భుత గీతాలు (ChristuAdbhutaGeethalu) (2013)
4. విలియం బ్లేక్ కవిత్వం – William Blake Poetry (2014)
5. టి.ఎస్. ఎలియట్ కవిత్వం – T.S. Eliot Poetry (2014)
6. నాందేవ్ ధసాల్ కవిత్వం – NamdeoDhasal Poetry (2014)
7. డబ్బు మనిషి – DabbuManishi (Money Poetry) (2014)
8. శాంతియుద్ధం – Santi Yuddham (War-Peace) (2014)
9. జలపాతం – Jalapatam (Eighteen English Poets) (2015)
10. క్రీస్తు నడిచిన దారిలో (The Path of Christ) (2015)
11. జీవితం – Emily Dickinson Poetry - Part I (2016)
12. ప్రేమ – Emily Dickinson Poetry - Part II (2016)
13. ప్రకృతి – Emily Dickinson Poetry - Part III (2016)
14. కాలము – శాశ్వతత్వము – Emily Dickinson Poetry - Part IV (2016)
15. ఒంటరి జాగిలం – Emily Dickinson Poetry - Part V (2016)
16. శతరూప - Sataroopa- A.K. Khanna (2016)
17. సౌగంధిక – Sougandhika (Master Poems in English-1) (2017)
18. తూర్పు–పడమర (Master Poems in English-2) (2017)
19. ప్రేమ కురిసిన వేళలో... (Master Poems in English-3) (2017)
20. వాళ్ళు ముగ్గురూ (Master Poems in English-4) (2017)
21. అలనాటి కొత్తగాలి (Master Poems in English-5) (2017)
22. మంచు తుఫాన్ (Master Poems in English-6) (2017)
23. ఎండా–వానా (Master Poems in English-7) (2017)
24. పిల్లనగ్రోవి పిలుపు (Master Poems in English-8) (2017)
25. దివ్య వస్త్రాల కోసం(Master Poems in English-11) (2017)
26. మధుశాల – Rubaiyat- Edward Fitzgerald (2018)
27. అల్లంత దూరాన ఆ పాట వినవచ్చె (Master Poems in English-9) (2018)
28. నాలుగు దిక్కులు (Master Poems in English-10) (2018)

29. ఒక మధుశాల (Master Poems in English-12) (2018)
30. మార్మిక నావికుడు - The Mystic Mariner- Madan Gandhi (2018)
31. జ్వాలలతో పోరాటం - Fighting the Flames- Dr. Jernail S. Anand (2018)
32. వాసుదేవ్ చక్రవర్తి కవిత్వం - Basudeb Chakraborti Poetry (2019)
33. అలింద సంగీతం - Chamber Music - James Joyce (2021)
34. వెన్నెల అలలు - Rippling Moonbeams- Lily Swarn (2022)

## V. Translations (From Telugu to English)

1. The Great Battle (Suprasanna) - సాంపరాయం – కోవెల సుప్రసన్నాచార్య కవిత్వం
2. The Tree of Fire (Anumandla Bhoomaiah) - అగ్నివృక్షం – భూమయ్య కవిత్వం
3. The Poems of Kuppam (Seeta Ram) - కుప్పం కవితలు – సీతారామ్ కవిత్వం
4. We Need a Language (Sudhakar) - మాకూ ఒక భాష కావాలి – తుల్లిమల్లి విల్సన్ సుధాకర్
5. The Broken Grammar (Sudhakar) - దళిత వ్యాకరణం – తుల్లిమల్లి విల్సన్ సుధాకర్
6. The Voice of Telangana (Madiraju Ranga Rao) - తెలంగాణా స్వరం – మాదిరాజు రంగారావు
7. Fire and Snow (Rama Chandramouli) - రామా చంద్రమౌళి కవిత్వం
8. This is no Streaking (Stories - K.K. Menon) - కె.కె. మీనన్ కథలు
9. The Pool of Blood (Naveen) - రక్త కాసారం – అంపశయ్య నవీన్ నవల
10. Varavara Rao Poetry – వరవరరావు కవిత్వం
11. The Enraged Voice- Ravi Maruth - కోపోద్రిక్త స్వరం – రవి మారుత్ కవిత్వం
12. To Whomsoever it may concern -Prasen - ఎవరికీ వర్తిస్తే వారికి – ప్రసేన్ కవిత్వం
13. Bouquet of Telugu Songs and Poems - ప్రసిద్ధ తెలుగు పద్యాలు, పాటలు
14. Ravi Maruth Poetry - 8 Languages

## VII. Books translated into Multiple Languages

1. The Casket of Vermilion- English - Dr. Lanka Siva Rama Prasad
    i. The Casket of Vermilion -Telugu - Dr. Lanka Siva Rama Prasad
    ii. The Casket of Vermilion -Telugu - పాతూరి రఘురామయ్య, సుప్రసన్నాచార్య
    iii. The Casket of Vermilion - Urdu- JawaidNaseem
    iv. The Casket of Vermilion - Punjabi- Prof. Joginder Singh Jogi
    v. The Casket of Vermilion - Malayalam - Sarala Ram Kamal
    vi. The Casket of Vermilion- Marathi- Narayana Mudgalkar, Neelima Mudgalkar
    vii. The Casket of Vermilion - German - Sabine Stiglmayr, Aprilia Zank
    viii. The Casket of Vermilion - Polish - Alicja Kubreska
    ix. The Casket of Vermilion - Philippines- Eden.S. Trinidad
    x. The Casket of Vermilion - Chinese- Tian yu
    xi. OchrowaSzkatutka - Polish - Alicja Kubreska
2. Trident- English, Telugu, Italian, Urdu
3. The Legend of Lady Yang Guifei- English, Telugu, Malayalam, Mandarin

**VIII. New Books**

1. LSR@200 Books
2. యురిపిడిస్ నాటికలు

**He won many awards nationally and internationally-**
**He is the recipient of**


1. T.S. Eliot award- 2017,
2. Global poet Award - CANADA-WIN - 2017,
3. Life time achievement Award - Ghana- 2017,
4. Kibatek medal -Turkey - 2017
5. Rauel international Award - 2017
6. Poet Laureate Award - Delhi - 2017
7. SahitiRajahamsa award - Vizag - 2017
8. Poet Laureate-Kazakhstan - 2017
9. Pentasi-B Life Time Achievement Award-2017
10. Naji Naaman Poet Laureate Award - Lebanon -2018
11. Poet Laureate Award - China - 2019
12. Sophy Chen - Award - China - 2019
13. Master of Metaphor and Trans Creative Surgery- 2019 and many more….
14. Nazim Hikmet Award-2023 - Turkey
15. Gunturu Seshendra Sarma Lifetime Achievement Award-2023

He was the host, sponsor of World poetree Festival- 2017 under the banner of Pentasi-B India World Poetry Festival. Attended many International Poetry Festivals in India and abroad- China, Morocco, Ghana, Singapore, Australia, Greece, Poland, Italy, and Philippines as guest of honor.

More than hundred books are available in his free website-

**www.anuvaadham.com**
**www.prosetry.in**

# అనంత చిత్ర కవితా స్రోతస్విని



- అక్షరాంకము
- ఛందోభాగము
- చిత్రకవిత్వము
- కోవిద్-19 పేరడీలు - కవితలు

## డాక్టర్ లంకా శివరామప్రసాద్